# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 30, ఏప్రిల్, 2023 | 16 పేజీలు


## రైతులు, కౌలురైతులు నష్టపోకుండా నష్టపరిహారం అందిస్తాం



మంత్రి దయాకర్‌రావు 8లో..

# మహిళలకు ఆర్థిక.. భరోసా

**ఏప్రిల్ 1 నుంచి ప్రారంభమైన పథకం**

**ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పోస్టల్ అధికారులు ప్రత్యేక కార్యక్రమాలు**

## 'మహిళా సమ్మాన్ సేవింగ్ సర్టిఫికేట్'

ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్ :

మహిళల్లో ఎక్కువగా చిన్న, మధ్యతరగతి, నిరుపేద కుటుంబాలకు చెందిన మహిళలు ఉంటారు. వీరి ఆలోచన విధానం ఎలా ఉంటుంది అంటే సంపాదించిన రూపాయిలో పిల్లల భవిష్యత్తుకోసం కొంత మొత్తాన్ని పొదుపు చేయాలని ఆలోచిస్తూ ఉంటారు. వారి ఆలోచన వారి పిల్లల భవిష్యత్తు కోసం మాత్రమే అందుకే మహిళలు ఎక్కువగా చిట్టీలు కట్టడం వంటివి పల్లె ప్రాంతాల్లో ఎక్కువగా చూస్తూ ఉంటాం. కానీ వీరికి ప్రభుత్వం అందించే పథకాల గురించి సరైన అవగాహన లేకపోవడంతో వాటిని ఉపయోగించుకోవడంలో గ్రామీణ ప్రాంత మహిళలు వెనుకబాటలో ఉంటారు. అలాంటివారి కోసం కేంద్ర ప్రభుత్వం ఇటీవల కాలంలో మహిళల కోసం ఒక ప్రత్యేక పథకాన్ని ప్రవేశపెట్టింది.



2 లో..

# ప్రజల వద్దకు పోలీసులు

**ఇక మండల కేంద్రాలలో గ్రీవెన్స్**

**వరంగల్ సిపి రంగనాథ్**



2 లో..

వరంగల్, క్రైం, ప్రభాతవార్త :

ఫిర్యాదు చేసేందుకు వరంగల్ పోలీస్‌కమిషనరేట్ కార్యాలయమునకు రాలేని సుదూర ప్రాంతాలకు చెందిన ప్రజల కోసం వారానికి ఒక రోజు మండలంలోని పోలీస్ గ్రీవెన్స్ నిర్వహిస్తానని వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్ తెలిపారు. తెలిపారు. నెలవారి నేర సమీక్ష సమావేశంలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులతో నేర సమీక్ష సమావేశాన్నిశనివారం కాజీపేటలోని నీట్ కళాశాల సమావేశ ప్రాంగణంలో నిర్వహించారు. డిసిపి, ఏసిపిలు, ఇన్స్‌ఫెక్టర్లు, ఎస్ఐలు పాల్గొన్న ఈ సమావేశంలో సెంట్రల్ జోన్ పరిధిలో నమోదైనకేసుల ప్రస్తుత స్థితి గతులతో పాటు ఈ కేసుల్లోని నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తు, రికవరీ, కోర్టులో పెండింగ్ ఉన్న కేసులు, వాటి స్థితిగతులపై పోలీస్ కమిషనర్ కేసుల వారీగా సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.

## సర్పంచ్‌కు మావోయిస్టుల పేరుతో బెదిరింపులు




2లో..

- రూ.50 లక్షల డిమాండ్
- ఐదుగురు మాజీ మావోయిస్టుల అరెస్ట్
- రెండు బొమ్మ పిస్టల్స్ స్వాధీనం
- కారు, బైక్, మొబైల్స్, జిలెటిన్ స్టిక్స్ స్వాధీనం
- విలేకరుల సమావేశంలో ఎస్పీ సురేందర్‌రెడ్డి



## రైతులకు న్యాయం చేయాలి

**ఎకరాకు 10వేలు ఇస్తానని 10రూపాయలు కూడా ఇవ్వలేదు**

**మాటిచ్చి నెలరోజులు దాటింది**

**వైఎస్సార్ టిపి అధ్యక్షురాలు షర్మిల**



2లో..

కురవి, ప్రభాతవార్త ఇటీవల కురిసిన అకాల వర్షాలతో పంటనష్టపోయిన రైతన్నలకు వెంటనే పంటనష్టపరిహారం చెల్లించి వారికి తగు న్యాయం చేయాలని వైఎస్సాఆర్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. శనివారం మండలంలోని అయ్యగారిపల్లి గ్రామంలో వరి, మొక్కజొన్న పంటనష్టాన్ని పరిశీలించారు.

## ఇది దున్నపోతు ప్రభుత్వం

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

ప్రభుత్వం ఏర్పడి తొమ్మిదేళ్లు పూర్తవుతున్నా కట్టిన ప్రాజెక్టులకు డిస్ట్రిబ్యూటరీ కాలువలు కూడా తవ్వలేదని ఈ ప్రభుత్వం ఒక దున్నపోతులా నిద్రపోతుందని సీఎల్‌పీ నేత భట్టివిక్రమార్క విమర్శించారు.



2లో..

**దేవాదుల నీళ్లు అందకుండా చేసిన టీఆర్ఎస్ ప్రభుత్వం**

**దీనిని ప్రభుత్వ నేరంగా పరిగణించాలి**

**పాదయాత్ర పూర్తయ్యాక బస్సుయాత్ర**

**సీఎల్‌పీ నేత భట్టివిక్రమార్క**

# మహిళలకు ఆర్థిక భరోసా

(మొదటి పేజీ తరువాయి..)

చిన్నమొత్తాల పొదుపు పథకంలో మహిళలకు ఆర్థిక ప్రయోజనాలు కల్పించాలనే ఆలోచనతో కేంద్రం 'మహిళా సమ్మాన్ సేవింగ్ సర్టిఫికేట్' తీసుకొ చ్చింది. ఈనెల 1న ప్రారంభమైన ఈపథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి పోస్టల్ అధికారులు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నారు.

ప్రతి మూడునెలలకోసారి వడ్డీ కలుపుతారు..

పోస్టాఫీసులు, ప్రధాన తపాల కార్యాలయాలు, సబ్ పోస్టాఫీసులు, బ్రాంచ్ పోస్టాఫీసులు వీటన్నింటిలో మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికెట్ ఖాతా తెరవచ్చు. 18ఏళ్ల నిండినవారైతే తమ పేరుతో, బాలికలకు సంరక్షకులు ఖాతా తీయొచ్చు. కనిష్టంగా రూ.వెయ్యితో ప్రారంభించి రూ.2లక్షల వరకు జమ చేయొచ్చు. రెండేళ్ల కాలపరిమితి తర్వాత 7.5శాతం వడ్డీతో కలిపి నగదు అందిస్తారు. ప్రతి మూడునెలలోకోసారి వడ్డీ కలుపుతారు. అంటే మహిళ ఈ పథకంలో రెండు లక్షల రూపాయలు డిపాజిట్ చేసినట్లయితే సంవత్సరానికి రూ.15వేలు వరకు వడ్డీ లభిస్తుంది. బ్యాంకు ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకాలతో పోలిస్తే ఈమహిళా సమ్మాన్ సేవింగ్ పథఖం వడ్డీ రేటు ఎక్కువగా ఉండటం విశేషం.

నగదు విత్ డ్రా..

ఖాతా ప్రారంభించిన సంవత్సరం తర్వాత 40శాతం వరకు నగదు ఉపసంహరణ చేసుకునే సౌకర్యం ఉంది. ఖాతాదారు మరణించినప్పుడు లేదా ఇతర వ్యాధులతో బాధపడుతుంటే ఖాతా మూసివేసుకునే వెసులుబాటు కల్పించారు.

దీనికి 7.5శాతం వడ్డీతో నగదు చెల్లిస్తారు. ఖాతా తెరిచిన నాటి నుంచి ఆరునెలల తర్వాత ఏ రోజైనా రద్దు చేసుకోవచ్చు. అప్పటివరకు ఖాతాలో జమచేసిన నగదుకు చెల్లించే వడ్డీరేటులో 2శాతం తక్కువగా లెక్కించి ఇస్తారు.

రెండేళ్లపాటే అమలులో పథకం..

ఈపథకం రెండేళ్లపాటు అంటే 2025మార్చి వరకు అందుబా టులో ఉంటుంది. ఈలోగా పథకంలో చేరి మహిళలు లబ్ధి పొంద వచ్చు. దేశంలోని మహిళలు, బాలికలు ఈ పథకంలో చేరి రెండు రూ.లక్షల వరకు డిపాజిట్ చేసి దానిపై ఎక్కువ వడ్డీ పొందవచ్చు.

ఈ ఖాతాను ఎవరు తెరవొచ్చు..?

మహిళా సమ్మాన్ సేవింగ్స్ ఖాతాను మహిళలు స్వయంగాగానీ, మైనర్ బాలిక తరపున సంరక్షురాలిగా ఖాతాను తెరవచ్చు. ఒకరిపేరున ఒక ఖాతా మాత్రమే తెరవబడుతుంది.

అవగాహన కల్పిస్తున్నాం..

కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికెట్‌పై అవగాహన కల్పిస్తున్నామని పోస్టల్ అధికా రులు చెబుతున్నారు. మహిళలు, బాలికలు ఆర్థికంగా ఎదగడానికి తీసుకొచ్చిన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# ప్రజల వద్దకు పోలీసులు



(మొదటి పేజీ తరువాయి..)

వరంగల్ పోలీస్ కమిషనర్ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులు పలు సూచనలు చేస్తూ ఎస్‌హెచ్ఓలు, పిఎస్ పరిధిలో గ్రామాలను సందర్శించి, గ్రామస్తులతో సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకోవాలని, గ్రామాల్లో ప్రజలకు ఇబ్బందిగా ఉన్నబెల్టుషాపులపైదృష్టి పెట్టాలి, అధికారులు స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారుల బాధను అర్థం చేసుకోవాలి, స్టేషన్ పరిధిలో చిన్న చిన్న సమస్యలపై తక్షణమే స్పందించాలి. స్థానిక సమస్యలపై దృష్టి సారించాలి, అధికారులు సందర్భాన్ని బట్టి విధుల్లో వ్యవహరించాలని, నిస్వార్థంగా పనిచేసి ప్రజల అభిమానాన్ని పొందాలని, తప్పుడు కేసులు నమోదు చేస్తే సహించను. పక్షపాతంగా వ్యవహరించకుండా సమన్యాయం చేయాలని, ఇకపై పోలీస్ స్టేషన్‌లలో వచ్చే ఫిర్యాదులపై స్టేషన్ అధికారి ఒకే సమయంలోఇరు పక్షాల వారితో మాట్లాడి సమస్యకు గల కారణాలను గుర్తించాలి. ఫిర్యాదులపై దర్యాప్తు కోసం డిసిపిలు, ఎసిపిలు సైతం గ్రామాలను సందర్శించి క్షేత్రస్థాయిలోఓ దర్యాప్తు చేయాలి. కింది స్థాయి అధికారుల పనితీరుపై అధికారుల పర్యవేక్షణ అవసరం, న్యాయానికి మొదటి పోలీస్ స్టేషన్ అని గుర్తుంచుకొని అధికారులు విధులు నిర్వర్తించాలి. కేసుల రివ్యూ కోసం అధికారులు సమయాన్ని కేటాయించాలి. స్టేషన్ అధికారులు మధ్యాహ్నం సమయాల్లో పోలీస్ స్టేషన్‌లో అందుబాటులో ఉండాలని, విధుల్లో అలసత్వం వహిస్తే ఊరుకోను. అధికారులు టొ మేనేజ్మెంట్ పాటించాలి, పిర్యాదులు అందజేసే ఫిర్యాదుదారులకు స్టేషన్‌లో తప్పనిసరిగా పోలీస్ సేన్సషన్‌లో రసీదు అందజేయాలని పోలీస్ కమిషనర్ అధికారులను ఆదేశించారు.

విధుల్లో రాణించిన సిబ్బందికి ప్రశంస పత్రాలు :

సైబర్ విభాగంలో ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులకు పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా ప్రశంస పత్రాలను అందజేశారు. ప్రశంస పత్రాలు అందుకున్న వారిలో సైబర్ ఇన్స్‌పెక్టర్ జనార్ధన్‌రెడ్డి, ఏఎఓలు ప్రశాంత్, సల్మాన్ పాషా, హెడ్ కానిస్టేబుళ్లు అన్వర్‌పాషా, సురేష్‌గౌడ్, రవీందర్, రాజు, కిషోర్ ఉన్నారు. ఈ సమావేశంలో డిసిపిలు మురళీధర్, అబ్దుల్ బారీ, కరుణాకర్, అదనపు డిసిపి పుష్పారెడ్డి, ట్రైనీ ఐపీఎస్ అంకిత్‌కుమార్‌తో పాటు ఏసీపీలు, ఇన్స్‌పెక్టర్లు, ఆర్ఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

# రైతులకు న్యాయం చేయాలి

(మొదటి పేజీ తరువాయి..)

రైతులను నష్ట వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. అకాల వర్షాలకు జిల్లాలో 12వేల ఎకరాల్లో పంటనష్టం జరిగిందని, వరి, మొక్కజొన్న, మామిడి పంటలు దారుణంగా దెబ్బతిన్నాయన్నారు. వడగండ్ల వాన పడితే సిఎం గాలిమోటారులో వచ్చాడని ఎద్దేవా చేశారు. ఎకరాకు రూ.10వేలు ఇస్తానని అబద్దపు మాటలు చెప్పాడని, నెలరోజులు గడుస్తున్నా 10రూపాయలు కూడా ఇవ్వలేని దయనీయ స్థితిలో రాష్ట్రం ఉందని అన్నారు. చేతికొచ్చిన పంట నేలరాలిందని రైతులు బోరున విలపిస్తున్నారని, ఒక వైపు కిసాన్‌ప్రభుత్వం, రైతురాజ్యం అని చెబుతున్నారని ఇదేనా రైతురాజ్యం అని ప్రశ్నించారు. వైఎస్సార్ హయాంలో పంటలకు బీమా ఉండేదని ఇప్పుడు అదీకూడా లేదన్నారు. కేసిఆర్ ఇచ్చే 10వేలు ఏ మూలకు సరిపోవని వెంటనే ఎకరాకు రూ.30వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఆమె వెంట వైఎస్సార్‌టిపి జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.



# ఇది దున్నపోతు ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి..)

పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో భాగంగా జనగామ నియోజకవర్గంలోని కొర్రుతండాలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ తెచ్చుకున్నదే నీళ్లు, నిధులు నియామకాల ఆత్మగౌరవం కోసం ఈ నాలుగింటిలో అత్యంత ప్రధానమైంది నీళ్లు ఆ నీళ్లకు సంబంధించి పెద్దఎత్తున వాడుకోవడానికి అవకాశం ఉన్న నది గోదావరి. ఆ గోదావరి నది నీటిని జనగామ పరిసర ప్రాంతాలకు నీళ్లు తీసుకవచ్చి ఇక్కడ కరువు కాటకాలు లేకుండా చేయాలని సంకల్పంతో ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం వైఎస్ఆర్ సీఎం ఉన్న సమయంలో పొన్నాల లక్ష్మయ్య నీటిపారుదల శాఖమంత్రిగా తలపెట్టిన జలయజ్ఞంలో అతిముఖ్యమైన ప్రాజెక్టు దేవాదుల ఎత్తిపోతల పథకం అన్నారు. దీనికోసం దశాబ్దకాలంపాటు అనేకమంది నాయకులు పోరాటం చేశారన్నారు. నీటిపారుదలశాఖమంత్రిగా పనిచేసి ఈ ప్రాజెక్టును తీసుకరావడం పొన్నాల అదృష్టం అని అన్నారు. కాగా, ఇక్కడ ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రజాప్రతినిధికి జనగామ ప్రజలమీదకంటే ఇక్కడ భూముల మీదే ప్రేమ ఉందని, ఉదయంనుంచి తనను కలిసిన ప్రతీ ఒక్కరు చెబుతున్నారని, ఎక్కడ భూమి కనిపిస్తే అక్కడ కబ్జా చేయడం బలవంతంగా రాయించుకోవడం, ఫామ్‌హౌస్‌లు కట్టుకోవడం చేస్తున్నారని ఇది దురదృష్టకరమన్నారు. ఈ పాదయాత్ర పూర్తయిన తరువాత రాష్ట్ర కాంగ్రెస్‌నాయకత్వాన్ని తీసుకుని కాంగ్రెస్‌పార్టీ కట్టిన ప్రాజెక్టులను సందర్శించేందుకు బస్సు యాత్ర చేస్తామన్నారు.

-పూర్తయిన 500కిలోమీటర్లు..:

సీఎల్పీ నేత భట్టివిక్రమార్క గత నెల 16న ప్రారంభించిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర శనివారంతో 500కిలోమీటర్లు పూర్తి చేసుకుంది.

# సర్పంచ్‌కు మావోయిస్టుల పేరుతో బెదిరింపులు



భూపాలపల్లి, ఏప్రిల్29, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం సర్పంచ్‌ను రూ. 50 లక్షలు ఇవ్వాలని బెదిరింపులకు గురి చేసిన ఐదుగురు మాజీ మావోయిస్టులను అరెస్ట్ చేసినట్లు ఎస్పీ సురేందర్‌రెడ్డి వెల్లడించారు. నిందితుల నుండి రెండు బొమ్మ పిస్టల్స్, కారు, ఒక పల్సర్ బైక్, ఐదు మొబైల్ ఫోన్స్, నాలుగు జిలెటిన్ స్టిక్స్ స్వాదీనం చేసుకొని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎస్పీ సురేందర్‌రెడ్డి వివరాలు వెల్లడించారు. మహదేవ్‌పూర్ మండలం అంబట్‌పల్లి గ్రామానికి చెందిన వావిళ్ల జనార్ధన్ భూపాలపల్లి పట్టణంలోని కారల్‌మార్క్స్‌కాలనీలో ఆర్ఎంపి డాక్టర్‌గా పనిచేస్తున్నాడు. 1987లో రాడికల్ స్టూడెంట్స్‌గా పనిచేసి మావోయిస్టు పార్టీ సిద్దాంతాలకు ఆకర్షితుడై 1989లో మహదేవ్‌పూర్, ఏటూర్‌నాగారం ఏరియా దళ కమిటీ దళ సభ్యునిగా జాయిన్ అయి 1991లో ఏటూరునాగారం పోలీస్‌స్టేషన్ పరిధిలోని చెల్పాక బ్లాస్టింగ్‌లో పాల్గొన్నాడు. 1992లో ఆరోగ్యం బాగా లేక ట్రీట్‌మెంట్ కోసం వస్తుంటే ఏటూరునాగారం పోలీసులు అరెస్ట్ చేశారు. 1995లో బయటకు వచ్చి మరల పార్టీలో చేరి చత్తీస్‌గఢ్‌లోని మావోయిస్టులకు, గిరిజనులకు వైద్యం అందించాడు. 2003లో పోలీసులు అరెస్ట్ చేయగా జైలు జీవితం గడిపి 2010లో బయటకు వచ్చారు. 2012లో తిరిగి పార్టీలోకి వెళ్లి 2015లో వాజేడు ఏరియా కమిటీలో పనిచేస్తుండగా దళంపై జరిగిన కాల్పుల్లో టీం సభ్యులు ఆరుగురు చనిపోగా 2016లో ఎస్పీ ఎదుట లొంగిపోయాడు. అప్పటి నుండి భూపాలపల్లితో పాటు ఇతర పోలీస్‌స్టేషన్‌లలో కేసులుండగా దళ సభ్యులకు అప్పుడప్పుడు మావోయిస్టులకు వైద్యం అందిస్తున్నాడు. ఆజంనగర్‌కు చెందిన పులిగంటి సతీష్, బందారుపల్లికి చెందిన పెండెం రాజేంద్రప్రసాద్, కాల్వపల్లికి చెందిన అల్లెం సమ్మయ్యలతో జనార్ధన్ కలిసి ఎలాగైనా డబ్బు సంపాదించాలనే లక్ష్యంతో కాళేశ్వరం సర్పంచ్ వెన్నపురెడ్డి మోహన్‌రెడ్డి, నాగారం సర్పంచ్ పిన్‌రెడ్డి రాజిరెడ్డిలను వారి వద్ద ఉన్న బొమ్మ తుపాకి, జనార్ధన్ వద్ద గల మావోయిస్టు లెటర్స్ చూపించి బెదిరించి డబ్బులు వసూలు చేయాలని పథకం వేసుకున్నారు. మావోయిస్టు పార్టీ పేరుతో నీవు ఇదివరకే టార్గెట్ గా ఉన్నావ్, టార్గెట్ నుండి నీ పేరును తొలగించాలంటే నీవు మాకు 50 లక్షలను ఇవ్వాలని లేకపోతే నిన్ను చంపుతామని జనార్ధన్ లేఖ రాయటం జరిగింది. వారి పథకంలో భాగంగా ఈనెల 24న జనార్ధన్, బీరెల్లి నరసయ్య, పులిగంటి సతీష్‌లు కార్‌లో కాళేశ్వరం సర్పంచ్ ఇంటిని రెక్కి నిర్వహించారు. అక్కడినుండి నాగారం సర్పంచ్ పిన్‌రెడ్డి రాజిరెడ్డి ఇంటిని రెక్కి చేసుకొని భూపాలపల్లికి వెళ్లారు. ఈనెల 26న కాళేశ్వరం సర్పంచ్ మోహన్‌రెడ్డి ఇంటికి వెళ్లి లెటర్ చూపించి, బొమ్మ తుపాకితో బెదిరించి రెండు రోజులలో 50 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదే విధంగా సర్పంచ్ రాజిరెడ్డిని బెదిరించి 5 లక్షలు ఇవ్వాలని బెదిరించారు. శనివారం ఎలాగైనా వారి నుండి డబ్బులను తీసుకోవాలని ఉద్దేశ్యంతో సతీష్ కారు నడుపుతుండగా జనార్ధన్, చిన్న నరసయ్య కారులో ఉండగా మోటార్ సైకిల్‌పై రాజేంద్రప్రసాద్, అలం సమ్మయ్యలు కాళేశ్వరం వస్తుండగా వాహన తనిఖీ నిర్వహించగా పోలీసులు పట్టుకున్నట్లు వెల్లడించారు. నేరస్తులను సాంకేతిక పరంగా పట్టుకునేందుకు చాకచక్యం ప్రదర్శించిన మహదేవ్‌పూర్ సీఐ కిరణ్, కాళేశ్వరం ఎస్ఐ లక్ష్మణ్‌రావు, ఎస్ఐ భవానిసేన్, హెడ్ కానిస్టేబుల్ రాజేందర్, కానిస్టేబుల్స్ బాల్‌సింగ్, తిరుపతి, కిరణ్, శ్యాం, మదు, అన్వేష్, రాజశేఖర్, ధనుంజయ, ఐటీ కోర్ టీం వేణులను ఎస్పీ సురేందర్‌రెడ్డి అభినందించారు. ప్రజలు మావోయిస్టులకు, వారి సానుభూతిపరులకు సహకరించినా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో కాటారం, భూపాలపల్లి డీఎస్పీ లు జీ రాంమోహన్‌రెడ్డి,ఏ రాములు, సీఐ కిరణ్, ఎస్ఐ లక్ష్మణ్‌రావులు పాల్గొన్నారు.

ఈసందర్భంగా కొర్రితండా వద్ద విశ్రాంతి బసలో సీఎల్పీ నేత భట్టివిక్రమార్కతో పీసీసీ మాజీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య కేక్ కట్‌చేయించారు.



# నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలి

ములుగు రూరల్ ప్రభాతవార్త: శనివారం ములుగు అబ్బాపూర్ గ్రామంలో మండల అధ్యక్షులు ఇమ్మడి రాకేష్‌యాదవ్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు చింతలపూడి భాస్కర్‌రెడ్డి, నియోజకవర్గం కన్వీనర్ సిరికొండ బలరాం, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు జీనుకల కృష్ణాకర్‌రావు, మండల అధ్యక్షులు భూక్య జవహర్ లాల్‌తో కలిసి దెబ్బతిన్న పంటలను పరిశీలించి రైతుల నష్టాల గురించి తెలుసుకున్నారు. అనంతరం అక్కడి నుండే వ్యవసాయ అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. అబ్బాపూర్ గ్రామంలో వరి, పత్తి మొక్కజొన్న, కూరగాయల పంటలు మొత్తం వడగండ్ల వానతో నెలకొరిగిందని, పంట చేతికొచ్చే సమయంలో



అకాల వర్షాంతో రైతులు పెట్టిన పెట్టుబడి అంత నీళ్లపాలయిందని అన్నారు. వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పంటలను పరిశీలించాని, పంట నష్టాన్ని అంచనా వేసి రైతులకు నష్టపరిహారం అందేలా చూడాలని అన్నారు. పంట నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలని లేదంటే జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున రైతులతో కలిసి ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఇకనైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి ఫసల్ బీమా పథకాన్ని రాష్ట్రంలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు కారుపోతుల యాదగిరి గౌడ్, కిసాన్ మోర్చా జిల్లా కోశాధికారి శీలం రాజిరెడ్డి, యువ మోర్చా జిల్లా కార్యదర్శి బొజ్జి సిధార్థ్, బూత్ అధ్యక్షులు లక్కం శంకర్, రైతులు ఉప్పుల సాంబయ్య, ఉప్పుల సంపత్, వట్టే సురేందర్‌రెడ్డి, కైరి శంకర్, పోలవేణి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## మానవ హక్కుల జిల్లా ప్రధాన కార్యదర్శిగా రమేష్

చెన్నారావుపేట, ఏప్రిల్ 29, ప్రభాతవార్త: జాతీయ మానవ హక్కుల కమీషన్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మండలంలోని జల్లి గ్రామానికి చెందిన సంగెం రమేష్ ఎన్నికయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు మొగుల భద్రయ్య ఇందుకు సంబంధిన నియమకపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ తనను జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎంపిక చేయడం పట్ల రమేష్ సంతోషం వ్యక్తం చేశారు. ఇందుకు సహకరించిన రాష్ట్ర, జిల్లా బాధ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కాగా గ్రామస్థాయి నుండి మానవ హక్కులపై తనవంతు పోరాటం ఉంటుందన్నారు. అంతేగాక క్షేత్ర స్థాయిలో కమిటీలు వేసి బలోపేతం చేస్తామన్నారు.

## హనుమాన్ భక్తులకై మైక్‌సెట్ అందజేత

చెన్నారావుపేట, ఏప్రిల్ 29, ప్రభాతవార్త: మండలంలోని శంకరంతండా గ్రామంలో హనుమాన్ భక్తులకు శనివారం మైక్‌సెట్‌ను అందించారు. గ్రామంలోని హనుమాన్ భక్తుల సౌకర్యార్థం ఆలయ అభివృద్ధి, భక్తిభావాన్ని పెంపొందించేందుకు గాను గ్రామానికి చెందిన బిఆర్‌ఎస్ మండల యువనాయకుడు భూక్య లింగం నాయక్ ముందుకు వచ్చారు. తన సొంత ఖర్చులతో కొనుగోలు చేసిన మైక్ సెట్లను బిఆర్‌ఎస్ మండల కన్వీనర్, వైస్ ఎంపిపి కంది కృష్ణారెడ్డి, చేతుల మీదుగా హనుమాన్ స్వాములకు అందించారు. అనంతరం ఆయన మాట్లాడారు. కాగా మైక్ సెట్‌ను అందించిన లింగంనాయక్‌కు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భూక్య శోభన్‌నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షులు భాను, మాజీ ఎంపిటిసి కుమారస్వామి, బానోతు భద్రు, బుల్లు, విజేందర్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

దుగ్గొండి, ఏప్రిల్ 29, ప్రభాతవార్త: మండలంలోని చంద్రయ్యపల్లి గ్రామానికి చెందిన సద్దుపెల్లి రాజిరెడ్డి, ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. మృతుని కుటుంబాన్ని శనివారం పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరార్శించి మనోధైర్యం కల్పించారు. ఈ పరామర్శలో సర్పంచ్ పల్లాటి భవాని కేశవరెడ్డి తదితరులు ఉన్నారు.

## కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వం

నర్సంపేట, ఏప్రిల్ 29, ప్రభాతవార్త: ఎన్నో కార్మిక వర్గ త్యాగాల ఫలితంగా సాధించుకున్న 45 రకాల కార్మిక చట్టాలను కేంద్రంలో ఉన్న బిజెపి సర్కార్ నాలుగు కోడ్‌లుగా కుదించి దేశంలో ఉన్న బడా కార్పొరేట్ సంస్థలైన ఆదాని లాంటివారికి ఉపయోగపడే విధంగా కార్మిక చట్టాల సవరణను చేసి కార్మిక హక్కులను కాలరాస్తున్నారని బిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు అన్నారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడేను జయప్రదం చేయాలని వ్యవసాయ మార్కెట్లో హమాలీ దాడువాయి కూలీ చీపురు గుమస్తాలు ఎడ్లబండి కార్మికుల హమాలీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి లక్ష్మీనారాయణ, రాష్ట్ర సహాయ కార్యదర్శి గుండెబోయిన కొమురయ్య అధ్యక్షతన శనివారం సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో హమాలీ యూనియన్ డివిజన్ అధ్యక్షులు బొల్లం ప్రసాద్, దాడువా యూనియన్ రాష్ట్ర నాయకుడు పెరమండ్ల రవి, అధ్యక్షులు గణిపాక సంజీవ, మాదాసి సదానందం, గాండ్ల రాములు, చంద్రమౌళి, కోల కుమార్, భారతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్య బాధితుడికి గోవింద్ నాయక్ పరామర్శ

ములుగు, ఏప్రిల్ 29, ప్రభాతవార్త : ములుగు ఏరియా ఆసుపత్రిలో అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్న కొత్తూర్ గ్రామానికి చెందిన గొర్రెల పెంపకం సంఘానికి చెందిన జిల్లా కమిటీ సభ్యుడు పోతరాజు సమ్మయ్య జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ వేల్పూరి సత్యనారాయణ రావులు శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా గోవింద్ నాయక్ ఆయన ఆరోగ్య పరిస్థితిని, చికిత్స వివరాలను వైద్య సిబ్బందితో మాట్లాడి తెలుసుకున్నారు. ఆందోళన చెందవద్దని, వైద్యులతో మెరుగైన చికిత్స అందేలా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

## మే డే ను విజయవంతం చేయాలి

ములుగు, ఏప్రిల్ 29, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారంగా ప్రపంచ కార్మిక దినోత్సవం పురస్కరించుకొని మే 1న ములుగు జిల్లా కేంద్రంలో ఆత్మీయ సంబరాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కార్మిక శాఖ అధికారిణి వినోద తెలిపారు. కార్మిక శాఖ ద్వారా జిల్లాలో నమోదు చేయబడిన 38, 429 మంది లేబర్ కార్డు కలిగిన భవన, ఇతర నిర్మాణ కార్మికులకు మే 1 నుండి మే 3 వరకు వైద్య ఆరోగ్య పరిక్షలు జిల్లా కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈ సదావకాశాన్ని జిల్లాలోని కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. మే డే సందర్భంగా కార్మిక ఆత్మీయ సంబరాలలో జిల్లాలోని వివిధ కార్మిక సంక్షేమ సంఘాలు లైన్ డిపార్ట్‌మెంట్, వివిధ కార్మిక సంఘ నాయకులు, ప్రజాప్రతినిధులు కార్మికులు ఈ కార్యక్రమంలో భాగస్వాములు అయ్యేలా చూడాలని ఆమె కోరారు. ఆత్మీయ సంబరాల్లో కార్మికులకు సంబంధించిన సంక్షేమ పథకాల పై అవగాహన కార్యక్రమం ఉంటుందని జిల్లా కార్మిక శాఖ అధికారిణి వినోద తెలిపారు. పూర్తి వివరాలకు 9492555282 సెల్ నెంబరుకు ఫోన్ చేసి తెలుసుకోవచ్చునని ఆమె పేర్కొన్నారు.

## పసరలో బెంబేలెత్తిస్తున్న చికెన్ ధరలు

-నోటీసులు ఇచ్చి చేతులు తులుపుకున్న అధికారులు

-నోటీసులు మాకు శర మామూలే కొత్తేం కాదంటున్న వ్యాపారులు



గోవిందరావుపేట ప్రభాతవార్త: మండలంలోని పసర గ్రామంలో చికెన్ వ్యాపారులు వినియోగదారులను బెంబేలెత్తిస్తున్నారు. శనివారం పేపర్ రేటు ఒక కిలోకి రూ.178 ఉండగా రూ.260కి అమ్ముతున్నారు. గత సంవత్సరకాలం నుండి చికెన్ వ్యాపారులు పేపర్ రేటు కంటే ఒక కిలోకి అదనంగా రూ.50 నుండి రూ.80లకు విక్రయిస్తూ ఇదేమిటని ప్రశ్నించిన వినియోగదారులకి మీకు నచ్చితే తీసుకోండి లేకపోతే మానేయండి అంటూ వినియోగదారుల ముఖం మీదనే సమాధానం చెబుతూ విక్రయాలు కొనసాగిస్తున్నారు. అయితే గతంలో వచ్చిన పత్రికల కథనాల ఆధారంగా గ్రామపంచాయతీ అధికారులు అధిక ధరలకు విక్రయిస్తే లైసెన్స్‌లను రద్దుచేసి సీజ్ చేస్తామని నోటీసులు పంపించిన కూడా చికెన్ వ్యాపారులు నోటీసులు మాకు శర మామూలే అంటున్న చికెన్ వ్యాపారులు అంటూ, అధిక ధరలకే విక్రయాలు కొనసాగిస్తున్నారు. దీనిపై గ్రామపంచాయతీ కార్యాలయంలో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినప్పటికి అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా పేపర్ రేటుకే అమ్మకాలు కొనసాగేలా చూడాలని, గ్రామంలోని ప్రజలు వినియోగదారులు కోరుకుంటున్నారు.

# నేరాలు-దారుణాలు

## మా పంచాయతి కార్యదర్శి మాకే కావాలి

### జిపి కార్యాలయానికి తాళం వేసిన సర్పంచ్



గూడూరు, ఏప్రిల్ 29, ప్రభాతవార్త: తమ గ్రామపంచాయతి కార్యదర్శిగా పని చేస్తున్న అధికారే తమకు కావాలని డిమాండ్ చేస్తూ ఏకంగా గ్రామపంచాయతి కార్యలయానికి స్వయంగా ఆ గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్‌లు కలిసి తాళం వేసిన సంఘటన శనివారం గూడూరు మండలంలో జరిగింది. జూనియర్ పంచాయతి కార్యదర్శులు సమ్మె నేపథ్యంలో ఈ తంతు చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. పంచాయత్‌రాజ్ విభాగంలో జూనియర్ పంచాయతి కార్యదర్శులుగా పని చేస్తున్న వారు తమ సర్వీసులు రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 28 నుండి చేపట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా గూడూరు మండలానికి చెందిన జెపిఎస్‌లు కూడా సమ్మె బాట పట్టిన విశయం తెలిసిందే. జెపిఎస్‌ల సమ్మె కారణంగా గ్రామాల్లో పారిశుద్యం, మంచినీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ వంటి అత్యవసర పనులకు అంతరాయం ఏర్పడకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టే దిశగా ప్రభుత్వం కూడా చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా సమ్మెలో ఉన్న జెపిఎస్‌ల స్థానంలో ఇజిఎస్, మండల పరిషత్ ఉద్యోగులకు బాధ్యతలు అప్పగించేందుకు కసరత్తు ప్రారంభించారు. దీంతో మండలంలోని ఊట్ల గ్రామ సర్పంచ్ సపావట్ రాజు వినూత్నంగా స్పందించారు. తమ గ్రామంలో ఇంతకాలంగా విధులు నిర్వహించిన తమ పంచాయతి కార్యదర్శి మాత్రమే తమకు కావాలని, ఇతర అధికారుల వద్దని నిరసనకు దిగారు. ఉపసర్పంచ్ రాములతో కలిసి గ్రామపంచాయతి కార్యాలయానికి సర్పంచ్ రాజు తాళం వేసాడు. దీంతో ఈ సంఘటన మండలంలో చర్చనియాంశంగా మారింది.

## జెఇఇ మెయిన్స్‌లో హేమంత్‌కు టాప్ ర్యాంకు



గూడూరు, ఏప్రిల్ 29, ప్రభాతవార్త: ఇటీవల దేశ వ్యాప్తంగా ఇంజనీరింగ్ గ్రాడ్యువేషన్‌కు సంబంధించి నిర్వహించిన జెఇఇ మెయిన్స్ పరీక్షల్లో మండలంలోని గుండెంగ గ్రామానికి చెందిన బోడ హేమంత్‌నాయక్ టాప్ ర్యాంక్ సాధించారు. హైదరాబాద్‌లో ఇంటర్మీడియట్ చదివిన హేమంత్‌నాయక్ జెఇఇ మెయిన్స్ పరీక్షలకు హాజరయ్యాడు. కాగా శుక్రవారం రాత్రి జెఇఇ మెయిన్స్ ఫలితాలను విడుదల చేయగా 99.45 శాతం మార్కులు సాధించిన హేమంత్ టాప్‌లో నిలిచినట్లు అతని తండ్రి మండల ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు బోడ కిషన్‌నాయక్ తెలిపారు. ఆల్ ఇండియా ఎస్టీ క్యాటగిరీలో 30వ ర్యాంక్ సాధించినట్లు ఆయన తెలిపారు. కాగా హేమంత్‌కు జెఇఇలో ట్యాంపు ర్యాంకు రావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేసారు.

## మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ



కేసముద్రం, ఏప్రిల్ 29, ప్రభాతవార్త: మండలంలోని అర్పనపల్లి గ్రామానికి చెందిన కొనగొండ యాదగిరి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ శనివారం పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి రూ.5వేలు ఆర్థికసాయమందించారు. అదే విధంగా కాట్రపల్లి గ్రామంలో కూడా జల్లే సంజీవ అనారోగ్యంతో మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను కూడా పరామర్శించిన ఎమ్మెల్యే వారికి రూ.5వేలు ఆర్థికసాయమందించారు. ఈ కార్యక్రమాల్లో జెడ్పీటీసీ రావుల శ్రీనాథ్‌రెడ్డి, సత్యనారాయణరావు, నజీర్‌అహ్మద్, కమటం శ్రీనివాస్, నీలం దుర్గేష్, వీరునాయక్, సర్పంచ్‌లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.




# జేపిఎస్‌లను క్రమబద్ధీరిస్తూ వెంటనే జిఓ విడుదల చేయాలి

**-నాలుగు సంవత్సరాల ప్రొబేషనరీ కాలాన్ని సర్వీసు కాలంగా ప్రకటించాలి**




కాటారం, ఏప్రిల్ 29, ప్రభాతవార్త

జూనియర్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే క్రమబద్ధీకరిస్తూ వెంటనే జీఓ విడుదల చేయాలని, గడిచిన నాలుగు సంవత్సరాల ప్రొబేషనరీ కాలాన్ని సర్వీసు కాలంగా వెంటనే ప్రకటించాలని జేపిఎస్‌లు డిమాండ్ చేశారు. కాగా సమ్మెలో భాగంగా కాటారం మండలకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో మండలంలోని విధులు నిర్వర్తిస్తున్న జూనియర్ పంచాయతీ, ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు నిరసన వ్యక్తం చేశారు. ప్రస్తుతం పని చేస్తున్న పొరుగు సేవల పంచాయతీ కార్యదర్శులను జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా ప్రమోట్ చేస్తూ వారు పని చేసిన కాలాన్ని ప్రొబేషనరీ కాలంలో భాగంగా గుర్తించి వారిని కూడా క్రమబద్ధీకరించాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పంచాయతీ కార్యదర్శుల క్యాడర్ స్ట్రేంత్‌ని నిర్ధారించి ప్రకటించాలని అన్నారు. మరణించిన జూనియర్ పంచాయతీ కార్యదర్శుల కుటుంబాలకు కారుణ్య నియమకాలు చేపట్టాలన్నారు. అర్హులైన సీనీయర్ పంచాయతీ కార్యదర్శులకు న్యాయం చేయాలని, పరస్పర బదిలీలు, భార్యభర్తల బదిలీలకు అవకాశం కల్పించాలని అన్నారు. ఈనిరసన కార్యక్రమంలో జేసిఎస్‌ల మండల అధ్యక్షుడు నాగరాజు, జిల్లా నాయకులు కరుణాకర్, శ్రీను, వేణు గోపాల్, రజిత తదితరులు పాల్గొన్నారు.

## వేసవి క్రీడా శిబిరాన్ని సందర్శించిన ఐటిడిఏ పిఓ

కాటారం, ఏప్రిల్ 29, ప్రభాతవార్త



మండలకేంద్రంలోని గిరిజన సంక్షేమ గురుకుల బాలుర కళశాలలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి వేసవి హ్యాండ్ బాల్ క్రీడా శిభిరాన్ని శనివారం ఏటూరునాగారం ఐటిడిఏ పిఓ అంకిత్ సందర్శించారు. శిభిరంలో శిక్షణ పొందుతున్న విద్యార్థులతో ముచ్చటించారు. రాష్ట్రంలోని ఎస్‌సి, ఎస్‌టి, బిసీ, మైనార్టీ సంక్షేమ గురుకుల విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులతో స్పార్కిల్స్ పేరిట సదిహేను రోజుల సమ్మర్ స్పోర్ట్స్ క్యాంపు కళశాలలో నిర్వహిస్తున్నారు. శిభిరాన్ని చక్కగా వినియోగించుకోవాలని, రోజు ప్రాక్టిస్ చేస్తూ హ్యాండ్ బాల్ క్రీడలో ఆరితేరాలని కోరారు. ఈకార్యక్రమంలో కళశాల ప్రిన్సిపాల్ హరిగొప్పుల రాజేందర్, వైస్ ప్రిన్సిపాల్ సిరిసిల్ శ్రీనివాస్, క్యాంపు ఇంచార్జ్ టి.వెంకటేషం, పీడి మంతెన శ్రీనివాస్, కోచ్‌లు మూల వెంకటేష్, ప్రవీణ్, పిఈటీలు సుమన్, సతీష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీధర్‌బాబుకు వెంటనే క్షమాపణ చెప్పాలి

**-మాట్లాడిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించు కోవాలి**

**-మహిళా కాంగ్రెస్ నాయకుల డిమాండ్**

కాటారం, ఏప్రిల్ 29, ప్రభాతవార్త

వివిధ వాట్సప్ గ్రూపులలో మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మహదేవపూర్ మండలకేంద్రానికి చెందిన ఓమహిళ వెంటనే శ్రీధర్‌బాబుకు క్షమాపణ చెప్పాలని మహిళా కాంగ్రెస్ తరపున డిమాండ్ చేస్తున్నట్లు మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి ఆంగోతు సుగుణ, మహిళా కాంగ్రెస్ కాటారం మండల అధ్యక్షురాలు జాడీ మహేశ్వరి, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు ప్రకటించారు. నిజాయితీ కలిగిన రాజకీయ నాయకుడు శ్రీధర్‌బాబు అని హితభోద చేస్తున్నట్లు ప్రకటనలో తెలిపారు. రాజకీయ విలువలు తెలిసిన వ్యక్తి శ్రీధర్‌బాబు అని సూచిస్తున్నట్లు తెలిపారు. నోరు ఉందని ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరిస్తున్నట్లు తెలిపారు. సమాజంలో మహిళలకు శ్రీధర్‌బాబు గౌరవం ఇస్తున్నారని కావున వీటితో సరిపెట్టుకోవడం జరుగుతుందని, వెంటనే సదరు మహిళ మాట్లాడిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. లేనియెడల మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో మాట్లాడిన మాటలకు రిటర్న్ గిఫ్ట్ ఇస్తామని తెలుపుతున్నట్లు ప్రకటించారు.

## జేసిఎస్‌ల సమ్మెకు మండల అధికారుల మద్దతు

మహాముత్తారం, ఏప్రిల్ 29, ప్రభాతవార్త



జూనియర్ పంచాయతీ కార్యదర్శుల నిరవధిక సమ్మెలో భాగంగా రెండవ రోజు మహాముత్తారం యంపిడిఓ పెద్ది ఆంజనేయులు, యంపిఓ శ్రీనివాస్‌లు పాల్గొని తమ మద్ధతును ప్రకటించారు. జేపిఎస్‌ల సర్వీస్‌ను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేస్తూ మండలకేంద్రంలోని యంపిడిఓ కార్యాలయం ఎదుట చేపట్టిన శనివారం రెండో రోజుకు చేరుకుంది. ఈసందర్భంగా జేపిఎస్‌ల అధ్యక్షులు నీలం వేణుగోపాల్ మాట్లాడారు. ప్రోహిబిషన్ పీరియడ్ నాటుగు సంవత్సరాలు పూర్తయినప్పటికీ ప్రభుత్వం నుంఇ ఎలాంటి స్పందన రాకపోవడం బాధాకరమని ఇప్పటికైనా ప్రభుత్వం రెగ్యులరైజేషన్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

## సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-కాటారం ఎస్ఐ చంద్రగిరి శ్రీనివాస్**

కాటారం, ఏప్రిల్ 29, ప్రభాతవార్త



సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కాటారం ఎస్ఐ చంద్రగిరి శ్రీనివాస్ అన్నారు. శనివారం కాటారం మండలకేంద్రంలో సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు. ఏదేని ఫోన్ నుండి తమ యొక్క వ్యక్తిగత వివరాలను తెలుపాలని సూచించిన కానీ తెలుపరాదని, వ్యక్తిగత విషయాలను గోప్యంగా ఉంచాలని ఎట్టి పరిస్థితుల్లో ఫోన్‌లో గుర్తు తెలియని వ్యక్తులు తమ యొక్క గోప్యతకు భంగం కలిగేలా చూస్తే వెంటనే ఫిర్యాదు కోసం 1930ను సంప్రదించాలని తెలిపారు. కావున ప్రతి ఒక్కరూ సైబర్ నేరాల భారిన పడకుండా తగు జాగ్రత్తలు పాటించాలని కోరారు. కాటారం సివిల్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు రెగ్యులరైజ్ చేయాలి

**-నిరవధిక సమ్మె 2వ రోజులో జేపిఎస్‌లు**

మల్హర్‌రావు, ఏప్రిల్ 29, ప్రభాతవార్త

పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలని పంచాయతీ కార్యదర్శులు రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన నిరవధిక సమ్మెను మండలంలోని పంచాయతీ కార్యదర్శులు కొనసాగిస్తూ తమ నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా వివిధ కారణాల వల్ల మృతి చెందిన జేపిఎస్, ఓపిఎస్ కార్యదర్శుల చిత్రపటానికి పూలమాలలు వేసి రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు. వారు మాట్లాడుతూ..కార్యదర్శుల కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇచ్చి కారుణ్య నియమకాల ద్వారా ఉద్యోగం కల్పించాలని, అలాగే మరణించిన పంచాయతీ కార్యదర్శుల కుటుంబాలకు ప్రభుత్వం రూ.50లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శుల అధ్యక్షులు కర్ణకంటి నరేష్, ప్రధాన కార్యదర్శి మారుపాక కుమార స్వామి, మల్లిఖార్జున రెడ్డి, కార్యదర్శులు ప్రసాద్ రాజు, సమ్మరాజు, చరణ్, ప్రవీణ్, సునీత, వెన్నెల తదితరులు పాల్గొన్నారు.




## ఆనాటి బాల్య స్మృతులు మరువలేనివి

**-ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం**

మల్హర్‌రావు, ఏప్రిల్ 29, ప్రభాతవార్త



ఆనాటి బాల్య స్మృతులు మరువలేనివని తాడిచర్ల జడ్పీహెచ్‌ఎస్ పాఠశాల 1996-97పదవ తరగతి పూర్వ విద్యార్థులు అన్నారు. మండలంలోని కొయ్యూరు నాగులమ్మ ఆలయ ఆవరణలో తాడిచర్ల 1996-97లో పదవ తరగతి విద్యాభ్యాసం చేసిన పూర్వ విద్యార్థులు ఘనంగా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు, వివిధ వృత్తుల్లో స్థిరపడి ఎన్నో ఏళ్ల తర్వాత అదరూ ఇకే చోట కలుసుకొని ఒకరినొకరు ఆలింగనం చేసుకొని నాటి బాల్య స్మృతులను నెమరువేసుకున్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలతో ఘనగా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. ఈకార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఏ.రవీందర్ నాయక్, జంబోజు రవీందర్, మేనం సతీష్, ముడితనపెల్లి ప్రభాకర్, ముడితనపెల్లి సంపత్ గోపాల్ కృష్ణ నాయక్, బొంతల కుమార్, గుంటకు రమేష్, రామిడి సమ్మయ్య, జాలిగపు శ్రీకాంత్, శేనం తిరుపతి, కొత్తపల్లి అనిల్, పెంచాల సమ్మయ్య, తిరుపతి, బండారి రాజు, సతీష్ యాదవ్, నార సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## విశ్వవిద్యాలయాలకు ధీటుగా కేయూలో అకాడమిక్ కార్యక్రమాలు పరిశోధనలు

ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :

అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలకు ధీటుగా కేయూలో అకాడమిక్ కార్యక్రమాలు పరిశోధనలు అని వీసీ ఆచార్య తాటికొండ రమేష్ అన్నారు. కేయూ బయోటెక్నాలజీ విభాగం, యునైటెడ్ కింగ్ డం, వేల్స్‌లోని అబెర్యస్త్వత్ యూనివర్శిటీ, సంయుక్త సహకారంతో జూన్ నెల 27-29మధ్య నిర్వహించబోతున్న అంతర్జాతీయ సదస్సు గోడపత్రికను సైన్స్ విభాగాల డీన్ ఆచార్య పి.మల్లారెడ్డి విభాగ విశ్రాంత ఆచార్యులు ఆచార్య ఎ.సదానందం, ఆచార్య ఎన్.రామస్వామి, ఆచార్య ఎస్.రాంరెడ్డితో కలిసి ఆవిష్కరించి విభాగ పరిశోధకులు, విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. కార్యక్రమంలో డా.పి.శ్రీనివాస్, డా.టి.శాస్త్రి, డా.ఏవి.రావు, డా.రాధిక, డా.మహేందర్, డా.రజనీకాంత్, డా.భరతన, డా.ఫనికాంత్, విశ్రాంత ఆచార్యులు ఆచార్య పి.కృష్ణమాచారి, ఆచార్య క్రిస్టోఫర్, ఆచార్య వి.కృష్ణారెడ్డి పాల్గొన్నారు.



# పేదల ప్రభుత్వ బిఆర్ఎస్ ప్రభుత్వం

## నిరుపేదల సంక్షేమమే సీఎం కేసిఆర్ లక్ష్యం

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా బడుగు బలహీన వర్గాల అభివృద్దే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసిఆర్ కృషి చేస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్దన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ తెలిపారు. వర్దన్నపేట నియోజకవర్గ పరిధిలోని 46వ డివిజన్ మడికొండ ఎంఎస్ఆర్ నగర్, 1వ డివిజన్ పలివేల్పుల రెండో డివిజన్ భగత్‌సింగ్ కాలనీ, 14వ డివిజన్ చాకలి ఐలమ్మకాలనీ, కారల్‌మార్క్స్ కాలని ఎమ్మెల్యే ఆరూరి రమేష్ పర్యటించారు. ఈ సందర్భంగా అక్కడి ప్రభుత్వ స్థలాల్లో ఉంటున్న గుడిసెవాసుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజలకు అండగా నిలిచే ఏకైక ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం మాత్రమేనని అన్నారు. ఇప్పటి వరకు ఆయా కాలనీలలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. అర్హులైన వారందరికి జీవో 58 ద్వారా ఉచితంగా ఇల్ల పట్టాలు అందిస్తానని హామి ఇచ్చారు. అర్హులైన వారు ఇళ్ల పట్టాల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇప్పటికే అన్ని కాలనీలలో సీసీ రోడ్ల డ్రైన్ల ఇంటింటికి మిషన్ భగీరథ నల్లా కనెక్షన్లు ఇంటి నెంబర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో అన్ని వర్గాల కళ్లల్లో ఆనందం చూడాలనే సంకల్పంతో తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తుందని పేర్కొన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి మన కళ్ల ముందు కనిపిస్తుందని గుర్తు చేశారు. గుడిసెవాసుల సొంత ఇంటి కలను తనవంతు కృషి చేస్తానని హామి ఇచ్చారు. దానికి మీ అందరి సహకారం అవసరమని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా డివిజన్ల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.






## కేటిఆర్ పర్యటనను విజయవంతం చేయాలి

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:



మే 5వ తేదిన రాష్ట్ర ఐటి, పరిశ్రమల పట్టణాభివృద్ధి శాఖల మంత్రి వర్యులు కేటిఆర్ హన్మకొండ పట్టణంలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనులను ప్రారంభించి, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. వాటికి సంబంధించిన అధికారులతో శనివారం కలెక్టరేట్ కార్యాలయంలో ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో హన్మకొండ, వరంగల్ జిల్లా కలెక్టర్లు, సిక్తాపట్నాయక్, ప్రావీణ్య, వరంగల్ పోలీస్ కమీషనర్ ఏవి.రంగనాథ్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## పెరికేడు జామామసీద్ కమిటీ ఎన్నిక

రాయపర్తి, ఏప్రిల్ 29, ప్రభాతవార్త



పెరికేడు గ్రామంలో జామామసీద్ కమిటీని గౌరవ అధ్యక్షులు ఎండి అమ్జద్‌పాషా, ముస్లిం సోదరుల సమక్షంలో శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మజీద్ సదర్‌గా ఎండి.బాషా, నాయాబ్ సదర్‌గా ఎండి.రహీమ్, ప్రధాన కార్యదర్శిగా ఎండి.రఫి, కోశాధికారిగా ఎండి. అఫ్జల్, సలహాదారుగా ఎండి.యాకుబ్‌పాషాను నియమించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు మహిపాషా, రంజాన్, మహబూబ్‌అలీ, రాజామహ్మద్, హిమాం, సాహెబ్, మహ్మద్‌రఫీ, పాషా, అక్బర్, అజార్, షాజహాన్, సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణి చేసిన ఎంపిపి, జడ్పిటిసి

రాయపర్తి, ఏప్రిల్ 29, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి అండ్ ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు శనివారం మండల పరిషత్ కార్యాలయంలో కొండాపూర్ గ్రామానికి చెందిన లబ్దిదారులు కోల మంజుల, మాదారపు సరితలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణలక్ష్మి పథకం ద్వారా మంజూరి అయిన 100116 రూపాయల చెక్కులను ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్ పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోదాటి దయాకర్‌రావు, ఎంపిడివో జి.కిషన్, అనిరెడ్డియాకుబ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## క్షేత్ర పర్యటనకు వెళ్లిన ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు

ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :

హన్మకొండ సుబేదారిలోని కేయూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలోని తెలుగు విభాగం ఆధ్వర్యంలో తెలుగు కవుల స్వస్థలాల సందర్శన అంశంపై విద్యార్థులకు తెలుగు కవులపై అవగాహన పెంపొందించడానికి వారి జీవిత చరిత్రను అధ్యయనం చేయడానికి క్షేత్ర పర్యటన ఎంతగానో దోహద పడుతుందని ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐలయ్య అన్నారు. నేటి విద్యార్థులకు కవులు, వారిరచనలు, జీవన విధానంపై పూర్తి అవగాహన పెంపొందించడం కోసం పాలకుర్తిలోని బమ్మెర పోతన స్వస్థలానికి వెళ్లుతున్న విద్యార్థుల పర్యటనను ప్రిన్స్‌పాల్ శనివారం జెండా ఊపి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగులో మహాకవి బమ్మెర పోతన అదేవిధంగా పాలకుర్తి సోమనాథుడు సంచరించిన స్వస్థలం బమ్మెరకు వెళ్లి విద్యార్థులు పోతన నివాసం అతని జీవిత చరిత్రను అధ్యయనం చేయడానికి ఈ పర్యటన ఎంతగానో ఉపయోగపడుతుందని, విద్యార్థులు కవుల రచనలు, బమ్మెర పోతన సామాజిక కోణంలో రచించిన అనేకరచనలను ఆయన జీవన వృత్తిపై విద్యార్థులు క్షుణ్ణంగా తెలుసుకోవాలన్నారు. పర్యటనలో తెలుగు విభాగం అధ్యాపకులు డాక్టర్ చిర్ర రాజు, డాక్టర్ సదాశివ్, విద్యార్థులు పాల్గొన్నారు.



## పీవీ రాజనీతి, తాత్వికచింతన ఆర్థికసంస్కరణలు దౌత్యసంబంధాలపై అధ్యయనం జరగాలి

ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :



పీవీ రాజనీతి, తాత్వికచింతన ఆర్థికసంస్కరణలు దౌత్యసంబంధాలపై నిరంతరం అధ్యయనం జరగాలని పూర్వపు భారత ప్రధాని పీవీ నరసింహారావు కుమార్తె ఎంఎల్‌సీ సురభివాణి దేవి కాకతీయ విశ్వవిద్యాలయం సందర్శించిన సందర్భంగా వీసీ ఆచార్య తాటికొండ రమేష్‌తో అన్నారు. ఈసందర్భంగా ఇరువురు వివిధ అంశాలపై ముచ్చటించారు. పీవీ రాజనీతి, తాత్విక చింతన, ఆర్థికసంస్కరణలు, దౌత్యసంబంధాల గురించి విద్యార్థులు తెలుసుకోవాలని, ఆయన జీవిత చరిత్ర రాజకీయ జీవితం ఇతర అంశాలపై క్లిష్టపరిస్థితులు వచ్చినప్పుడు ఆయన వహించిన వ్యూహాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని, నిరంతరఅధ్యయనం జరగాలని, దీనికి విశ్వవిద్యాలయంలో నిర్మాణంలో పురగోతిలో ఉన్న పీవీవిజ్ఞాన పీఠం వేదిక కావాలన్నారు. ప్రాంగణ నిర్మాణ పనులను పరిశీలించి వైస్ ఛాన్సలర్‌తో మాట్లాడారు. అనంతరం వైస్‌ఛాన్సలర్ ఎమ్మెల్సీ సురభి వాణిదేవిని శాలువ, బోకేతో సన్మానించారు.

# న్యాయవాద రక్షణ చట్టం తేవాలి

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

న్యాయవాదుల హక్కులు రక్షణ కోసం తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో జరుగు ధర్నాకు వరంగల్ జిల్లా న్యాయవాదులు తరలివెళ్లారు. ఆల్‌ఇండియా లాయర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద జరుగు ధర్నాకు ఆ సంఘం జాతీయ నాయకులు, సీనియర్ న్యాయవాది సారంపల్లెల్లి మధుసుధన్‌రెడ్డి, నాయకత్వంలో వరంగల్ ఉమ్మడి జిల్లా నుండి న్యాయవాదులు తరలివెళ్లారు. న్యాయవాదులందరికి హెల్త్ కార్డులు జారీ చేయాలని హెల్త్ స్కీములలో చెల్లిస్తున్న భీమా పరిమితిని ఐదు లక్షల వరకు పెంచాలని హెల్త్ స్కీమ్‌లో మెటర్నటి కవరేజ్ చేయాలని వయోపరిమితి నిమిత్తం లేకుండా హెల్త్ కార్డులు జారీ చేయాలని హెల్త్ స్కీములు న్యాయవాదుల తల్లిదండ్రులకు వర్తింప చేయాలని అన్ని జిల్లా కేంద్రాలలో ఉప ప్రధాన ఆసుపత్రులను, నెట్‌వర్క్ లిస్టులో చేర్చాలనే డిమాండ్లతో పాటు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్టును వెంటనే తీసుకురావాలని డిమాండ్ చేస్తూ జరిగిన ధర్నాకు వరంగల్ న్యాయవాదులు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా లాయర్స్ యూనియన్ నాయకులు ఎన్నంశెట్టి వేణుగోపాలరావు, వరంగల్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి యాకస్వామి, న్యాయవాదులు, మ్రిరి రాజు, ఒడేలుయాదవ్, మాదం సంపత్, సాయిని నరేందర్, అంకేశ్వరపు రాజేంద్రప్రసాద్, వీరేష్, అనిల్, తులిసెగారి రాజబాబు, రాచకొండ ప్రవీణ్‌కుమార్, చింత నిఖిల్‌కుమార్, వేణురాజ్‌యాదవ్, అరుణ్‌రాజు, కమల్, వేముల రమేష్, సాంబయ్య, అశోక్, అనిల్, చిరంజీవి, కొండపాక శంకరాచారి, మహిళా న్యాయవాదులు భాగ్య, గడప రమాదేవి, సరిత, అనిత, ప్రవీణ, వాణి తదితరులు ధర్నాకు తరలివెళ్లారు.



## కబ్జాకు గురైన ప్రభుత్వ స్థలాన్ని ఇల్లు లేని పేద కుటుంబీకులకు కేటాయించాలి

**నర్సంపేట, ఏప్రిల్ 29, ప్రభాతవార్త**

1వ వార్డులో కబ్జాకు గురైన 20 గుంటల ప్రభుత్వ స్థలాన్ని ఇల్లు లేని కుటుంబాలకు అట్టి స్థలాన్ని కేటాయించాలని ఆర్డీవో కార్యాలయంలో ఎస్సీ కాలనీ పేద మనుషులు వినతి పత్రం అందించారు. శనివారం 1వ వార్డులో 111/65లో విస్తీర్ణం ఎకరం 1-15 గుంటల ప్రభుత్వ స్థలం ఉండగా అప్పటి ఎమ్మార్వో ఎస్సీ కాలనీ బండా కార్మికుల కులస్తులకు 30 గుంటల ప్రభుత్వ స్థలం కేటాయించడం జరిగింది. అందులో రోడ్డు 5 గుంటలు స్థలం పోగా మిగతా 20 గుంటలు ప్రభుత్వ స్థలాన్ని దొమ్మటి సత్యం అతని కుమారుడు దొమ్మటి సంతోష్ ఆక్రమించుకుని ప్రభుత్వ స్థలంలో ఇల్లు



నిర్మించుకుని అందులో కర్ర కోత మిల్లు ఏర్పాటు చేసి ప్రభుత్వ స్థలంలో పెద్ద పెద్ద మొదలు వెయ్యడం జరిగినది అని తెలియజేశారు. గతంలోను మేము 02-12-2021 రోజున ఎమ్మార్వోకి మున్సిపల్ కమిషనర్‌కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఎమ్మార్వో వెంటనే స్పందించి సర్వేయర్‌ని పంపించి సర్వే చేయిస్తున్నం అని మనల్ని రమ్మని పిలువగా ఎస్సీ బండ కార్మికులు అయిన మేము అక్కడికి వెళ్లగా దొమ్మటి సత్యం మరియు అతని కుమారుడు దొమ్మటి సంతోష్ మనల్ని కులం పేరుతో దుర్భాషలడి మమీద దాడి చేసినారు. ఈ సంఘటనపై మేము పోలీస్‌స్టేషన్‌లో కూడా కేసు పెట్టడం జరిగిందన్నారు. కావున మాయందు దయతలచి అట్టి ప్రభుత్వ స్థలాన్ని గూడు లేని నిరుపేదలైన మాకు ఇంటి ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని మనవి చేశారు. ఈ కార్యక్రమంలో చిన్నపెల్లి బాబు, కేషపాక బాబు, పులిపాక సుందరయ్య, చిన్నపెల్లి సుధాకర్, బొటికె మదు, కేశపాక శేఖర్, బాషపాక ఉమ, కేశపాక రవికుమార్, బాషపాక వసరాజు, గొర్రె రాము తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి మరుగుదొడ్ల నిర్మాణం చేయాలి

**దుగ్గొండి, ఏప్రిల్ 29, ప్రభాతవార్త**

ప్రతి ఇంటికి మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలని డీఎల్‌పీవో వెంకటేశ్వర్లు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం స్వచ్ఛ సర్వేక్షన్‌పై పంచాయతీ కార్యదర్శులకు అంగన్వాడీ టీచర్లకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తడిచెత్తా పొడిచెత్తా ఎక్కడ పడితే అక్కడ వేయకుండా డంపింగ్ యార్డులో వేయాలన్నారు. ప్రతి ఇంటికి ఇంకుడుగుంతలు తప్పకుండా ఉండాలన్నారు. పారిశుద్ధ్యపనులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. కిచెన్‌గార్డెన్ ఏర్పాటు చేసి మురుగు నీరు చెట్లకు వెళ్లే విధంగా చేయాలన్నారు. ఇంకుడు గుంత ప్రతి ఇంటికి ఉండాలన్నారు. మురికి నీరు వస్తే మల్లేరియా వ్యాధులు వస్తాయన్నారు. బహిరంగ మలవిసర్జన చేస్తే పిల్లలు అనారోగ్యాల భారిన పడుతారన్నారు. అంగన్వాడీ కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి సర్వే నిర్వహించాలన్నారు. తడిచెత్త పొడిచెత్తతో వర్మికంపోస్ట్ తయారు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో కృష్ణప్రసాద్, ఎంపివో శ్రీధర్‌గౌడ్, పంచాయతీ



కార్యదర్శులు సంతోష్, ప్రవీణ్‌కుమార్, అనిల్, రాజేంద్రప్రసాద్, అంగన్వాడీ కార్యకర్తలు, అరుణ, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## కేసిఆర్ నియంత పాలనను తొలగించడమే లక్ష్యం

**- అంబటి శ్రీనివాస్**

**నర్సంపేట, ఏప్రిల్ 29, ప్రభాతవార్త**



12వందల విద్యార్థి అమరుల త్యాగాలతో ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో కేసిఆర్ నియంత పాలనకు వ్యతిరేకంగా ఏర్పడిన తెలంగాణ జన సమితి పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పార్టీ డివిజన్ కార్యాలయం నర్సంపేటలో పార్టీ జెండాను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంబటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎగురవేయడం జరిగింది. ఈ సందర్భంగా అంబటి శ్రీనివాస్ మాట్లాడుతూ కేసిఆర్ నియంత పాలనను ఎదిరిస్తూ ఆయనను గద్దె దించే వరకు తెలంగాన జన సమితి పార్టీ నిదురపోదని అన్నారు. విద్యార్థులను, నిరుద్యోగులను, రైతులను, చివరికి ఎన్నో త్యాగాలు చేసిన అమరుల కుటుంబాలను కూడా కేసిఆర్ మోసం చేస్తున్నారని అన్నారు. ప్రాజెక్టుల పేరుతో వేల కోట్లు దండుకొని తెలంగాణ ద్రోహులను పార్టీలో చేర్చుకొని అరాచకంగా పాలిస్తున్న కేసిఆర్‌ను రాభోయే ఎన్నికల్లో ప్రజలు బుద్ధిచెప్పడం ఖాయమన్నారు. కేసిఆర్ పాలనకు వ్యతిరేకించి శక్తులన్ని ఒకటిగా నిలిచి ప్రజలకు నమ్మకం కలిగిస్తే తప్పకుండా కేసిఆర్‌ను బొందపెట్టవచ్చునని అన్నారు. దీని కోసమే తెలంగాణ జన సమితి పార్టీ కంకనం కట్టుకుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు షేక్ జావిద్, భువనగిరి రవీందర్, గుంటి రాంచందర్, గుంటి సంజీవ, సందానిబిక్షపతి, నయీమ్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

## అమృతండాలో పౌరహక్కుల దినోత్సవ

**చెన్నారావుపేట, ఏప్రిల్ 29, ప్రభాతవార్త**



మండలంలోని అమృతండా గ్రామంలో శనివారం పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన పౌరహక్కుల దినోత్సవంలో డిప్యూటీ తహసీల్దార్ మధుసుధన్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలన్నారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ ప్రాంతాలలో పౌర హక్కులను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. న్యాయవవరమైన సలహాలు, సూచనల కోసం కోర్టులను ఆశ్రయించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శాంతి, ఆర్ఐ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఓటుహక్కులపై యువకుడి చైతన్యం

**చెన్నారావుపేట, ఏప్రిల్ 29, ప్రభాతవార్త**




ఓటు హక్కు వినియోగంపై మండలంలోని పాపయ్యపేట గ్రామానికి చెందిన యువకుడు అలువాల నవీన్‌కుమార్ తమ యొక్క చైతన్యాన్ని ప్రదర్శించారు. ఓటుహక్కు యొక్క విలువను చాటిచెప్పారు. ఈ మేరకు యువకుడు తన ఇంటి వద్ద అంబేద్కర్ చిత్రపటంతో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని ప్రదర్శించారు. ఈ ఇంటిలోని ఓట్లు అమ్మబడవు అనే నినాదంతో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుంది. ఓటర్లు చైతన్యవంతులై ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నిజాయితీగా తమ యొక్క అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకోవాలని పేర్కొన్నారు. అంతేగాక అవినీతి పనులను నిలదీసేందుకే ఓటు హక్కు అని తమ గ్రామాన్ని గంగదేవిపల్లిలాగా మార్చాలనే లక్ష్యంతో ముందుకు సాగాలని సందేశం ఇచ్చారు. ఇలాంటి యువకుడి చైతన్యాన్ని పలువురు ప్రశంసిస్తూ నవ భారతంలో ఇలాంటి స్ఫూర్తి నేటి యువతరంలో రావాలంటూ ఆకాంక్షిస్తున్నామన్నారు.

## యువకుడి మృతి పట్ల విచారం



**చెన్నారావుపేట, ఏప్రిల్ 29, ప్రభాతవార్త**

మండలంలోని అక్కల్‌చెడ గ్రామంలో యువకుడి మృతి పట్ల గ్రామస్తులు విచారం వ్యక్తం చేశారు. గ్రామానికి చెందిన కొత్త రాకేష్ కుటుంబ కలహాలతో శుక్రవారం సాయంత్రం ఇంట్లోనే ఆత్మహత్యకు పాల్పడిన విషయం తెలిసిందే. ఈ మేరకు కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు పులిచేరు రాజేందర్ తూటి రమేష్‌ల ఆధ్వర్యంలో మృతదేహంపై పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో ఉపసర్పంచ్ బానోతు వీరన్ననాయక్, గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు బోనగిరి స్వామి, బాదావత్ పెద్దవీరు, ఇస్లావత్ స్వామి, కట్టస్వామి, నర్సయ్య, భద్రు, బాలు, రాకేష్, సేవ్యా తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## మొక్కలను పెంచి పర్యావరణాన్ని పరిరక్షిద్దాం



**నెక్కొండ, ఏప్రిల్ 29, ప్రభాతవార్త**

వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని ప్రాథమిక పశువైద్య కేంద్రం ఆవరణంలో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ అవార్డు గ్రహీత వన ప్రేమికుడు గోపాలమిత్ర నల్లగొండ సమ్మయ్య ఆధ్వర్యంలో ప్రపంచ పశువైద్య దినోత్సవం సందర్భంగా మండల పశువైద్యాధికారి డా.మమత చేతుల మీదుగా మల్లెపూల మొక్క, అల్లనేరేడు పండ్ల మొక్కలు నాటారు. డా.మమత మాట్లాడుతూ పశువైద్య వృత్తిని ప్రోత్సహించడం, పశువుల సంక్షేమం వాటి ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే ప్రపంచ పశువైద్య దినోత్సవం ముఖ్య ఉద్దేశం. గత 25 సంవత్సరాల కాలం నుండి నెక్కొండ మండల కేంద్రంలోని పలు గ్రామాలు సమ్మయ్య వెటర్నరీ వాలంటరీ వర్కర్‌గా పశుగణాభివృద్ధి సంస్థలో పశు కృత్రిమ గర్భధారణ టెక్నికల్ వర్కర్‌గా రైతులకు అందుబాటులో ఉంటూ గోపాలమిత్రగా మండల కేంద్రంలో పేరుపొంది తన కుటుంబంను పోషిస్తూ రైతులకు సంకరజాతి పశు సంతతిని పెంచడం అమోఘం. మానవాళి జీవకోటి రాశులకు చెట్లే మూలాధారమని పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని తపనతో మొక్కలు నాటడం సంరక్షణ చేసి చెట్టు పెంచడం ఈ సామాజిక సేవా మహా అద్భుతం అని సమ్మయ్య కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కాకతీయ నగర్‌లో ప్రభుత్వ పాఠశాల స్థలాన్ని కాపాడాలి

**నర్సంపేట, ఏప్రిల్ 29, ప్రభాతవార్త**



కాకతీయ నగర్‌లోని ప్రభుత్వ పాఠశాల స్థలాన్ని కాపాడాలని నర్సంపేట తహసీల్దార్‌కు ఎబివిఎస్ఎఫ్, ఏఐఎఫ్‌డిఎస్ సంఘాల ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఎబివిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్, ఏఐఎఫ్‌డిఎస్ జిల్లా కార్యదర్శి మార్త నాగరాజు మాట్లాడుతూ నర్సంపేట పట్టణంలోని 9వ వార్డు కాకతయనగర్‌లోని ఉన్న ప్రభుత్వ పాఠశాల గత పది సంవత్సరాల క్రితం పిల్లలు లేని నేపథ్యంలో పాఠశాల మూసివేయడంతో ఆ ప్రాంత విద్యార్థులు విద్యా కోసం సుమారు రెండు కిలో మీటర్ల దూరం నడుచుకుంటూ రావాల్సిన పరిస్థితి నెలకొంది. అట్టి పాఠశాలను ప్రారంభించి అట్టి ప్రభుత్వ పాటశాలకు కేటాయించిన భూమి కబ్జాకు గురి కాకుండా అధికారులు కోరడం జరిగింది. కావున ఇట్టి విషయంలో సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి ఏదైతే కాకతీయ నగర్‌లో ఉన్న ప్రభుత్వ పాఠశాల భూమిని కాపాడుతూ ఆ ప్రాంతంలో ప్రభుత్వ స్కూల్‌ను ప్రారంభించే విధంగా అధికారులు చొరవ తీసుకోవాలని విద్యార్థి సంఘాల నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో వినయ్ పాల్గొన్నారు.

## ప్రత్యేక హనుమాన్ పూజల్లో పాల్గొన్న రాణా

**నర్సంపేట, ఏప్రిల్ 29, ప్రభాతవార్త**

మండలంలోని కొండాసముద్రంతండా గ్రామానికి చెందిన హనుమాన్ స్వాముల ఆహ్వానం మేరకు ఆగ్రాగాలోని హనుమాన్ స్వాములతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి మహాన్నదాన కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ బిజెపి నాయకులు డా.గోగుల రాణా ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.

# సమ్మెబాటలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు

**పంచాయతీ కార్యదర్శుల వేతన వెతలు**
**పూర్తయిన నాలుగేళ్ల ప్రొబెషనరీ పీరియడ్**
**ఓపిఎస్‌లను జేపీఎస్‌లగా ప్రమోట్ చేయాలి**
**జేపీఎస్‌లను రెగ్యులర్ చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం**



**ములుగు, ఏప్రిల్ 29, ప్రభాతవార్త :**
రాష్ట్ర ప్రభుత్వ పథకాలను గ్రామస్థాయిలో అమలు చేస్తూ, గ్రామాలను అభివృద్ధి పథంలో నడపడంలో కీలకంగా వ్యవహరిస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సమ్మెబాట పట్టారు. తమ ప్రొబెషనరీ పీరియడ్ పూర్తయిందని, తమకు రెగ్యులరైజ్ చేయాలని ప్రభుత్వాన్ని కోరినా పట్టించుకోవడంలేదని ఆవేదన చెందుతున్నారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు నెల నెల జీతాలు రాక అటు రెగ్యులరైజ్ కు నోచుకోక విధిలేని పరిస్థితిలో సమ్మెకు దిగారు. ఆగస్టు 2018 వ సంవత్సరంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శుల నోటిఫికేషన్ రాగా, నెగెటివ్ మార్కుల ఆధారంగా పోటీ పరీక్షకు హాజరైన అభ్యర్థులు మెరిట్ పొంది 12 ఏప్రిల్, 2019న గ్రామాల్లో 9355 మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా నియామకమయ్యారు. నియామక సమయంలో రూ. 15 వేలు వేతనం చెల్లిస్తూ మూడు సంవత్సరాల తరువాత రెగ్యులర్ చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఉదయం నుండి సాయంత్రం వరకు విధులు నిర్వహించే కార్యదర్శులకు ఏ శాఖలో లేనంత పని ఒత్తిడి ఉంది. ప్రతిరోజు గ్రామంలో తిరుగుతూ చెత్త చెదారం లేకుండా చేయడం, డ్రైనేజీ క్లియర్ చేయడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం వంటి ఎన్నో పనులు చేయాల్సి ఉంటుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పల్లె ప్రగతి కార్యక్రమంలో చెపట్టిన పల్లె ప్రకృతి వనం, డంపింగ్ యార్డు, వైకుంఠధామం, సెగ్రిగేషన్ షెడ్లు, హరితహారం వంటి పనుల్లో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సేవలు మరువలేనివి. అలాగే జనన మరణ ధృవీకరణ పత్రాలు, భవన నిర్మాణ అనుమతులు, ఆస్తి మార్పిడి పనులు, లైసెన్స్ అనుమతులు, ఉపాధి హామీ పనులు, కోవిడ్ సర్వేలు, డ్రై డేల నిర్వహణ, కంటి వెలుగు కార్యక్రమం, పోడు భూముల సర్వే వంటి పనుల్లో కార్యదర్శులు కీలక భూమిక పోషిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రానికి జాతీయ స్థాయిలో కేంద్రం అవార్డులు రావడంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సేవలు శ్లాఘనీయం. మొదట్లో ఎంతో పని ఒత్తిడి కారణంగా చాలా మంది ఉద్యోగం వదిలివేయగా, కొంత మంది ఆత్మహత్యలు కూడా చేసుకున్నారు. ఇలాంటి ఖాళీల్లో తర్వాత మెరిట్ లిస్టులో ఉన్నవారిని ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులుగా నియమించింది. గతంలో సిఎం కేసిఆర్ అసెంబ్లీలో జేపీఎస్ ల గురించి చర్చ సందర్భంగా జీతాన్ని పదిహేను వేల నుంచి ఇరవై ఎనిమిది వేలకు పెంచి, 15 జూలై 2021 లో జీవో నెంబర్ 26 ఉత్తర్వులు ప్రకారం జేపీఎస్ ల ప్రొబేషనరీ కాలాన్ని మరొక సంవత్సరం పొడిగిస్తూ ఉత్తరువులు జారీ చేసింది. ఇందులో బాగంగానే రాష్ట్రంలోని ప్రజాప్రతినిధులకు తమ సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రాలు అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి తమ సర్వీసును రెగ్యులర్ చేయాలని, ప్రొబెషనరీ పీరియడ్‌ను సర్వీసు పీరియడ్‌గా గుర్తించాలని జేపీఎస్‌లు డిమాండ్ చేస్తున్నారు. అలాగే ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదరులను జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా గుర్తిస్తూ వారి సర్వీసును కాలాన్ని పరిగణలోకి తీసుకొని క్రమబద్ధీకరించాలని వారు కోరుతున్నారు.




## శ్రీ క్షేత్రంలో వైభవంగా హనుమాన్ అభిషేకం నిర్వహించిన మాలధారులు

**ములుగు రూరల్ ప్రభాతవార్త:**



ములుగులోని హనుమాన్ నగర్‌లో గల శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయం(శ్రీ క్షేత్రం)లో హనుమంతుని అభిషేకం వైభవంగా జరిగింది. శనివారం మాలధారణ భక్తులు ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించిన హనుమాన్ విగ్రహానికి చందనాభిషేకం నిర్వహించారు. సామూహికంగా చాలీసా పారాయణం నిర్వహించి భజన చేశారు. ఆలయ అర్చకులు శేషు ప్రత్యేక పూజలు చేసి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. పేరబోయిన శ్రీధర్, కందికొండ కుమార్, బత్తిని అనిల్, వార్డు సభ్యుడు వెంకటేష్, ఒజ్జల కుమార్, కొనుపుల కుమార్, గై గోపి, బైకాని వేణు సాబయ్య, రాజు, మహేష్, నరేష్, మిథున్, రవి, మహేందర్, కుమార్, వేణు, ఉదయ్, రాజు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శుల నిరవధిక సమ్మెకు మద్దతుగా బీఎస్పీ

**ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త:**



ఏటూరునాగారం ఎంపిడిఓ ఆఫీస్ ఆవరణలో జూనియర్, అవుట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శుల రెగ్యులరైజేషన్ నిరవధిక దీక్షలో బహుజన్ సమాజ్ పార్టీ(బీఎస్పీ) ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కాడపాక రాజశేఖర్ వర్మ, బిఎస్పి ములుగు అసెంబ్లీ ప్రెసిడెంట్ ఏంపెల్లి వీరాస్వామి, బీఎస్పీ ఏటూరునాగారం మండల అధ్యక్షులు ఏంపెల్లి రాజు పాల్గొని వారికి మద్దతు తెలిపారు. ఈ సమ్మెను ఉద్దేశించి బీఎస్పీ అసెంబ్లీ అధ్యక్షులు ఏంపెల్లి వీరాస్వామి మాట్లాడుతూ.. కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ వ్యవస్థ ఉండదని మాయమాటలు చెప్పిన కేసీఆర్, నోటిఫికేషన్ ద్వారా ఉద్యోగాలు సాధించి, ప్రోహిబిషన్ కూడా పూర్తి చేసుకున్న అవుట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజేషన్ చేయపోవడం దారుణమని, ఈ విషయాన్నీ బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్ ట్విట్టర్ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళారు. అయినా ఉద్యోగులు, నిరుద్యోగుల సమస్యలు పట్టని ఈ ప్రభుత్వం స్పందించకపోవడాన్ని బీఎస్పీ ములుగు జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది. వెంటనే జూనియర్ అవుట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలి, నాలుగు సంవత్సరాల ప్రోహిబిషన్ కాలాన్ని సర్వీస్‌లో కలపాలి, లేని యెడల ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్ నాయకత్వంలో సమస్య పరిష్కారం అయ్యే వరకు పంచాయతీ కార్యదర్శుల పక్షనా బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**-సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు భూక్యా మోహన్‌రాథోడ్**

**గోవిందరావుపేట, ప్రభాతవార్త :**
శనివారం ములుగు జిల్లా జడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్ ఆధ్వర్యంలో గోవిందరావుపేట మండలం సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు భూక్యా మోహన్‌రాథోడ్ మహిళా శిశు సంక్షేమ శాఖ, గిరిజన శాఖ మంత్రి సత్యవతిరాథోడ్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటల గురించి మంత్రికి వివరించారు. మండలంలోని గుండ్లవాగు ప్రాజెక్టు, లక్నవరం క్రింద ఉన్న రైతులకు వడగళ్ళ వర్షాలు ద్వారా వరి పంటలు, మామిడి తోటలు, మొక్కజొన్న వంటి పంటలు నష్టపోయిన రైతులను సర్వే చేసి నిరవధిక అందజేస్తామని మంత్రి సత్యవతిరాథోడ్‌కు జిల్లా కలెక్టర్ కృష్ణ ఆదిత్యలకు చరవాణిలో తెలియజేశారని మోహన్‌రాథోడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ విశ్లవత్ మౌనిక వినోద్, లావుడ్య స్వామి, వాగ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మణరేఖ దాటిన అవినీతి భూతం

**ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదివాసీ ప్రాంతాల అభివృద్ధి కొరకు అహర్నిశలు శ్రమిస్తున్నారు. అందులో భాగంగానే ములుగు జిల్లాలో ఉన్న ఏటూరునాగారం ఐటీడీఏ పరిధిలో ఉన్న మారుమూల ఆదివాసీ గ్రామాల అభివృద్ధికి, మెరుగైన రవాణా సౌకర్యం కొరకు పెద్ద ఎత్తున ఐటీడీఏ ద్వారా నిధులు మంజూరు చేస్తున్నారు. ఆదివాసీ పల్లెల్లో అభివృద్దే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ముందుకు అడుగులు వేస్తున్నారు. దీనిలో భాగంగానే ఏటూరునాగారం ఐటీడీఏ పరిధిలో ఉన్న ఆదివాసీ గ్రామాల అభివృద్ధికి నిధులు మంజూరు చేశారు. అయితే ఐటీడీఏ ఇంజనీరింగ్ విభాగం అధికారలు పర్యవేక్షణలో జరుగుతున్న నిర్మాణాలలో ఎక్కడ కూడా పారదర్శకత లేదని ఆదివాసీ ఉన్నత విద్యావంతుల ఆరోపిస్తున్నారు. ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధి కేటాయిస్తున్న నిధులను వినియోగించడంలో కొందరు ఇంజనీరింగ్ విభాగం అధికారులు తమ స్వలాభం కోసం కాసుల కక్కుర్తి పడి నాణ్యత ప్రమాణాలకు తూట్లు పొడిచి కాంట్రాక్టర్లకు బినామీలుగా మారి ఆదివాసుల అభివృద్ధిలో భాగంగా నిర్మించే నిర్మాణాల నాణ్యతకు తిలోదకాలు ఇచ్చి అతి తక్కువ కాలవ్యవధిలోనే కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్మించిన నిర్మాణాలు అవసర దశకు చేరుకుంటున్నాయని పలు ఆదివాసీ సంఘాలు కొందరి ఇంజనీరింగ్ అధికారుల తీరును బహిరంగంగానే విమర్శిస్తున్నారు. ఐటీడీఏ పరిధిలో జరిగే ఇంజనీరింగ్ విభాగ పర్యవేక్షణ సంబంధిత శాఖ చేపట్టిన పనులపై జరిగిన అనేక అవకతవకలపై ప్రభాతవార్త దినపత్రిక ఇప్పటికే అనేక ఆధారాలు సేకరించింది. సంబంధిత శాఖ నిర్లక్ష్యంతో వ్యవహరించిన నిర్మాణాలపై పూర్తి ఆధారాలతో లక్ష్యణ రేఖ దాటిన అవినీతి భూతంపై అతి త్వరలో మరిన్ని వార్త ఆధారాలతో మీ ముందుకు.

## జేపీఎస్‌ల సమ్మెకు ఎంపీడీఓ మద్దతు

**గోవిందరావుపేట ప్రభాతవార్త:**
గోవిందరావుపేట మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులు అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ప్రారంభించిన సమ్మెకు ఇంచార్జ్ ఎంపీడీఓ సత్య ఆంజనేయ ప్రసాద్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత నాలుగు సంవత్సరాలుగా గ్రామీణ ప్రాంతాలలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి జూనియర్ కార్యదర్శుల న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పరిష్కరించాలని కోరారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులను క్రమబద్ధీకరించాలని, ఓపీఎస్‌లను జీపీఎస్‌లుగా ప్రమోషన్ కల్పించాలని, చనిపోయిన జూనియర్ కార్యదర్శిల కుటుంబంలో వ్యక్తికి కారుణ్య నియామకం ద్వారా నియమకాలు చేపట్టాలని కోరారు. శాంతియుతంగా నిర్వహిస్తున్న సమ్మెకు రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల జూనియర్ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## జేపీఎస్‌లకు ఉద్యోగ భద్రత కల్పించాలి

ములుగు, ఏప్రిల్ 29, ప్రభాతవార్త : జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సర్వీసును రెగు ్యలరైజ్ చేసి, ఉద్యోగ భద్రత కల్పించాలని జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు పి. రఘు ప్రభుత్వాన్ని కోరారు. జీఓ నెంబర్ 26 ప్రకారం నాలుగు సంవత్సరాల ప్రొబేషనరీ పీరియడ్ పూర్తయిందని, ఆటోమెటిక్ గా రెగ్యులరైజ్ చేయాలని జూనియర్ పంచాయతీ కార్యదర్శులందరికీ పే స్కేలు వర్తింపచేయాలని తెలిపారు. ఓపిఎస్‌లను కూడా జేపీఎస్‌లుగా ప్రమోట్ చేయాలని ఆయన పేర్కొన్నారు. నాలుగేళ్ల ప్రొబేషనరీ పీరియడ్‌ను సర్వీసు కాలంగా పరిగణలోకి తీసుకోవాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## పోర్టిఫైడ్ బియ్యంపై రేషన్ డీలర్లకు అవగాహన

**పోస్టర్ ఆవిష్కరించిన అడిషనల్ కలెక్టర్ గణేష్**



**ములుగు, ఏప్రిల్ 29, ప్రభాతవార్త :**
ములుగు జిల్లా కేంద్రంలో అడినల్ కలెక్టర్ రెవెన్యూ వై.వి గణేష్ ఆధ్వర యంలో శనివారం ఫోర్టిఫైడ్ బియ్యంపై రేషన్ డీలర్లకు అవగాహన కల్గించారు. ఫోర్టిఫైడ్ బియ్యంకు సంబంధించిన గోడ పత్రిక, పుస్తకాలను ఆవిష్కరించిన అనంతరం డీలర్లకు బియ్యంపై అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్ సివిల్ సప్లై మర్యాల నితీష్, జిల్లా రేషన్ డీలర్‌ల అధ్యక్షులు జన్ను రవి, ఉపాధ్యక్షులు బండ భాస్కర్‌తో పాటు 9 మండలాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

## జీపీ కార్యదర్శుల న్యాయమైన డిమాండ్స్ తక్షణమే పరిష్కారం చేయాలి

**ములుగు రూరల్ ప్రభాతవార్త:**
జూనియర్ పంచాయతీ కార్యదర్శులను తకణమే పర్మినెంట్ చేయాలని కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవి గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తూ గ్రామాల అభివృద్ధికి నిరంతరం పంచాయతీ కార్యదర్శులు తొడ్పాతున్నారని అన్నారు. తకణమే ప్రభుత్వం కార్యదర్శులతో చర్చలు జరిపి వారి న్యాయమైన సమస్యలు పరిష్కారం చేయాలని అన్నారు. రెండో రోజు జిల్లా కేంద్రంలోని ఎంపీడీఓ ఆఫీస్ ఆవరణలో జరుగుతున్నా నిరవధిక సమ్మెకు మద్దతు ప్రకటించారు.

# రైతులు, కౌలురైతులు నష్టపోకుండా నష్టపరిహారం అందిస్తాం

## మంత్రి దయాకర్‌రావు

ప్రభాతవార్త ప్రతినిధి,జనగామ : రైతులు, కౌలురైతులు నష్టపోకుండా సర్వేనిర్వహించి నష్టపరిహారం అందచేస్తామని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తెలిపారు. శనివారం అకాల వర్షాలు, పంటల నష్టాలు ధాన్యం కొనుగోలు వంటి పలు అంశాలపై జనగామ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో కలెక్టర్ శివలింగయ్య, అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్ సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ దెబ్బతిన్న పంటనష్టాలను వెంటనే అంచనావేసి ప్రభుత్వానికి పంపించాలని, నష్టపోయిన రైతులకు పరిహారం అందేలా చూడాలని, రైతుల పంటలను ప్రభుత్వ పరంగా ఆఖరు గింజ వరకు కొనుగోలు చేయాలన్నారు. జిల్లాలో పంటనష్టపోయిన ప్రతీ రైతుకు కౌలురైతుకు సమానంగా నష్టపరిహారం అందచేస్తామని, జిల్లాలో విద్యుత్ స్తంభాలు, శిథిలావస్థలో ఉన్న వాటిని గుర్తించి త్వరగా కొత్తవి వేయాలని, పంటనష్టం, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణకోసం వ్యవసాయ రెవెన్యూశాఖ సంబంధిత విభాగాల సిబ్బంది అప్రమత్తంగా ఉండి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించేందుకు వాహనాలు సిద్ధంగా ఉంచుకోవాలని రైస్‌మిల్లర్లు రైతులను ఎలాంటి ఇబ్బందులకు గురిచేయవద్దని సూచించారు. కలెక్టర్ శివలింగయ్య మాట్లాడుతూ జిల్లాలో వడగండ్ల వర్షం వల్ల జరిగిన పంటనష్టం వరిపంట 44,166ఎకరాలు, మామిడి 3297ఎకరాలు, మొక్కజొన్న 430ఎకరాలు, కూరగాయలు 93ఎకరాలులో నష్టం జరిగిందని, పశువుల ప్రాణనష్టం, 19గృహాలు కూలడం జరిగిందని అంచనా వేయడం జరిగిందన్నారు. అట్టి ప్రతిపాదనలను వెంటనే సిద్ధం చేయడానికి ప్రత్యేక బృందాలను నియమించినట్లు తెలిపారు. జిల్లాలో వరిధాన్యం కొనుగోలుకు అన్ని ఏర్పాట్లు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేశామని ఆయన తెలిపారు. సమీక్షలో ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, జడ్పీచైర్మన్ సంపత్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున, మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్దె సిద్దిలింగం, డీఆర్‌డీవో పీడీ జి.రాంరెడ్డి, ఆర్డీవో కృష్ణవేణి, డీఏవో వినోద్‌కుమార్, సీపీవో ఇస్మాయిల్, డీఎస్‌వో ఎం.రోజారాణి, డీఎంసంధ్యారాణి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.





# పంచాయతీ కార్యదర్శుల డిమాండ్లను నెరవేర్చాలి

నర్సంపేట, ఏప్రిల్ 29, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాల్సిన అవసరం ఉందని పంచాయతీ కార్యదర్శులు ఉద్యోగుల సంఘం నర్సంపేట మండల బాధ్యులు రమ్యకుమారి అన్నారు. సమస్యల సాధన కోసం రాష్ట్ర వ్యాప్తంగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన సమ్మెలో భాగంగా శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా రమ్యకుమారి మాట్లాడుతూ మూడు సంవత్సరాల ప్రొహిబిషనరీ పిరియడ్ అనంతరం అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి కేసిఆర్ మరొక సంవత్సరం పెంచినప్పటికి పనిచేశామని ఈ నెల 23 వరకు నాలుగు సంవత్సరాల ప్రొహిబిషనరీ పిరియడ్ పూర్తయినప్పటికి తమకు రెగ్యులరైజేషన్ జీవో విడుదల కాలేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తమ సమస్యలను గుర్తించి రెగ్యులర్ చేయాలని కోరారు. ఈ దీక్షలలో నర్సంపేట మండలంతో పాటు డివిజన్‌లోని వివిధ మండలాల జూనియర్ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



# గోశాలలో ఘనంగా ప్రపంచ పశుపాలన దినోత్సవం



ప్రభాతవార్త- పోచమ్మమైదాన్: గ్రేటర్ వరంగల్ మహానగరం 27వ డివిజన్ గిర్మాజీపేట ప్రాంతం గోవిందరాజుల గుట్ట ఆలయ పరిధిలోని గోవిందగోవిందాద్రి గోశాలలో వరియోగుల శ్రీనివాసస్వామి, లక్ష్మణస్వామి ఆధ్వర్యంలో ప్రపంచ పశుపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పశువైద్య ప్రథమ చికిత్సకులు గద్దల కుమారస్వామి మాట్లాడుతూ ప్రపంచంలో ప్రథమ పశువైద్యశాల 1855 అమెరికాలోని బోస్టాండులో మొట్టమొదటి పశువైద్యశాలను జరిగిందని ప్రపంచ దేశాలు వ్యవసాయ రంగ పశుసంపదపై ఆధారపడి ఉందని ఈ పశువుల ద్వారా పాల ఉత్పత్తి ప్రపంచ ఆహార భద్రతకు ఆర్థిక వ్యవస్థకు పశుసంపద కాలకమైన పాత్ర పోషిస్తుందని అన్నారు. ముఖ్యంగా సమాజానికి ఆరోగ్యం, ఆనందం, ఆహారభద్రత జీవనోపాధి ఈ పశు సంపదన ద్వారా కలుగుతున్నాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గోశాల వ్యవస్థాపకులు వరియోగుల లక్ష్మణస్వామి, కోతకొండ కోమల, జటబోయిన ప్రభాకర్, పార్శి యాకయ్య, రాజు, సురేష్, దురిశెట్టి రాగోలు, శ్రీమాన్‌నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నిధులన్నీ కేంద్రానివే....

## సబ్కా సాత్ సబ్కా వికాస్ బీజేపీ నినాదం



భూపాలపల్లిరూరల్, ఏప్రిల్29, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి కోసం కేటాయించే నిధులు అన్ని కేంద్రానివేనని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చందుపట్ల కీర్తిరెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు కన్నం యుగేందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సబ్కా సాత్ సబ్కా వికాస్ అనే నినాదంతో బీజేపీ ప్రభుత్వం దేశ ప్రజలందరిని కలుపుకుపోతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి నిధులను కేటాయించటం లేదని అసత్యపు ఆరోపణలు చేస్తున్నదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలోని అంగన్‌వాడీ, ప్రైమరి హెల్త్ సెంటర్‌లకు ప్రత్యేక నిధులను విడుదల చేయటం జరుగుతుందన్నారు. కేంద్రం సింగరేణి కార్మికుల కోసం బడ్జెట్‌లో 1680 కోట్లను కేటాయించిందని, సింగరేణిని కేంద్ర ప్రభుత్వం ప్రవేట్ పరం చేస్తుందని టిఆర్ఎస్ నాయకులు చేస్తున్న ఆరోపణలను ఖండించారు. పండిత్ సర్వేపల్లి రాధాక్రిష్ణ జయంతి సందర్భంగా ప్రధాని నరేంద్రమోడి దేశ వ్యాప్తంగా స్కూల్ ఫర్ రైజింగ్ పథకం పేరిట 1450 కోట్లను కేటాయించిందని గుర్తు చేశారు. ఇందులో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ఆరు స్కూల్స్‌కు 9 కోట్లను విడుదల చేసిందన్నారు. కేసిఆర్ ప్రభుత్వం ఆర్బాటంగా ప్రవేశపెట్టిన మన ఊరు మన బడి కార్యక్రమం ఏమైందని ప్రశ్నించారు. గొప్పలు చెప్పుకుంటున్న కేసిఆర్ జిల్లాకు ఎన్ని నిధులను కేటాయించారో చెప్పాలని డిమాండ్ చేశారు. జిల్లాకు మెడికల్ కాలేజి ప్రకటించినంత మాత్రానా అభివృద్ధి జరిగినట్లు కాదని, విద్యార్థుల సౌకర్యం కోసం పక్కా భవనాలు లేకుండా అరకొర వసతులతో కాలేజిని ప్రారంభిస్తే విద్యార్థుల భవిష్యత్ ఎంటని అన్నారు. జిల్లాకు కేటాయించిన మెడికల్ కాలేజితో పాటు వంద పడకల ఆసుపత్రికి కేంద్రం నిధులు వస్తున్నాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను, నిధులను రాష్ట్ర ప్రభుత్వం పక్కదారి పట్టిస్తుందని ఆరోపించారు. పీఎం నరేంద్రమోడీ ప్రత్యక్షంగా ప్రజలందరితో మమేకం అయ్యే మన్‌కీబాత్ 100 ఎపిసోడ్‌ను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు దొంగల రాజేందర్, ఎరుకల గణపతి, సామల మధుసూదన్‌రెడ్డి, నిశిధర్‌రెడ్డి, వేషాల సత్యవతి, దొంగల కుమార్, తుమ్మేటి రాంరెడ్డి పాల్గొన్నారు.

# విద్యార్థుల బాధ్యత తల్లిదండ్రులదే

## మున్సిపల్ వైస్‌చైర్మన్ ఎండి ఫరీద్

మహబూబాబాద్, ఏప్రిల్29, ప్రభాతవార్త

వేసవి సెలవుల దృష్ట్యా విద్యార్థులను ఒక కంట కనిపెట్టాలని మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండి ఫరీద్ అన్నారు. శనివారం సిడిపివో డేబోరా ఆధ్వర్యంలో స్త్రీశిశుసంక్షేమశాఖ ఆదేశాల మేరకు బెస్తబజార్‌లో మూడు అంగన్వాడి సెంటర్‌లను కలిపి ఆన్వల్‌డే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఫరీద్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో అనేక సౌకర్యాలు ఉన్నాయని ప్రభుత్వం చిత్తశుద్ధితో పాఠశాలలను నిర్వహిస్తుందన్నారు. కార్పోరేట్‌స్థాయికి దీటుగా విద్య అందుతుందని అంగన్వాడిలో పిల్లలకు పౌష్టిక ఆహారాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు. వారు ఆరోగ్యంగా ఉండడానికి పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. దీని వలన వారి ఆరోగ్యం ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉంటుందని అన్నారు. వేసవి కాలంలో పిల్లలను బయటకు వెళ్లనీయకుండా తల్లిదండ్రులు జాగ్రత్తగా చూసుకోవాలని తెలిపారు. ఎండతీవ్రత ఎక్కువ ఉన్నందున పిల్లలను చాలా జాగ్రత్తగా చూసుకోవాలని అనారోగ్య సమస్యలు వస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. ప్రభుత్వం అంగన్వాడీల ద్వారా కల్పిస్తున్న అవకాశాన్ని పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం పిల్లల ఆటవస్తువులను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్‌వైజర్ పద్మావతి, అంగన్వాడి టీచర్లు శిరీష, రజిత, సరిత, పిల్లల తల్లిదండ్రులు, పిల్లలు పాల్గొన్నారు.



# విద్యార్థులను అభినందించిన

# ఓయాసిస్ కళాశాల అధినేత

## డా.జెఎస్.పరంజ్యోతి

ప్రభాతవార్త- పోచమ్మమైదాన్: వరంగల్ మహానగరంలోని 13వ డివిజన్ దేశాయిపేటలో గల ఒయాసిస్ కళాశాల విద్యార్థులు ప్రభంజనాన్ని సృష్టించారు. కళాశాలలో 13 మందికి గాను ఎడుగురు విద్యార్థులు జెఈఈ మెయిల్స్‌లో ఉత్తీర్ణత సాధించారు. ముందస్తు పరీక్ష రాయడానికి అర్హత సాధించడంతో పాటు ఒయాసిస్ విద్యాసంస్థల చైర్మన్.జెఎస్ పరంజ్యోతి విద్యార్థులను శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల ఆలోచన ఆసక్తి అభిప్రాయాల మేరకు వారికి నచ్చిన కోర్సులను నేర్పించేందుకు కృషి చేయాలని తల్లిదండ్రులకు సూచించారు. కళాశాల స్థాపించిన మొదటి సంవత్సరంలోనే ఇంతటి చక్కటి ప్రతిభ కనబరచడం పట్ల విద్యార్థులను ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సతీష్ కుమార్‌ను కలిసిన ముస్లిం సోదరులు

ఎల్కతుర్తి ప్రభాతవార్త ఏప్రిల్ 29:

మండలములోని దామెర గ్రామానికి చెందిన ముస్లిం సోదరులు కోఆప్షన్ సభ్యులు ఎండి కమ్రుద్దీన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సతీష్ కుమార్ ను మర్యాద పూర్వకంగా కలిసి దర్గాలకు సంబంధించిన కొంత బడ్జెట్ కేటాయించాలని కోరినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఆయన మాట్లాడుతూ కబ్రస్తాన్ ప్రహరీగోడ బోర్ వెల్ ఈద్గా ఇమాం మౌసంన్ వేతనం, గురించి ఎమ్మెల్యే సతీష్ కుమార్‌కు సమస్యల గురించి విన్నవించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు సాతూరు చంద్రమౌళి, మాజీ సర్పంచ్ గుండా ప్రతాపరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు వేముల వెంకన్న, ఫైండ్ల తిరుపతిరుపతిరెడ్డి, ఉసిల్ల రాజేశ్వర రావు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.



# హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్

### టిజివో ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ ఎన్నమనేని జగన్ మోహన్ రావు




**వరంగల్ ప్రభాతవార్త ఎప్రిల్ 29:**
పశు సంపదతోనే రాష్ట్రం దేశం అభివృద్ధి చెందుతుందని హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ అన్నారు. ప్రపంచ పశువైద్య దినోత్సవం సందర్భంగా నగరంలోని డిప్లొమా ఇంజనీర్స్ అసోసియేషన్ భవన్‌లో ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి 102 మంది పశు వైద్యాధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావశానికి ముఖ్య అతిధిగా హన్నకొండ జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్, విశిష్ట అతిధిగా టిజివో వరంగల్ ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ ఎన్నమనేని జగన్ మోహన్ రావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనుషులలో వైద్య అరోగ్య శాఖలో శాస్త్రీయ పరంగా అభివృద్ధి చెందినట్టు పశువులలో కూడా అభివృద్ధి పథంలో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. పశు వైద్యాధికారులు సంయుక్తంగా ఉద్యోగరీత్యా చేయవలసిన బాధ్యతలు గుర్తుచేసుకునే అవకాశం ఉంటుందని, రాబోయే తరాలలో మరికొన్ని వసతులు పశువుల వైద్యం కోసం ప్రవేశపెట్టి అబివృద్ధి పథంలో ముందుకు నడిచే అవకాశం ఉంటుందని తెలిపారు. అబివృద్ధి కోసం ఇతర దేశాలలో ఇతర రాష్ట్రాలలో శాస్త్రీయ పరంగా అభికృద్ధి చెందినట్లు మన రాష్ట్రంలో కూడా అభివృద్ధి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా నుండి డా.బాలకృష్ణ, హనుమకొండ నుండి డా.కె.వి.నారుయణ, భూపాలపల్లి నుండి డా.రంగా రావు, ములుగు జిల్లా నుండి డా.విజయభాస్కర్, జనగామ నుండి డా.మనోహర్ లతో పాటు వరంగల్ జిల్లా అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, డా.రాము, డా.బాలోజి, శ్రీనివాస్, రవి కుమార్, భిక్షపతి, బాలకృష్ణ, బి.ఎన్.రెడ్డి, సారంగపాణి, డాక్టర్ ప్రవీణ్ కుమార్, రిటైర్డ్ జే.డీలు చంద్రమౌళి, విక్రమ్ కుమార్, దేవేందర్, మల్లయ్య, వెంకటేశ్వర్లు, డాక్టర్ ప్రవీణ్ కుమార్, డాక్టర్ రాజేష్, వినయ్, నరేష్, అశోక్, భగీరధి, మాలతి, ఊర్మిళ, నవత, శ్రీలక్ష్మి నాగమణి, రూన్ని, మాలవిక, అర్చన క్రాంతి, దీపిక, వింధ్య తదితరులు పాల్గొన్నారు.




### బి.ఎస్.పి వర్ధన్నపేట నియోజకవర్గం అధ్యక్షులు చాతల్ల వేణుగోపాల్



**హసన్‌పర్తి ప్రభాతవార్త ఎప్రిల్ 29:**
తెలంగాణ భరోసా సభను విజయవంతం చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ గోడ ప్రతులను హసన్‌పర్తి కేంద్రంలోని డా.బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం దగ్గర మండల అధ్యక్షులు,మెరుగు కృష్ణ గౌడ్ అధ్యక్షతన విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా చాతల్ల వేణుగోపాల్ పాల్గొని మాట్లాడుతూ వచ్చేనెల ఏడవ తారీఖు నాడు హైదరాబాద్ సరూర్ నగర్ మైదానంలో బహుజన్ సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వర్యులు, బెహన్‌జి కుమారి మాయావతి ముఖ్య అతిథిగా పాల్గొనే తెలంగాణ భరోసా భారీ బహిరంగ సభను విజయవంతం చేయుటకు గోడ ప్రతులను విడుదల చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కెసిఆర్ బి.ఎస్.పి జాతీయ అధ్యక్షులు బెహన్‌జి కుమారి మాయవతిని కలిసి మద్దతు పొందాడని అన్నారు. డా.బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పినట్లుగా చిన్న రాష్ట్రాలు ఏర్పాటుతో అభివృద్ధి సాధ్యమని నమ్మి బి.ఎస్.పి కి చెందిన 36 మంది పార్లమెంట్ సభ్యులతో తెలంగాణ ఏర్పాటుకు సహకరించిన ఘనత మాయావతికి తక్కిందన్నిరు. 1200 మంది విద్యార్థుల బిలిదానాలతో ఏర్పడిన తెలంగాణ దొరల గడీలలో బందీగా ఉన్న తెలంగాణను విముక్తి చేసి బహుజన తెలంగాణ కోసం తెలంగాణ ప్రజలకు భరోసా సభను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బి.ఎస్.పి నాయకులు, సౌరవ్ నితిన్, దాట్ల శ్రీకాంత్, ఇల్లందుల నరేష్, పంగ వినోద్ కుమార్, శ్రీకాంత్, అటో యూనియన్ నాయకులు బిగుల్ల రావీందర్, జన్ను రాజు, బొట్టు రమేష్, జన్ను రమేష్, వేల్పుల స్వామి, రేణిగుంట్ల సుమన్ పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి నిరుపేదలకు వరం

### 52 మంది లబ్ధిదారులకు చెక్కుల పంపిణి

### క్యాంపు కార్యాలయంలో కార్పొరేటర్లతో క్షేత్ర స్థాయి సమావేశం

### తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**



నిరుపేదలకు సిఎంఆర్ఎఫ్ వరంగా మారిందని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గానికి చెందిన సుమారు 52 చెక్కులను సీఎం సహాయనిధి ద్వారా ఎమ్మెల్యే నరేందర్ శనివారం శివనగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైద్మం చేయించుకోలేని నిరుపేదలకు భారం కావద్దని తెలంగాణ ప్రభుత్వం నుండి లేబర్ ఆఫ్ క్రెడిట్ అలాగే వైద్యం చేయించుకున్న వారికి సీఎం సహాయనిధి ద్వారా సహాయం చేయడం జరుగుతుందన్నారు. పేదలకు వైద్యంలో ఎలాంటి ఇబ్బందులు కలగకూడదనే సదుద్దేశంతో వరంగల్ నడిబొడ్డును 1100 కోట్లతో 24 అంతస్తులతో సకల సదుపాయాలతో మల్టీ సూపర్ స్పెషాలిటి ఆసుపత్రి నిర్మిస్తున్నారని అతి త్వరలో ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్ మంత్రి కేటిఆర్ మార్గ నిర్దేశంలో బ్రహ్మాండమైన అభివృద్ధి చేసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. అంతే కాకుండా అత్యవసర



సమయాల్లో వైద్యం కోసం లేబర్ ఆఫ్ క్రెడిట్ సిఎం సహాయనిధిని ఉపయోగించుకోవాలని ప్రజలకు సూచించారు. అనంతరం తూర్పు నియోజకవర్గంలోని కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులతో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ సమావేశం నిర్వహించారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో పూర్తయినా, పూర్తికావస్తున్న చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, పార్టీ భలోపేతం, లీడర్ కార్యకర్తల మధ్య సమన్వయం, ప్రభుత్వ పథకాలు, డివిజన్ల వారిగా నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిపై ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఏఎస్ఎం కళాశాల వద్ద ఉన్న నూతన క్యాంపు కార్యాలయంలో కార్పొరేటర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డివిజన్ల వారిగా కార్పొరేటర్లను అభివృద్ధి పనులు పూర్తి అయినవి కావాల్సిన వాటి గురించి అడిగి తెలుసుకున్నారు. పార్టీ భలోపేతానికి చేపట్టాల్సిన చర్యలు, కార్యకర్తల సమన్వయం అభివృద్ధి పనులు ప్రజలకు వివరించాల్సిన తీరుపై కార్పొరేటర్లతో ఎమ్మెల్యే కూలంకశంగా చర్చించి దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు డివిజన్ అధ్యక్షులు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### బల్దియా ఆత్మీయ ఉద్యోగ విరమణ సన్మానోత్సవం

### పాల్గొన్న నగర మేయర్ ఎమ్మెల్సీ అధికారులు

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**
గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌లో సిబ్బంది అయిన ఏర్పాలు ధర్మరాజు శానిటరీ జవాన్ యూనియన్ నాయకులు, అటెండర్ అనసూయ పదవి విరమణ ఆత్మీయ సన్మానోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నగర మేరయర్ గుండు సుధారాణి ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, డిప్యూటి మేయర్ రిజ్వానా షమీం మసూద్ హాజరై పదవి విరమన ఉద్యోగులను మెమొంటోలు బహూకరించి పుష్పగుచ్చాలు అందించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ సహజమని ధర్మరాజు జవాన్గా కాకుండా ఉద్యోగ నిర్వాహణలో ఎంతో కష్టపడ్డారని ఎటువంటి అవినీతికి తావు లేకుండా ప్రజలకు సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేశారని ఉద్యోగ భాద్యతలో పదోన్నతులు వచ్చిన వాటిని లెక్కచేయకుండా కార్మికులు కోసమే తన జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత వ్యక్తి అని అంతేకాకుండా ఆయన చిన్న నిరుపేద కుటుంబం నుండి వచ్చి విధి నిర్వాహణలో ఎంతో బాధ్యతగా కార్మికుల హక్కుల కోసం అహర్నిషలు శ్రమించిన గొప్ప నాయకుడని వారు కొనియాడారు. అనంతరం ధర్మరాజు మాట్లాడుతూ నాకు జన్మనిచ్చిన తల్లిదండ్రులు ఎంతో గొప్పవారో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య నాకు గురువు దైవంతో సమానమని, మా పేదకుటుంబానికి ఎంతో అండగా నిలిచిన మార్గదర్శకుడిగా ఉద్యోగ భద్రతను అప్పగించిన ఎమ్మెల్సీన సారన్నకు నగర మేయర్ గుండు సుధారాణి, జెఎసి నాయకులకు, కార్మికులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడీషనర్ కమీషనర్ అనిసూర్ రషీద్, డిప్యూటీ కమీషనర్లు శ్రీనివాస్‌రెడ్డి, గోదుముల రాజు, సిఎంహెచ్‌వో రాజేష్, జెఎసీ నాయకులు గౌరీ శంకర్, కార్పొరేటర్లు బస్వరాజు శిరీష్, శ్రీమాన్, మాజీ కార్పొరేటర్ ఎలుగం శ్రీనివాస్, బల్దియా అధికారులు, యూనియన్ నాయకులు రమణయ్య, బల్దియా సిబ్బంది పాల్గొని ధర్మరాజును ఆత్మీయంగా శాలువాలతో ఘనంగా సత్కరించారు.



# మాల్స్ మాఫీయాపై కేసులు నమోదు చేయాలి

### చేనేత వస్త్రాల పేరుతో భారీ మోసాలు

### జాళిశాఖ తనిఖీల్లో బయట పడ్డ నిజాలు

### కాసం వస్త్రాలాయాల్లో సిబిఐ విచారణ చేపట్టాలి

### వరంగల్ తూర్పు బీజేపీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు



**వరంగల్ ప్రభాతవార్త ఎప్రిల్ 29:**
జాళిశాఖ జిల్లా అధికారి ఏడి తనికీల్లో బయట పడ్డ కాసం వస్త్ర సముదాయాలపై సిబిఐ విచారణ చేపట్టాలని వరంగల్ తూర్పు బీజేపీ కంటె స్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు డిమాండ్ చేశారు. శనివారం జౌళీ శాఖ జిల్లా అధికారికి వరంగల్ తూర్పు బీజేపీ శ్రేణులతో కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం కుసుమ సతీష్ మాట్లాడుతూ తరనికీల్లో వ్యాపార వానిజ్య వర్గాలు మోసపూరిత వస్త్రాలను మరమగ్గాలపై చేసిన వస్త్రాలను చేనేత వస్త్రాలుగా లేబుల్స్ స్టిక్కర్లు అతికించి విక్రయిస్తున్నారని అన్నారు. దీనితో చేనేత కార్మికులు వరోపక్క చేనేతను ఆదరించే వారిని మోసం చేస్తున్న మాల్స్‌ను మాఫియా యాజమాన్యాలపై తనికీలు చేసిన అధికారులు నిజాలను బయట పెట్టి చేనేత కుటుంబాలకు అన్యాయం జరగకుండా చట్టరీత్య చర్యలు తీసుకోవాలని కోరారు. ఉమ్మడి జిల్లాలోని కాసం అనుభంద వస్త్ర వ్యాపార సంస్థల మోసాలపై సిబిఐ వాచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. చేనేత వస్త్రాలు అంటూ మిల్లు వస్త్రాలపై నేసిన చీరలను సినీ తారలతో మితిమీరిన ప్రచారం కొనసాగిస్తూ అనేక ఆఫర్లతో మహిళలను ప్రజలను మోసగిస్తూ ప్రజాదనాన్ని లూటీ చేస్తున్న కాసం వెడ్డింగ్‌మాల్ ఉదంతంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. కాసం వెడ్డింగ్‌మాల్ రాష్ట్ర స్థాయిలో ఉన్న అనేక సంస్థలను నెలకొల్పడం సినీతారలతో ప్రచారం చేయించడం పేపర్ టివి, హోర్డింగ్ కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడం ఎలా సాధ్యమవుతుందో ప్రజలు అర్ధం చేసుకోవాలన్నారు. ప్రజా ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర హైకోర్టు సప్రీంకోర్టు కాసం కాసం వెడ్డింగ్ మాల్ అంగీకరించిన ఆర్థిక నేర నిరూపణను సమోటగా తీసుకుని వెంటనే సిబిఐ దర్యాప్తుకు అదేశించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొండేటి శ్రీధర్, వన్నాల వెంకటరమణ, గంట రవికుమార్, బాకం హరిశంకర్, ఎరుకల రఘునారెడ్డి, అదెపు వెంకటేశ్వర్లు, మాచర్ల చిన్నారావు, ఒంటెల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# జనగామ వార్త

# మూడవ రోజూ ఘనంగా విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాలు

**జనగామ టౌన్, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :** జనగామలోని వైశ్యభవన్ ప్రాంగణంలో నూతనంగా నిర్మించుకున్న శ్రీ వాసవికన్యకా పరమేశ్వరి నగరేశ్వర, శ్రీసీతారామ చంద్రస్వామి ప్రతిష్ఠా మహోత్సవం సందర్భంగా మూడవ రోజు గణపతి పూజ, స్వస్తివాచనం, పంచగవ్య ప్రాశన, రక్షాబంధనము, ఋత్విగ్వరణము, మృత్సంగ్రహనము, అంకురారోపనము, ఆర్నమథనం, అగ్ని ప్రతిష్ఠ, ద్వార తోరణ ధ్వజకుంభ స్థాపనలు, చతుషష్ఠ్యుపచారములు, వేదేతి హాస పురాణ పారాయణములు, మూల మంత్ర హవనములు, జలాది వాసము, ఆధివాస హోమంలు వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంను శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి సేవా సమితి చారిటబుల్‌ట్రస్టు ఆధ్వర్యంలో జనగామ ప్రముఖ సిద్ధాంతి శ్రీమాన్ సంపత్కుమార కృష్ణమాచార్య, జనగామప్రముఖ వేదపురోహితులు శ్రీమాన్ అప్పయ్యశాస్త్రీ, జనగామలోని వేదపండితులు, పురోహితుల మంత్రోచ్ఛరణల మధ్య జనగామలోని వైశ్యకుటుంబాలు పాల్గొని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా ట్రస్టు బాధ్యులు మాట్లాడుతూ ఆదివారం కన్యకాపరమేశ్వరి జయంతిని పురస్కరించుకుని 101 గోత్ర నామాలతో ఏర్పాటుచేసిన గుండాలతో 404జంటలతో కన్యకా పరమేశ్వరి యజ్ఞం నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో వైశ్య కుటుంబాలు పెద్దఎత్తు పాల్గొని యజ్ఞంను దిగ్విజయం చేయాలని కోరారు. కార్యక్రమంలో ట్రస్టు అధ్యక్షులు పజ్జూరి గోపయ్య, కార్యదర్శి బుద్ద రమేష్, కోశాధికారి రామినిరాజేశ్వర్‌లతోపాటు జైన రమేష్, పుల్లూరి శ్రీనివాస్, తడకమల్ల నరసింహారావు, బిజ్జాల నవీన్, యంసాని శ్రీనివాస్, కొకల మల్లేశం, జనగామలోని పురప్రముఖులు పాల్గొన్నారు.



హించడం జరిగింది.

# రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు కృషిచేస్తా

**- నిడిగొండ పాక్స్‌చైర్మన్ గంగిడి నరసింహారెడ్డి**



**రఘునాథపల్లి, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :** రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు తనవంతు బాధ్యతగా కృషి చేస్తానని నిడిగొండ పీఏసీఎస్ చైర్మన్ గంగిడి నరసింహారెడ్డి అన్నారు. ప్రతీ ఆరునెలలకు ఒకసారి నిర్వహించాల్సిన జనరల్‌బాడీ సమావేశం కరోనా కారణంగా గత రెండుసంవత్సరాలుగా ఆగిపోయిందని, శనివారం నిడిగొండలో జనరల్ బాడీ సమావేశం వెంకటేశ్వర గార్డెన్‌లో చైర్మన్ నరసింహారెడ్డి అధ్యక్షతన నిర్వహించగా పాలకవర్గం సభ్యులు, రైతులు పాల్గొన్నారు. ఈసందర్భంగా పాలకవర్గం ఎదుట రైతులు ధాన్యం కొనుగోలు సమయంలో ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. అదేవిధంగా నిడిగొండ పీఏసీఎస్‌కు అనుబంధంగా ఉన్న ఎస్‌బీఐ బ్యాంచ్ జనగామ అధికారులు రైతులు సకాలంలో బకాయిపడ్డ సొమ్ము చెల్లించినా కూడా రుణాలు ఇవ్వకుండా మొండికేస్తు అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారని రైతులు మండిపడ్డారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు అధిగమించేందుకు అధికారులతో మాట్లాడి వాటిపరిష్కారానికి తోడ్పాటు అందిస్తామని నరసింహారెడ్డి రైతులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నిడిగొండ పాక్స్ వైస్‌చైర్మన్ బొక్క రామచంద్రయ్య, సర్పంచ్ బిర్రు లక్ష్మీ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మల్లారాజు, కోఆప్షన్ సభ్యుడు మహ్మద్ షబ్బీర్, పీఏసీఎస్ డైరెక్టర్లు లింగాల జోగారెడ్డి, గొట్టం కరుణాకర్‌రెడినడ, ఉడుముల వాణి, కేతావత్ తుకారాం, అనుముల రామచంద్రయ్య, యామంకి మనోహర్, దైద దానయ్య, గుమ్మడి భాస్కర్‌రెడ్డి, సీఈవో పెద్దగోని రాజ్‌కుమార్, రైతులు పాల్గొన్నారు.

# దివ్యాంగుడి కుటుంబానికి పరామర్శ



**పాలకుర్తి, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :** మండలంలోని శాతాపురం గ్రామానికి చెందిన దివ్యాంగుడు భీరెల్లి నర్సయ్య భార్య అనూష శనివారం అకాల మరణం చెందడంతో నియోజకవర్గ దయన్న దివ్యాంగుల సేవాసమితి ఆద్వర్యంలో ఆమె మృతదేహంపై పూలమాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ దివ్యాంగుడైన నర్సయ్య కుటుంబానికి అండగా ఉంటామని ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని చెప్పారు. పరామర్శించిన వారిలో సంఘం నియోజకవర్గ వర్కింగ్‌ప్రెసిడెంట్ రావుల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి మంద ఎల్లయ్య, జిల్లా నాయకుడు దిండిగాల వెంకన్న, మండల శాఖ అధ్యక్షుడు మదినకుంట్ల స్వామి, ఉపాధ్యక్షుడు గుమ్మడిరాజు మధు, శివరాత్రి వెంకటేష్, సంతు పాల్గొన్నారు.

# ఇండ్లుకూలిపోయిన బాధితులకు నాగపురి కిరన్‌గౌడ్ ఆర్థికసాయం



**బచ్చన్నపేట, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :** అకాలవర్షానికి ఇళ్లకూలిపోయిన జక్కుల లింగంకు బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్‌కుమార్ ఆర్థికసాయం అందించారు. మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామానికిచెందిన నిరుపేద జక్కుల లింగం, ఆవుసర్ల రాజయ్యల ఇండ్లు ఇటీవల కురిసిన అకాల వర్షానికి పూర్తిగా కూలిపోయాయి. స్థానిక పార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్‌కుమార్ వారి గ్రామానికి వెళ్లి ఇల్లుపరిస్థితి చూసి చలించిపోయి బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఒక్కొక్కరికి రూ.5వేలు చొప్పున ఆర్థికసాయం అందచేశారు. భవిష్యత్‌లో కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు గొల్లపల్లి మల్లేశ్, మాజీ సర్పంచ్ ఆంజనేయులు, పాండవుల మల్లేశ్, మెరుగు వీరేశం, గొల్లపల్లి రాజు, తిరుపతి, రాజయ్య, జల్లి మల్లయ్య, తేనేటి మల్లారెడ్డి, ఉదయ్, ప్రవీణ్, బాబు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ పిల్లలకు సర్టిఫికెట్ల అందచేత



**పాలకుర్తి, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :** మండలంలోని ఈరవెన్ను, గూడూరు, కోతులబాద, శాతాపురం, పాలకుర్తి, నారాబోయిన గూడెం,కొండాపురం అంగన్‌వాడీ సెంటర్లలో శనివారం నిర్వహించిన ఈసీసీ డే సెలబ్రేషన్‌లో ఐదుసంవత్సరాల వరకు అంగన్‌వాడీ సెంటర్లలోప్రీ స్కూల్‌ను అబ్యసించిన అనంతరం ప్రైమరీ స్కూల్‌లో చేర్పించడానికి పిల్లలకు ప్రీ స్కూల్ సర్టిఫికెట్లను అందచేశారు. ఈకార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు ముస్కు నిర్మల, చంద్రబాబు,కొంరయ్య, యాదమ్మ, సుశీల మేడిద రజిత, సమ్మయ్య, భాగ్యమ్మ, ఆయా గ్రామాల ఎంపీటీసీలు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు బి.మల్లీశ్వరి, తహేరాబేగం, అంగన్‌వాడీ టీచర్లు అరుణ, స్వరూపరాణి, నిర్మల, గీతరాణి, యాకలక్ష్మీ, సుజాత, రాజేశ్వరి కమిటీ సభ్యులు, పాల్గొన్నారు.

**- కొడకండ్లలో..:**

మండలంలోని నర్సింగపురం గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రంలోని ప్రీ స్కూల్ గ్రాడ్యుయేషన్ వేడుకలు ఘనంగా జరిగాయి. శనివారంజరిగిన వేడుకలకు ముఖ్య అతిథిగా సర్పంచ్ దండెంపల్లి శ్రీలత సోమయ్య వార్డుసభ్యులు దేశగాని సతీష్ హాజరయ్యారు. ఐసీడీఎస్ జనగామ జిల్లా ప్రాజెక్టు ఆధ్వర్యంలో బాల్యసంరక్షణ, విద్యలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా సర్పంచ్, వార్డుసభ్యులు బాలింతలకు గుడ్లు, పాలప్యాకెట్లు, బాలామృతంతో చేసిన లడ్డూలు పంపినీ చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్స్ పద్మ, నిర్మల ఆయాలు ఉపేంద్ర, యాదమ్మ పాల్గొన్నారు.

**- చిల్పూర్‌లో..:**

చిల్పూర్ మండలం శ్రీపతిపల్లి గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రంలో ప్రీ స్కూల్‌డే ప్రోగ్రాం చేశారు. ప్రభుత్వం చేపడుతున్నటువంటి కార్యక్రమాలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ కేశిరెడ్డి ప్రత్యూషారెడ్డి అన్నారు. పిల్లలకుజరిగే సమగ్ర నివాసం తల్లిదండ్రులకు వివరించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు తల్లిదండ్రులు, పిల్లలు పాల్గొన్నారు.

# చిన్నపిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**-సర్పంచ్ టి.సురేష్‌కుమార్**



**స్టేషన్‌ఘన్‌పూర్, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :** మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో సీడీపీవో ఫ్లోరెన్స్ అధ్యక్షతన గ్రామపంచాయతీ పరిధిలోని అంగన్‌వాడీ ప్రీస్కూల్ కేంద్రాలలో అభివృద్ధి పరిశీలన పుస్తకము పంపిణీ స్కూల్‌డే సెలబ్రేషన్ నిర్వహించారు. శనివారం జరిగిన ఈకార్యక్రమంలో పిల్లలకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ టి.సురేష్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పిల్లలపై తల్లిదండ్రులు, అంగన్‌వాడీ టీచర్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. పిల్లల మెదడు అభివృద్ధి బాగా జరగాలంటే ప్రీ స్కూల్ దశలోనే వివిధ కార్యక్రమాలతో కూడిన కరికులం తగిన ప్రేరణ పూరిత స్నేహపూరిత వాతావరణం నెలకొల్పాలని తల్లిదండ్రులకు సూచించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ సంధ్యారాణి, ఈవో సత్యనారాయణ, వార్డుసభ్యులు గోనెల రేణుక, చట్ల మంగ, అంగన్‌వాడీ టీచర్లు ధనలక్ష్మీ, సువర్ణ, లిఖిత, రాణి, సుధా, రమ, సునీత, ప్రభ, లలిత, రాణి, స్వరూప,మాధవి, సరోజ ఆయాలు,తల్లిదండ్రులు, పిల్లలు పాల్గొన్నారు.

# ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ తరగుతులు సద్వినియోగం చేసుకోవాలి



**బచ్చన్నపేట, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :** ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు సద్వినియోగం చేసుకోవాలని టీఎస్ యుటీఎఫ్ మండల అధ్యక్షుడు మాడిశెట్టికృష్ణమూర్తి అన్నారు. విద్యార్థులు ఆంగ్ల భాషను నేర్చుకోవడానికి టీఎస్ యుటీఎఫ్, పూలే అధ్యయన వేదిక ఆధ్వర్యంలో మే 1 నుంచి 7వ తేదీ వరకు బచ్చన్నపేట మోడల్ స్కూల్‌లో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. మండల పరిసరాల ప్రాంత విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పి.చంద్రశేఖర్‌రావు, జి.కనకయ్య, ఎం.వెంకటేశ్, బి.శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలి

**-ఎస్ఐ శ్రావణ్‌కుమార్**

**స్టేషన్‌ఘన్‌పూర్, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :**

స్థానిక పోలీసు స్టేషన్‌లో ఎస్ఐ శ్రావణ్‌కుమార్ సైబర్‌నేరాలపట్ల ప్రజలకు శనివారం కౌన్సిలింగ్ నిర్వహించారు. సైబర్ నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత ఫోన్‌కాల్స్ వస్తే లిఫ్ట్ చేయవద్దని తెలిపారు. బ్యాంక్ అకౌంట్ నెంబర్, ఓటీపీ నెంబర్ అపరిచిత కాల్‌చేసేవారికి చెప్పకూడదన్నారు. అపరిచిత ఆల్ ద్వారా అకౌంట్‌లో డబ్బులు మాయమైతే వెంటనే 1930నంబర్‌కు కాల్ చేయాలని 100కు కూడా కాల్‌చేసి సమాచారం అందించాలని చెప్పారు. అదేవిధంగా రోడ్డుప్రమాదాల నేపథ్యంలో మద్యం తాగి రోడ్లపై వాహనాలు నడపరాదని, అతివేగం ప్రమాదకరమన్నారు. వాహనదారులు వాహనానికి సంబంధించిన అలాగే డ్రైవింగ్ లైసెన్స్, భీమా పత్రాలు తప్పక కలిగి ఉండాలని తెలిపారు. సెల్ ఫోన్లు పోతే వెంటనే పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తే సీఈఐఆర్ యాప్ 24గంటల్లో పోయిన సెల్‌ఫోన్‌ను వెంటనే వెతికి పట్టవచ్చని ఈ యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్ఐ ఖలీల్‌బేగ్, రవీందర్, హెడ్‌కానిస్టేబుల్ ఖాజా, కానిస్టేబుల్ శ్రీనివాస్ పాల్గొన్నారు.






## సత్రం కాలనీ అంగన్‌వాడీలో గ్రాడ్యుయేషన్ డే



**జనగామ టౌన్, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :**

అంగన్‌వాడీ ప్రీ స్కూల్ పిల్లలకు పట్టభద్రుల దినోత్సవంను శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐదుసంవత్సరాల లోపు పిల్లలకు అంగన్‌వాడీ కేంద్రంలో ఎల్‌కేజీ, యుకేజీ పూర్తి చేసుకున్న పిల్లలకు ప్రీస్కూల్ సర్టిఫికెట్లను అందించారు. దీంతోపాటుగా పిల్లల అభివృద్ధి నైపుణ్యాన్ని గుర్తించి వారి అభివృద్ధి నైపుణ్యానికి తగినట్లుగా స్టార్స్‌ను గుర్తించి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సత్రం కాలనీ కౌన్సిలర్ జూకంటి లక్ష్మి శ్రీశైలం, సూపర్‌వైజర్ పూర్ణిమ పాల్గొని పిల్లల తల్లిదండ్రులతో ప్రైవేటు స్కూల్‌కు ధీటుగా అంగన్‌వాడీ కేంద్రంలో ఆటపాటలతోపాటుగా ఆంగ్లంలో విద్యాబోధన అందించడం జరుగుతుందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో టీచర్లు వేముల స్వర్ణలత, కె.విజయ, వి.అంజు, రజిత, ఆయాలు ప్రమీల, లక్ష్మి, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## దుర్గాదేవికి ప్రత్యేకపూజలు చేసిన జడ్పీటీసీ గుడివంశీధర్‌రెడ్డి



**లింగాలఘణపురం, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :**

లింగాలఘణపురం మండలం జీడికల్ గ్రామంలో దుర్గమ్మ పండుగ సందర్భంగా స్థానిక నాయకుల ఆహ్వానం మేరకు విచ్చేసిన భారాస రాష్ట్ర యువనాయకులు జడ్పీటీసీ గుడివంశీధర్‌రెడ్డి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా ఆయనతోపాటుగా నియోజకవర్గ వర్క్స్ కమిటీ చైర్మన్ బొల్లంపల్లి నాగేందర్, మండల అధ్యక్షులు శ్రీనివాస్, దిశ కమిటీ సభ్యులు భాగ్యలక్ష్మి, వైస్ ఎంపీపీ కొండబోయిన కిరణ్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు దూసరి గణపతి, మార్కెట్ డైరెక్టర్‌లు ఋషిగంపల ఆంజనేయులు, సెవెల్లి మధు, తీగల శ్రీనివాస్, ఉప్పల మధు తదితరులు పాల్గొన్నారు.

## సోమన్న ఆలయంలో ఆడిట్ డిపార్ట్‌మెంట్ డైరెక్టర్ ప్రత్యేకపూజలు



**పాలకుర్తి, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :**

మండలకేంద్రంలోని స్వయంభు శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో స్టేట్ ఆడిట్ డిపార్ట్మెంట్ డైరెక్టర్ ఎం.వెంకటేశ్వరరావు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలకుర్తి సోమన్నను దర్శించుకోవడం ఆనందంగా ఉందని ఆయన అన్నారు. ఆయన వెంట ఉమ్మడి వరంగల్ జిల్లా అధికారులు ఆర్‌డిడి జోన్ రేవతి, ఆర్డీడీ మల్టీజోన్ రాము, డీఈవో జనగామ స్టేట్ ఆడ్ డిపార్ట్‌మెంట్ ఎన్.నిశాంతి, ఆలయ ఈవో బి.లక్ష్మీప్రసన్న, ఆలయ పూజారులు, అర్చకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

**బచ్చన్నపేట, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :**

జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు ఉద్యోగ భద్రత కల్పించాలని జాతీయ మానవ హక్కుల కమిటీ అధ్యక్షుడు మినలాపురం జలంధర్, వర్కింగ్ ప్రెసిడెంట్ జంగిటి నరేష్ అన్నారు. శనివారం జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన సమ్మెకు జాతీయ మానవహక్కుల కమిటీ అధ్యక్షుడు జలంధర్, వర్కింగ్ ప్రెసిడెంట్ నరేష్ మద్దతు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగేళ్లుగా పనిచేస్తున్న జూనియర్ పంచాయతీకార్యదర్శులకు సీఎం అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామ మేరకు రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రశాంత్‌చారి, రాధాకృష్ణ, కిరణ్‌కుమార్, సతీష్‌రెడ్డి, కరుణాకర్, రాజశేఖర్, ప్రశాంత్, రేవతి, కవిత, రుబీనా, నరేష్, మధు, రమేష్, ఉపేందర్, వెంకటేశ్, శ్రీనివాసచారి, భరత్, భానుచందర్ పాల్గొన్నారు.

## కొన్నెలో పురాతన రాగికడియం



**బచ్చన్నపేట, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :**

కొన్నెలో పురాతన రాగి కడియం లభించిందని పురావస్తు చరిత్ర పరిశోధకుడు రత్నాకర్‌రెడ్డి తెలిపారు. ఔత్సాహిక పురావస్తు చరిత్ర పరిశోధకుడు దశాబ్ధకాలంగా జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం కొన్నెగ్రామంలోని గజగిరిగుట్టను పరిశోధిస్తు వస్తున్నారు. శనివారం ఒక పురాత రాగికడియంను సేకరించారు. బచ్చన్నపేట మండలం కొన్నె గ్రామంలో గజగిరి గుట్టకింద పాటిగడ్డపై సుమారుగా ఐదు అడుగుల లోతులో రాగితో తయారుచేసిన ఆభరణం లభించింది. వేల ఏళ్ళుగా మట్టిపొరల్లో ఉండడంవల్ల రాగి కడియంపై ఆకుపచ్చ రంగుపూత ఏర్పడింది. ఈ ఆభరణం 22సెంటీమీటర్లు అనగా 9ఇంచుల పొడవు ఉంది. 66గ్రాముల 850మిల్లీగ్రాముల బరువు ఉంది, చుట్టుకొలత 1.5సెంటీమీటర్లు ఉందని, పురావస్తు శాఖ అధికారులు తవ్వకాలు జరిపితే విలువైన చారిత్రక ఆధారాలు లభిస్తాయని పరిశోధకుడు తెలియచేశారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రంను పరిశీలించిన సర్పంచ్



**కొడకండ్ల, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :**

మండలంలోని నర్సింగపురంగ్రామంలో బీజేపీ నాయుకలు కొనుగోలు కేంద్రానికి వచ్చిరైతులకు మాయమాటలు చెప్పి కేంద్ర ప్రభుత్వం నుంచి మజ్జిగ ప్యాకెట్లకోసం 50రూపాయలు ఇస్తుందని ఇక్కడ ఏ రైతులకు వసతులు లేవని మాట్లాడారని స్పందించిన స్థానిక సర్పంచ్ శ్రీలత సోమయ్య, మండల యూత్ అధ్యక్షుడు సతీష్‌గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటయ్యాక ధాన్యం కొనుగోలు సెంటర్‌ను ప్రారంభించిన సీఎం కేసీఆర్ నాయకత్వంలో రైతులు సంతోషంగా ఉన్నారన్నారు. అన్ని వసతులు ఏర్పాటు చేశారని, వాతావరణం కారణంగా కొంత ఇబ్బంది అయినప్పటికీ కేంద్రాలనుంచి రెండులారీల ధాన్యం మిల్లులకు పంపించడం జరిగిందన్నారు. ప్రభుత్వం చివరి గింజవరకు కొనుగోలు చేస్తుందని రైతులు ఎవరూ అధైర్యపడవద్దని తెలిపారు. బీజేపీ చిల్లర రాకీయాలు మానుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, రైతు కోఆర్డినటర్ కప్పల లింగయ్య, రైతులు పాల్గొన్నారు.

## చంద్రయ్యపల్లిలో గ్రామంలో చట్టాలపై అవగాహన

**దుగ్గొండి, ఏప్రిల్ 29, ప్రభాతవార్త**

మండలంలోని చంద్రయ్యపల్లి గ్రామంలో చట్టాలపై అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఆర్వో సంపత్‌కుమార్ మాట్లాడుతూ పలు చట్టాలపై ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పల్లాటి భవాణి కేశవరెడ్డి, రాంమూర్తి, ఆర్ఐ ఆనందకుమార్, సూపరిడెంట్ రవికుమార్, జూనియర్ అసిస్టెంట్ రాజ్‌కుమార్, ఏపిఎం గుజ్జుల రాజ్‌కుమార్, వీఆర్ఏ రాజు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి వారి వారకళ్యాణం

**చిల్పూర్, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :**



చిల్పూర్ మండలంలోని శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామి వారి వారకళ్యాణంను శనివారం అర్చకులు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా కళ్యాణానికి గ్రామస్తులు, ప్రజలు అధికసంఖ్యలో పాల్గొని కళ్యాణం తిలకించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో బి.లక్ష్మీప్రసన్న, అభివృద్ధి కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, కమిటీ సభ్యులు, ముఖ్య అర్చకులు బి.రవీందర్ శర్మ, అర్చకులు సౌమిత్రి శ్రీరంగాచార్యులు, వంశీకృష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. స్వామివారి కళ్యాణం అనంతరం అన్నదాన కార్యక్రమంను చిన్నపెండ్యాల వాస్తవ్యులు విజయగిరి భవాని-అంకయ్య, అనుప్రియ-అజయ్ నిర్వహించారు. అదేవిధంగా యాదగిరి గుట్ట వాస్తవ్యులు కలకోట వాసవి-శ్రీకాంతచార్యులు స్వామి వారికి 170గ్రాముల యజ్ఞోపవేతం బహుకరించారు.

## ఘనంగా అభయాంజనేయస్వామి విగ్రహ ఊరేగింపు

**జఫర్‌గడ్, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :**



జఫర్‌గడ్ మండలకేంద్రంలోని వడ్డెగూడెం గ్రామంలో అభయాంజనేయ స్వామి విగ్రహ ఊరేగింపు ఎంతో భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. అభయాంజనేయస్వామి ప్రతిష్ఠను పురస్కరించుకుని మూడురోజుల కార్యక్రమంలో భాగంగా రెండోరో అభయాంజనేయస్వామికి పంచామృత అభిషేకాలు నిర్వహించారు. అదే విధంగా ఆంజనేయస్వామి గుడి ప్రాంగణంలో హోమాలను వేదపండితుల మంత్రోచ్ఛారణల అనంతరం గ్రామంలో అభయాంజనేయస్వామి విగ్రహ ఊరేగింపు, పూజామహోత్సవంలో మహిళలు, పెద్దలు పాల్గొని స్వామివారి విగ్రహానికి బిందెలతో నీళ్ల పోయాడం జరిగింది. అదేవిధంగా ఆదివారం రోజున స్వామివారి ఆలయంలో స్వామివిగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు అధికసంఖ్యలో హాజరై మహోత్సవ కార్యక్రమంలో పాల్గొనాలని కమిటీ సభ్యులు తెలిపారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# అట్టడుగు వర్గాల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

## ఎస్సీ కార్పోరేషన్ ద్వారా 170 మందికి రుణాలు

## 16 దళిత కుటుంబాలకు భూపంపిణీ

భూపాలపల్లి, ఏప్రిల్29, ప్రభాతవార్త

అట్టడుగు వర్గాల అభ్యున్నతి లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటుందని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా వెల్లడించారు. శనివారం ఇల్లందు క్లబ్ హౌస్‌లో ఎకనామిక్ సపోర్ట్ స్కీంలో భాగంగా లబ్దిదారులకు చిన్న యూనిట్ల పంపిణీ, మూడెకరాల భూపంపిణీ కార్యక్రమంలో స్థానిక ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డితో కలసి కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి కార్యక్రమంను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో ఆర్థికంగా వెనకబడిన వర్గాలు, దళితుల అభ్యున్నతి కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా కార్యక్రమాలను అమలు



చేస్తుందన్నారు. ఎస్సీ కార్పోరేషన్ ద్వారా చిన్న వ్యాపారులు ప్రారంభించేందుకు తోడ్పాటు అందించటానికి ప్రభుత్వం 170 మంది లబ్దిదారులకు 50 వేల చొప్పున 85 లక్షల నిధులు మంజూరు చేసిందని, ప్రభుత్వం అందించిన సబ్సిడితో లబ్దిదారులు కోరిన విధంగా యూనిట్లను ఏర్పాటు చేసి అందిస్తున్నామన్నారు. ఎస్సీ లబ్దిదారులు తమకు అనుభవం ప్రావీణ్యం కలిగిన యూనిట్లను ఎంపిక చేసుకున్నారని, సబ్సిడితో లబ్దిదారులు 46 కిరాణ దుకాణాలు, 4 చికెన్ సెంటర్లు, మూడు చెప్పుల దుకాణాలు, 9 కూరగాయల దుకాణాలు, 9 పూజా సామాగ్రి దుకాణాలు, 1 బ్యాండ్ మేలా యూనిట్, 24 కుట్టు మిషన్ యూనిట్లు, నాలుగు సైకిల్ రిపేట్ యూనిట్లు, 18 గాజుల దుకాణాలు ఏర్పాటు చేసుకోవటం జరిగిందన్నారు. దళితులకు 3 ఎకరాల భూపంపిణీ కార్యక్రమంలో భాగంగా ఎస్సీ కార్పోరేషన్ ద్వారా ఎంపిక చేసిన 16 మంది లబ్దిదారులకు కోటి 56 లక్షల 52 వేల 650 రూపాయల విలువ గల 22ఎకరాల 17 గుంటల భూమిని కొనుగోలు చేసి లబ్దిదారులకు పూర్తిగా ఉచితంగా పట్టాలు పంపిణీ చేస్తున్నామన్నారు. దళితులు ఆర్థికంగా ఎదగాలనే ఉద్దేశ్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళిత బంధు ప్రవేశపెట్టిందని, హుజూరాబాద్ నియోజక వర్గంతో పాటు మరో నాలుగు మండలాల్లో 100 శాతం అమలు చేసిందని, రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నియోజక వర్గంలో 100 మందికి పైలెట్ ప్రాజెక్టు కింద కార్యక్రమంను చేపట్టిందని భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి వెల్లడించారు. ఇటీవల నిర్వహించిన కెబినెట్ సమావేశంలో ప్రతి నియోజక వర్గంకు 1100 దళిత బంధు యూనిట్లను మంజూరు చేసిందని, త్వరలోనే లబ్దిదారుల ఎంపిక చేపట్టే కార్యక్రమం అమలు చేస్తామన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## టీబీ పేషెంట్లకు అవగాహన సదస్సు

భూపాలపల్లి, ఏప్రిల్29, ప్రభాతవార్త



భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని 22వ వార్డు పాత గ్రామ పంచాయతి వద్ద శనివారం టీబీ పేషంట్‌లకు అవగాహన సదస్సు కౌన్సిలర్ ముంజాల రవీందర్‌గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా రవీందర్‌గౌడ్ మాట్లాడుతూ టీబీ పేషంట్‌లు మందులు వాడుతున్న క్రమంలో వారికి ప్రభుత్వం 500 చొప్పున ప్రోత్సాహం ఇవ్వటం జరుగుతుందన్నారు. ఇంకా ఎవరైనా అనుమానితులు ఉంటే వెంటనే ఆశా వర్కర్‌లకు తెలియపరచాలని సూచించారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఒనపాకల రాజయ్య, వార్డు అధ్యక్షుడు కటుకోజ్వల రాజు, ఒరుగంటి లక్ష్మి, సోదారి బాలాజీ, ఏఎన్ఎం సరోజన, స్వాతి, ఆశావర్కర్‌లు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలసిన బార్ అసోసియేషన్ నాయకులు

భూపాలపల్లి, ఏప్రిల్29, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా బార్ అసోసియేషన్ నాయకులు ఇటీవల కొత్తగా ఎన్నిక కాగా శనివారం భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డిని మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్చం అందజేశారు. క్యాంపు కార్యాలయంలో ఎంఎల్ఎను బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్, కార్యవర్గం రేగుల రాకేష్, పగడాల ఆనందరావు తదితరులు కలిసన వారిలో ఉన్నారు.

## అంగన్‌వాడీ సెంటర్ తనిఖీ చేసిన తహసీల్దార్



భూపాలపల్లిరూరల్, ఏప్రిల్29, ప్రభాతవార్త

భూపాలపల్లి మండలంలోని కొంపల్లి గ్రామంలో అంగన్‌వాడీ సెంటర్‌ను శనివారం తహసీల్దార్ ఎండి ఇక్బాల్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను తనిఖీ చేసి విద్యార్థులతో కలసి భోజనం చేశారు. ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల అభివృద్ది కోసం ప్రత్యేకంగా నిధులను విడుదల చేయటం జరుగుతుందని, ప్రభుత్వం నుండి వచ్చే పౌష్టికాహారంను సక్రమంగా పంపిణీ చేయాలని సూచించారు.

## ప్రమాదాల నివారణకు సేఫ్టీ మేనేజ్‌మెంట్ ప్లాన్ అమలు చేయాలి

భూపాలపల్లి, ఏప్రిల్29, ప్రభాతవార్త




సింగరేణి గనులలో ప్రమాదాల నివారణకు సేఫ్టీ మేనేజ్‌మెంట్ ప్లాన్ అమలు చేయాలని కార్పోరేట్ సేఫ్టీ జీఎం గురువయ్య అన్నారు. భూపాలపల్లి ఏరియా జీఎం కార్యాలయం సమావేశ మందిరంలో శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సేఫ్టీ జీఎం గురువయ్య మాట్లాడుతూ సింగరేణి వ్యాప్తంగా సేఫ్టీ మేనేజ్‌మెంట్ ప్లాన్‌ను తప్పకుండా అమలు చేయాలని సూచించారు. సింగరేణి సంస్థ అన్ని రంగాల్లో ఎంతో అభివృద్ది సాధించినప్పటికి రక్షణ విషయంలో వెనుకబడి ఉందని, ప్రమాద రహిత సింగరేణిగా తీర్చిదిద్దటానికి మరింత కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. జీరో హానీ మరియు జీరో యాక్సిడెంట్ ప్రోటెన్షియల్ సాధించుటకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమీక్షలో ఏరియా జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు, జీఎం సేఫ్టీ (బెల్లంపల్లి రీజియన్) జాన్ ఆనంద్, ఆర్జీ రీజియన్ సేఫ్టీ జీఎం సాంబయ్య, కొత్తగూడెం సేఫ్టీ జీఎం నాగేశ్వర్‌రావు, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ జీవిఎల్ ప్రసాద్ హాజరైనట్లు అధికార ప్రతినిధి అజ్మీర తుకారాం తెలిపారు.

## కేటికే 1వ గని ఫిట్ సెక్రటరీగా మల్లారెడ్డి

భూపాలపల్లి, ఏప్రిల్29, ప్రభాతవార్త

భూపాలపల్లి ఏరియా కేటికే 1వ గని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఫిట్ సెక్రటరీగా అన్నాడి మల్లారెడ్డిని నియమించినట్లు స్టీరింగ్ కమిటీ శనివారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో అనేక పోరాట ఆందోళన కార్యక్రమాల్లో పాల్గొనటంతో పాటు తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘంలో చురుకైన పాత్ర పోషించిన అన్నాడి మల్లారెడ్డిని ఫిట్ సెక్రటరీగా నియమించినట్లు తెలిపారు. ఇప్పటి వరకు ఫిట్ సెక్రటరీగా పనిచేస్తున్న కొచ్చెర్ల రవికుమార్‌ను బ్రాంచీ ఆర్గనైజర్‌గా నియమించినట్లు స్టీరింగ్ కమిటీ మెంబర్‌లు బడితెల సమ్మయ్య, వారణాసి గౌరవతిశర్మ, తుమ్మేటి రఘోత్తంరెడ్డి, మిరుపాల నర్సింగరావు, మెత్కుపల్లి సమ్మిరెడ్డి, రాజిరెడ్డి, రత్నం సమ్మిరెడ్డి, జగత్‌రావు, సజ్జనపు స్వామి, చల్ల జక్కిరెడ్డి, శంకర్‌రెడ్డి, బత్తుల వెంకటేశ్వర్లు, నల్లబెల్లి సదానందం తెలిపారు. తన నియామకంకు సహకరించిన భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి, స్టీరింగ్ కమిటీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రశాంతంగా నవోదయ ప్రవేశ పరీక్ష

భూపాలపల్లి, ఏప్రిల్29, ప్రభాతవార్త

నవోదయ ప్రవేశ పరీక్ష జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో శనివారం ప్రశాంతంగా ముగిసినట్లు జిల్లా విద్యాశాఖాధికారి ఎం రాంకుమార్, ప్రభుత్వ పరీక్షల నియంత్రణ అధికారి బానోతు జుమ్మునాయక్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కాటారంలో రెండు పరీక్ష కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించామన్నారు. భూపాలపల్లిలో 247 మందికి 223, కాటారంలో 164 మందికి 147 మంది హాజరైనట్లు తెలిపారు. ఇందులో అర్హత సాధించిన వారు వరంగల్ మామునూరు జవహర్ నవోదయ విద్యాలయ, కరీంనగర్ చొప్పదండి నవోదయ విద్యాలయంలో ప్రవేశం పొందుటకు అర్హత సాధిస్తారని అన్నారు.

## మే 1న మహాదేవ్‌పూర్‌లో ప్రజావాణి

భూపాలపల్లి, ఏప్రిల్29, ప్రభాతవార్త

ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం మే 1న మహాదేవ్‌పూర్‌లో నిర్వహించటం జరుగుతుందని జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా శనివారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. మహాదేవ్‌పూర్ తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంను మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## చికిత్స పొందుతూ గీత కార్మికుడు మృతి

భూపాలపల్లిరూరల్, ఏప్రిల్29, ప్రభాతవార్త

భూపాలపల్లి మండలంలోని కమలాపూర్ గ్రామానికి చెందిన గట్టు బిక్షపతి(35) చికిత్స పొందుతూ శనివారం ఉదయం మృతి చెందాడు. గ్రామానికి చెందిన బిక్షపతి గత నాలుగు రోజుల క్రితం తాటిచెట్టుపై నుండి పడి గాయపడగా చికిత్స నిమిత్తం ఎంజిఎం ఆసుపత్రికి తరలించారు. కాగా చికిత్స పొందుతూ మరణించాడు. మృతునికి భార్య, ఇద్దరు కూతుర్లు ఉన్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన గీత కార్మికుడు బిక్షపతి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కమలాపూర్ గౌడ సంఘం నాయకులు పాలకుర్తి వెంకటస్వామి, బుడిగ అశోక్‌లు కోరారు.

## ఉద్యోగ విరమణ కార్మికులకు సన్మానం

భూపాలపల్లి, ఏప్రిల్29, ప్రభాతవార్త

భూపాలపల్లి ఏరియాలోని కేటికే 5వ గనిలో ఉద్యోగ విరమణ చేసిన కార్మిక కుటుంబాలను శనివారం యాజమాన్యం ఘనంగా సన్మానించింది. గని ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ఎస్‌కే జానీ, వీకొండ రఘుపతిరెడ్డి ఉద్యోగ విరమణ చేయగా వారి కుటుంబాలను గని మేనేజర్ ఎండి జాకీర్‌హుస్సేన్ శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఫిట్ ఇంజనీర్ కల్తీ రమేష్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ గుండు రాజు, యూనియన్ నాయకులు గాజె సాంబయ్య, బొర్రా రాంబాబు పాల్గొన్నారు. కేటికే 1వ గని ఆవరణలో జరిగిన కార్యక్రమంలో మైనింగ్ సర్దార్ సుధాకర్‌రెడ్డి దంపతులను టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో శాలువా కప్పి సన్మానం చేశారు. బ్రాంచీ కన్వీనర్ ఏబూసి ఆగయ్య, ఫిట్ సెక్రటరి కొచ్చెర్ల రవికుమార్, నాయకులు మిరిపాల నర్సింగరావు, గడిపే చక్రపాణి, మల్లారెడ్డి, మొగిలి, పాల్గొన్నారు.

# పెండింగ్ పనులు పూర్తిచేయాలి : ఎమ్మెల్యే రెడ్యానాయక్

మరిపెడ, ఏప్రిల్29, ప్రభాతవార్త

వేసవికాలంలో విద్యుత్, త్రాగునీటి కొరత లేకుండా పెండింగ్‌లో ఉన్న పనులను యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలని డోర్నకల్ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ అన్నారు. శనివారం మున్సిపాలిటీ కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపిపి గుగులోతు అరుణరాంబాబు అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే హాజరై ప్రజాప్రతినిధులకు, అధికారులకు దిశానిర్ధేశం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రతి రైతుకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. అకాలవర్షంతో పంటలు నష్టపోయిన వరి, మిర్చి, మామిడి రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఏకరాకు రూ.10వేల చోప్పున నష్టపరిహారం చెల్లిస్తారని హామి ఇచ్చారు. గొల్లకురుమలకు రెండవిడుత గొర్ల పంపిణీ చేసేందుకు ప్రభుత్వం



సిద్దంగా ఉందన్నారు. వైద్యసిబ్బంది ప్రజలకు సోకే వ్యాదులపై వ్యాది నివారణలో భాగంగా ముందుజాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ఉద్యోగులందరు సేవాభావాన్ని కలిగి ఉండాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయసంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు, గాదె అశోక్‌రెడ్డి, తహాశీల్దారు పిల్లి రాంప్రసాద్, డిపిఓ దన్‌సింగ్, మండలంలోని సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ భరోసా సభను విజయవంతం చేయాలి



మరిపెడ, ఏప్రిల్29, ప్రభాతవార్త

మే7న హైద్రాబాద్‌లో నిర్వహించే తెలంగాణ భరోసా సభను విజయవంతం చేయాలని బిఎస్పి మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి ఐనాల పరుశురాములు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శనివారం మున్సిపాలిటీ కేంద్రంలో బిఎస్పి మండల అధ్యక్షుడు జినుక కృష్ణమూర్తి అధ్యక్షతన నాయకులతో కలసి గొడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చడం కొరకు బిఎస్పి జాతీయ అధ్యక్షురాలు మాయావతి 36మంది ఎంపిలతో తెలంగాణ రాష్ట్ర బిల్లుకు ఆమోదం తెలిపారని గుర్తుచేశారు. 1300మంది అమరుల త్యాగాలతో తెచ్చుకున్న తెలంగాణ రాష్టంలో కేసిఆర్ కుటుంబపాలన కొనసాగిస్తూన్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో అఖిల్, రంజిత్, రాందాస్, వెంకన్న, మహేందర్, బాల, వీరన్న, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల బహిరంగ వేలం

మహబూబాబాద్, ఏప్రిల్29, ప్రభాతవార్త



పోలీసుల ఆదీనంలో ఉన్న వాహనాల బహిరంగ వేలంను జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పి శరత్‌చంద్రపవార్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పి జోగుల చెన్నయ్య అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్పి చెన్నయ్య మాట్లాడుతూ.. పోలీసుల ఆదీనంలో ఉన్న ఎవరు గుర్తించనటువంటి, ఎవరు తీసుకొని వెళ్లని వాహనాలను ప్రభుత్వ ఆదేశానుసారం ఆరునెలల గడువు ముగియడంతో ఎవరు స్పందించనందున జిల్లా పోలీస్‌హెడ్‌క్వార్టర్స్ నందు 61వాహనాలను వేలంపాటలో ఉంచినట్లు తెలిపారు. ఈ వాహనాలకు వేలంలో రూ. 3,69,400 కొనుగోలు దారులు చెల్లించి వాహనాలను తీసుకెళ్లడం జరిగిందన్నారు. ఈ వేలం పాటలో డి.సి.ఆర్.బి ఇన్‌స్పెక్టర్ బాలాజి వరప్రసాద్, ఎస్.బి ఇన్‌స్పెక్టర్ ఫనిదర్, టౌన్ సిఐ సతీష్, ఆర్.ఐ పూర్ణచందర్, వేలంపాట కమిటీ సభ్యులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జై గౌడ్ ఉద్యమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా మామిండ్ల సంపత్ గౌడ్

వెంకటాపూర్(రామప్ప) ప్రభాతవార్త:



జై గౌడ్ ఉద్యమ సంఘం ములుగు జిల్లా అధ్యక్షునిగా వెంకటాపురం మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామానికి చెందని మామిండ్ల సంపత్ గౌడ్‌ను నియామకం చేసినట్లు జై గౌడ్ ఉద్యమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిర్ర రాజు గౌడ్ తెలిపారు. మామిళ్ల సంపత్ గౌడ్ తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించి గౌడ కులస్తుల ఐక్యత కోసం నిరంతరం పాటు పడుతూ వారి హక్కుల సాధన కోసం ఉద్యమాలు చేసేవాడని, ఆయన సేవలను గుర్తించిన అధిష్టానం ఈ బాధ్యతలను అప్పగించిందని తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన సంపత్ గౌడ్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఈ బృహత్తరమైన బాధ్యతను అప్పగించిన అధిస్టానం నమ్మకాన్ని వమ్ము చేయకుండా పని చేస్తానని తెలిపారు. తనకు ఈ బాధ్యతను అప్పగించేందుకు సహకరించిన జై గౌడ్ ఉద్యమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిర్ర రాజు గౌడ్, రాష్ట్ర కార్యదర్శి వేముల మహేందర్ గౌడ్‌లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## శిక్షణ కార్యక్రమాలకు ధరఖాస్తుల ఆహ్వానం

మహబూబాబాద్, ఏప్రిల్29, ప్రభాతవార్త

నర్సింగ్ అభ్యర్థులు ఐఈఎల్‌టిఎస్, ఎన్‌సిఎల్ఈఎక్స్ శిక్షణ కార్యక్రమాలకు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఉపాధికల్పన శాఖ అధికారి రామకృష్ణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రభుత్వంలోని కార్మిక, ఉపాధిశిక్షణ, కర్మాగారాల శాఖ కింద రిజిస్టర్స్, రిక్రూట్‌మెంట్ ఏజెన్సి అయిన తెలంగాణ ఓవర్సీస్ మ్యానూవర్ కంపెనీ లిమిటెడ్, నర్సింగ్ పారామెడికల్‌సిబ్బందికి విదేశి ఉద్యోగ నియామకాలను సులభతరం చేయడానికి ఒక నెల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందున అర్హులైన నిరుద్యోగులు ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## ఐకెపి వివోఏల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి



మహబూబాబాద్ నెహ్రూసెంటర్, ఏప్రిల్29, ప్రభాతవార్త

గత 13రోజులుగా రాష్టవ్యాప్తంగా నిరవదిక సమ్మె చేస్తున్న ఐకెపి వివోఏలకు సంపూర్ణ మద్ధతు ప్రకటిస్తున్నట్లు ఆమ్ ఆద్మీ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాలోతు సురేష్‌బాబు తెలిపారు. శనిఆరం సమ్మె శిభిరానికి చేరుకొని వారికి బాసటగా నిలిచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్టప్రభుత్వం ఉద్యోగులను బానిసలుగా చూస్తుందని వారి హక్కులను ఏమాత్రం పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. వారికి కనీస వేతనం ఇవ్వకుండా వెట్టిచాకిరి చేయించు కుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని లేనిపక్షంలో ప్రభుత్వాన్ని నిలదీయడంలో ఆమ్ ఆద్మీ పార్టీ ముందుం టుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నల్లగుంట రాజేంద్రపటేల్, శరత్‌నాయక్, దేవ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.




## జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలి



-కొనసాగుతున్న సమ్మె

మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్29, ప్రభాతవార్త

జూనియర్ పంచాయతీ కార్యదర్శులను విదుల్లోకి చేర్చుకున్న సందర్భంగా ప్రభుత్వం మూడు సంవత్సరాలు పూర్తి అయిన తర్వాత రెగ్యులర్ చేస్తామని హామి ఇవ్వడం జరిగిందని గ్రామపంచాయతీ జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ అన్నాడు. గత మూడు రోజుల నుండి మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఎదుట ప్రభుత్వం ఇచ్చిన మాటను అమలు చేయాలని కోరుతూ సమ్మెను కొనసాగిస్తున్నారు. దానిలో భాగంగా శనివారం జూనియర్ పంచాయతీ కార్యదర్శుల కుటుంబ సభ్యులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి ఉమేష్, సుందర్, శేఖర్, పార్వతి, ఉమారాణి, నరేష్, వెంకన్న, మహేశ్వరి, సతీష్, వీరన్న రజిత, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## పౌరుడు హక్కులను సద్వినియోగం చేసుకోవాలి

మరిపెడ, ఏప్రిల్29, ప్రభాతవార్త



ప్రతి పౌరుడు తమ హక్కులను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ గుగులోతు సిందూరకుమారి అన్నారు. శనివారం మున్సిపాలిటీ కేంద్రంలోని ఎస్సి కమ్యూనిటి హాలులో పౌరహక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రజలకు రాజ్యాంగం కల్పించిన హక్కులు, వాటి వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎస్సి, ఎస్టి కులాల వారు అట్రాసిటి కేసులపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలన్నారు. పౌరులకు గ్రామాల్లో పౌరహక్కులకు భంగం కలిగించేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అంటరానితనాన్ని, సామాజిక అసమానతలను నిర్మూలించడానికి ప్రతి ఒక్కరు కంకణబద్దులై ఉండాలన్నారు. చిన్నా,పెద్ద కుల,మత వివక్ష లేకుండా ప్రజలందరు ఐక్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మన్ ముదిరెడ్డి బిచ్చిరెడ్డి, వార్డు కౌన్సిలర్ హథిరాం, తహాశీల్దారు రాంప్రసాద్, ఎస్సై పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పంటనష్టపోయిన రైతులను ఆదుకోవాలి

మహబూబాబాద్, ఏప్రిల్29, ప్రభాతవార్త



ఇటీవల కాలంలో అకాల వర్షాలతో వరి, మొక్కజోన్న, మామిడి పంటల రైతులు తీవ్రంగా నష్టపోయారని వారిని వెంటనే ఆదుకోవాలని అఖిలభారత రైతుకూలీ సంఘం రాష్ట్రప్రధాన కార్యదర్శి మండల వెంకన్న, రాష్ట కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి సక్రు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి జిల్లా పరిపాలన అధికారికి వినతిపత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి అధికారంలోకి వచ్చిన నాటి నుండి పేదలకు డబుల్‌బెడ్‌రూం ఇళ్లు ఇస్తానని, దళితులకు మూడెకరాల భూమి ఇస్తామని చెప్పినప్పటికీ అవి పూర్తిస్థాయిలో అమలుకు నోచుకోలేదని వాపోయారు. ఉపాధిహామి పనులకు నిదులు తగ్గిస్తూ చట్టంలో ఉన్న ఇతర సౌకర్యాలను కూలీలకు అందించడంలేదని కేంద్ర,రాష్ట ప్రభుత్వాలు స్పందించి డిమాండ్‌ల పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉడుగుల లింగన్న, తోకల వెంకన్న, యాకన్న, మురళి, మనోహర్, ఐలయ్య, శ్రీను, బిక్షపతి, వెంకట్‌నర్సు,పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే శంకర్‌నాయక్

## రైతులను మోసం చేస్తే పిడియాక్టు కేసులే

నెల్లికుదురు, ఏప్రిల్ 29, ప్రభాతవార్త

ప్రభుత్వం రైతులు దళారుల చేతుల్లో మోసపోకుండా మద్దతు ధరతో కొనుగోలు చేస్తున్న వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ అన్నారు. శనివారం మండలంలోని బ్రాహ్మణకొత్తపెల్లి, నైనాల శివారులో నెల్లికుదురు పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక పిఏసిఎస్ చైర్మెన్ లక్ష్మిచంద్రశేఖర్‌రెడ్డితోపాటు పలువురు నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....తెలంగాణ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం పనిచేస్తుందన్నారు. ప్రస్తుతం వర్షాలు పడ్తున్న దృష్ట్యా వెంటవెంటనే కాంటాలు పెట్టి వరిధాన్యంను తరలించాలని నిర్వాహాకులకు సూచించారు. రైతులకు ఏలాంటి నష్టం కలుగుకుండా చూసుకోవాలని, నష్టం కలుగుతుందని తమ దృష్టికి వస్తే ఊరుకునేది లేదని, పిడి యాక్టు కేసులు నమోదు చేపిస్తామని హెచ్చరించారు.

**బ్రాహ్మణకొతపెల్లిలో సవారులచ్చమ్మ తల్లివద్ద ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు :**

వరిధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారింభానికి ముందుగా బ్రాహ్మణకొతపెల్లిలో సవారులచ్చమ్మ తల్లివద్ద గ్రామానికి చెందిన మాదిగలు అంగరంగ వైభోవంగా జరుపుకుంటున్న సవారు తల్లిదేవాలయం వద్ద ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**బ్రాహ్మణకొతపెల్లిలో డబుల్‌బెడ్ రూంల ఇండ్ల పరిశీలన :**



మండలంలోని బ్రాహ్మణకొత్తపెల్లి గ్రామంలో లబ్ధిదారులు నిర్మించుకుంటున్న డబుల్‌బెడ్ ఇండ్లను ఎమ్మెల్యే శంకర్‌నాయక్ పరిశీలించారు. నాణ్యతతో పలు కాలల పాటు ఉండే విదంగా డబుల్‌బెడ్ రూం ఇండ్లను నిర్మించుకోవాలని సూచించారు.

**కలిసికట్టుగా పనిచేసి గ్రామాన్ని అభివృద్ధి చేసుకొండి : ఎమ్మెల్యే**

బ్రాహ్మణకొతపెల్లి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నప్పటికి, గ్రామానికి చెందిన నాయకుల్లో సమన్వయం లేకపోవడంతో పార్టీకి నష్టంతోపాటు గ్రామం అభివృద్ధికి కూడ దూరం అవుతందని,గ్రామంలోని ఎంపిటీసి జెల్ల వెంకటేష్, సర్పంచ్ చింతకుంట్ల యాకయ్యలు ఇరువురు బిఆర్ఎస్ పార్టీవారే ఐనందున గ్రామానికి చెందిన ప్రతి ఒక్కరితో కలుపుకుపోయి పార్టీ బలోపేతానికి కృషిచేయాలని హుకుం జారీ చేశారు.

అయా వేర్వేరు కార్యక్రమాల్లో ఎంపిపి ఎర్రబెల్లి మాదవినవీన్‌రావు, జడ్పిటీసి మేఖపోతుల శ్రీనివాస్‌రెడ్డి,పిఏసిఎస్ చైర్మెన్ లక్ష్మిచంద్రశేఖర్‌రెడ్డి, మహబాద్ మున్సిఫల్ చైర్మెన్ రాంమోహాన్‌రెడ్డి, వైస్ ఎంపిపి జెల్ల వెంకటేష్,తొర్రూరు ఏఎంసీ వైస్ చైర్మెన్ విజయ్‌యాదవ్,ఎంపిటీసి ఫోరం మండల అధ్యక్షులు అనీల్‌గౌడ్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పరుపాటి వెంకట్‌రెడ్డి, వర్కింగ్ అధ్యక్షులు యాసం రమేష్, సర్పంచ్‌లు యాదగిరిరెడ్డి, బొల్లెపల్లి శ్రీనివాస్,రమేష్, బ్రాహ్మణకొత్తపెల్లి ఉప సర్పంచ్



యాకాంతం, నాయకులు వెన్నాకుల శ్రీనివాస్, రామచంద్రు,సుధాకర్,బొల్లు మురళి,జెల్ల సోమయ్య,లింగమూర్తి, చిర్ర శ్రీనివాస్,పెరుమాండ్ల ఉపేందర్‌లతోపాటు పలువురు నాయకులు, కార్యకర్తలు,రైతులు పాల్గొన్నారు.

## రైతులు న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

తొర్రూరు రూరల్, ఏప్రిల్29, ప్రభాతవార్త

రైతులు న్యాయసేవలను సద్వినియోగం చేసుకోవాలని జూనియర్ సివిల్ జడ్జి యు.తిరుపతి అన్నారు. మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని మాటేడు గ్రామంలో రైతులకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దుక్కి దున్నే నాటి నుండి పండించిన పంటను మార్కెట్‌లో అమ్మెదాకా రైతులు ఎదుర్కొనే సమస్యలు ఎన్నో ఉంటాయని, రైతుల మేలు కోసం ప్రభుత్వం పలు చట్టాలు చేసిందన్నారు. చట్టాలు తెలిసి వాటిని వినియోగించుకోగలిగితే ఏరువాక సాఫీగా సాగుతుందన్నారు. భూమి సమస్యలు ఉత్పన్నమైనప్పుడు నాణ్యతలేని విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల వల్ల నష్టం వాటిలినప్పుడు, మార్కెట్ మోసాలు జరిగినప్పుడు, పంటల బీమా అందనప్పుడు ఇలా పలు సందర్భాల్లో చట్టంతో రైతులకు ఎంతగానో అవసరం పడుతుందన్నారు. సుప్రింకోర్టు, హైకోర్టు ఆదేశాల మేరకు రైతులకు వ్యవసాయ, న్యాయ సలహా కేంద్రాలను ఏర్పాటు చేసి న్యాయసేవాధికార సంస్థ ద్వారా రైతులు ఉచితంగా న్యాయం పొందాలన్నారు. పంటలకు వచ్చే వ్యాదులను నివారిస్తూ అధికదిగుబడులను పెంచే విధంగా వ్యవసాయ అధికారుల సలహాలు తీసుకొని రైతులకు అవగాహన కల్పించే వేదిక వ్యవసాయ న్యాయ సలహాకేంద్రం ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తూర్పాటి చిన్నఅంజయ్య, జెడ్పిఫ్లోర్‌లీడర్ మంగళపల్లి శ్రీనివాస్, వినియోగదారుల కేంద్రం ఇంచార్జ్ వింజమూరి సుధాకర్, ఎజిపి ప్రవీణ్‌రాజ్, ఎడిఏ శోభన్‌బాబు, ఎస్సైలు సతీష్, లింగారెడ్డి, వ్యవసాయ అధికారి కుమార్, వైస్‌ఎంపిపి శ్యాంసుందర్‌రెడ్డి, సర్పంచ్ వల్లపు శోభ, ఎంపిటిసి కవిత, అంకూస్, కొమరయ్య, నాగేశ్వర్, జనార్ధన్‌రాజు, వెంకన్న, నాగేశ్వర్, రవీందర్, చంటి, ఆమని, యమున, దీపిక, బిక్షపతి, రైతులు పాల్గొన్నారు.



## ప్రతి గింజను కొనుగోలు చేస్తాం

చిన్నగూడూరు, ఏప్రిల్ 29, ప్రభాతవార్త

రైతులు ఆరుగాలం కష్టించి పండించిన ప్రతి గింజను తెలంగాణ రాష్ట్రప్రభుత్వం కొనుగోలు చేస్తుందని చిన్నగూడూరు ఎంపిపి వల్లూరి పద్మావెంకట్‌రెడ్డి అన్నారు. శనివారం మండలకేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రైతులు మద్య దళారులను నమ్మి మోసపోకుండా నేరుగా కొనుగోలు కేంద్రానికి తీసుకవచ్చి మద్దతు ధర పొందాలని అన్నారు. ధాన్యం కొనుగోలు సెంటర్‌లో ధాన్యం తడువకుండా ముందస్తు చర్యలు చేపట్టామన్నారు. రైతులు తెచ్చిన ధాన్యాన్ని అకాల వర్షాలతో తడువకుండా టార్పలిన్‌లు కూడా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి సునిత, సర్పంచ్, ఎంపిటిసి, నాయకులు చెన్నారెడ్డి, మురళిధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు



## మంత్రిని ఆహ్వానించిన ఉత్సవకమిటీ

తొర్రూరు రూరల్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త

డివిజన్ కేంద్రంలో మే 14న నిర్వహించనున్న వీర హనుమాన్ శోభాయాత్రకు హాజరు కావాలని కోరుతూ హైద్రాబాద్‌లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధిశాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును ఆహ్వానించినట్లు కార్యక్రమ కన్వీనర్ కొలుపుల శంకర్ తెలిపాడు. అందరి బాగస్వామ్యంతో నిర్వహించాలని మంత్రి చెప్పినట్లు ఆయన తెలిపారు. మంత్రిని కలసిన వారి లో బుదారపు పృధ్వి, అనుమాండ్ల ప్రదీప్‌రెడ్డి, శివ, కృష్ణప్రసాద్ ఉన్నారు.



# తొర్రూరు వార్త

## భరోసా సభకు వేలాధిగా తరలిరండి : బిఎస్పీ

నెల్లికుదురు, ఏప్రిల్ 29, ప్రభాతవార్త

మే 7న హైద్రాబాద్ సరూర్‌నగర్ స్టేడియంలో నిర్వహించే తెలంగాణ భరోసా యాత్రకు అధిక సంఖ్యలో తరలి రావాలని బిఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇసం పెల్లి ఉపేందర్ పిలుపునిచ్చారు. ఈ మేరకు స్థానిక అంబేడ్కర్ చౌరస్తాలో



సంబంధిత గోవపత్రికను పలువురితో కలిసి శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ నాయకులు ఆరేపల్లి రాంబాబు,కొమ్ము నవీన్, తరుణ్, సన్నీ,మధు, యాకన్న, సందీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న కార్యదర్శుల సమ్మె

తొర్రూరు రూరల్, ఏప్రిల్29, ప్రభాతవార్త

డివిజన్‌కేంద్రంలోని మండలప్రజాపరిషత్ కార్యాలయం ఎదుట జూనియర్ పంచాయతీ కార్యదర్శుల నిరవదిక సమ్మె శనివారానికి రెండవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా నల్లబ్యాడ్జిలతో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పంచాయతీ కార్యదర్శులు నాలుగు సంవత్సరాల ప్రొహిభిషన్ పిరియెడ్ ముగిశాక రాష్ట్రప్రభుత్వం క్రమబద్ధీకరించి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రప్రభుత్వం వెంటనే స్పందించి



కార్యదర్శులకు పేస్కేల్‌తో కూడిన వేతనాలు అందించి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సుధాకర్, కార్తీక్, లెనిన్, నాగరాజు, ఉష, మౌనిక, నీరజ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పౌరుడు హక్కులను వినియోగించుకోవాలి

నర్సింహులపేట, ఏప్రిల్ 29, ప్రభాతవార్త

రాజ్యాంగం కల్పించిన హక్కులను సమాజంలోని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని స్థానిక తహశీల్దార్ వివేక్, ఎస్సై మంగిలాల్ అన్నారు.శనివారం మండలంలోని జయపురం గ్రామంలో పౌర హక్కుల దినోత్సవంను పురష్కరించకుని వేడుకలు నిర్వహించారు. పౌరహక్కులు భంగం వాటిల్లితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సత్యనారాయణ రెడ్డి, సర్పంచ్ మందుల యాకయ్య, అర్ఐ సైదులు వివిద గ్రామాల సర్పంచ్‌లు, యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీఈఐఆర్ అప్లికేషన్ ద్వారా పోయిన సెల్‌ఫోన్ గుర్తించిన పరకాల పోలీసులు

నడికూడ,ప్రభాతవార్త:

సీఈఐఆర్ అప్లికేషన్ ద్వారా పోయిన సెల్‌ఫోన్‌ను పరకాల పోలీసులు కొద్ది క్షణాల్లోనే గుర్తించి భాదితునికి అప్పగించారు.హన్మకొండ జిల్లా నడికూడ మండలం దర్మారం గ్రామానికి చెందిన గడల రమేష్ తన సెల్ పోయిందని వరంగల్ సీపి రంగనాథ్ పత్రిక ప్రకటన చూసి పోలీస్టేషన్‌లో మీసేవా ద్వారా అప్లికేషన్ చేయగా తెలంగాణ డీజిపి కొత్తగా లాంచ్ చేసిన సీఈఐఆర్ అప్లికేషన్ ద్వారా సీపి రంగనాథ్ ఆదేశాల మేరకు పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను కొద్ది క్షణాల్లోనే గుర్తించి పరకాల సీఐ కిషన్ ఆదేశాల మేరకు ఎస్‌ఐ శివక్రిష్ణ బాదితునికి సెల్‌ఫోన్ అప్పగించారు.పరకాల పోలీస్టేషన్ పరదిలో పరదిలో ఎవరైనా సెల్‌ఫోన్ పోగొట్టుకున్నయితే దిగులుపడొద్దని వెంటనే మీసేవాలో దరఖాస్తు చేసుకుంటే సీఈఐఆర్ అప్లికేషన్ ద్వారా వెంటనే గుర్తించి ఇస్తామని సీఐ కిషన్ తెలిపారు.

# గూడూరు గుడికి బ్రహ్మోత్సవ శోభ

## రేపటి నుండే ఉత్సవాలకు శ్రీకారం

## 5న స్వామివారికి కళ్యాణోత్సవం





గూడూరు, ఏప్రిల్ 29, ప్రభాతవార్త

గూడూరు శ్రీలక్ష్మీనారాయణస్వామి దేవాలయం బ్రహ్మోత్సవ వేడుకలకు సిద్ధమైంది. అత్యంత శోభాయమానంగా ఈ ఉత్సవాలను నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లన్నీ చేస్తున్నారు. ప్రతి సంవత్సరం వైశాఖ శుద్ధ ఏకాదశి మొదలుకొని బహుళ విదియ వరకు ఈ ఆలయంలో బ్రహ్మోత్సవాలు జరుపుకోవడం ఆలయ ప్రతిష్ట కాలం నుండి ఆనవాయితీగా వస్తున్నది. ఈ క్రమంలో ఈ సంవత్సరం కూడా మే 1 నుండి స్వామి వారి అధ్యయనోత్సవాలు, బ్రహ్మోత్సవాలు వారం రోజుల పాటు ఘనంగా నిర్వహించి భక్తులకు కనువిందు చేసేందుకు నిర్వాహకులు సిద్ధమవుతున్నారు. వారం రోజుల క్రితం నుండే బ్రహ్మోత్సవాల నిర్వహణకు సంబంధించిన పనులను ప్రారంభించారు. ఉత్సవాల ఆరంభం నుండి రోజుకొక కార్యక్రమం నిర్వహించేందుకు ఆలయ ప్రాంగణాన్ని సిద్ధం చేస్తున్నారు. స్వామి వారి సేవలను నిర్వహించేందుకు శేష, గరుడ, అశ్వ, హనుమంత వాహనాలను శుద్ధి చేసి సిద్ధం చేస్తున్నారు. కాగా బ్రహ్మోత్సవాల నిర్వహకణకు సంభంధించిన కార్యక్రమాల వివరాలను ఆలయ కమిటి ప్రధాన ప్రతినిధులు ఏపూరు శ్యాంసుందర్‌రెడ్డి, నూనావత్ రమేష్‌నాయక్‌లు వెల్లడించారు. మే1న తొల్లక్కం కార్యక్రమంతో అధ్యయనోత్సవాలకు శ్రీకారం చుట్టనున్నారు. 2న బాల భోగము, ఆంజనేయస్వామికి అభిషేకాలు, ప్రబంధ సేవాకాలం, హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించనున్నారు. 3న విష్టుసహస్రనామ స్తోత్ర పారాయణం, దివ్య ప్రబంధ సేవాకాలం నిర్వహించి ఆ తెల్లవారి 4న ఉదయం సూత్తందారి శాత్తుమురైతో కార్యక్రమం ప్రారంభించి నృసింహ జయంతి నిర్వహిస్తారు. దీంతో అధ్యయనోత్సవాలకు ముగింపు పలికి అదేరోజు సాయం త్రం శ్రీవిశ్వక్సేన ఆరాధనతో బ్రహ్మోత్సవాలను ప్రారంభించనున్నారు. స్వస్తి పుణ్యాహవచనం, మత్స గ్రహణము, అంకురార్పణము, అగ్ని ప్రతిష్ట హోమారంభం, బలిహరణం, ధ్వజారోహణ కార్యక్రమాలతో ఆరోజు వేడుక ముగుస్తుంది. 5న నిత్య పూజా కార్యక్రమాలతో పాటు హోమాలు, శ్రీ సుదర్శనేష్టి యాగం నిర్వహించి అదేరోజు సాయంత్రం దేవతామూర్తుల ఊరేగింపు, ఎదుర్కోళ్ల కార్యక్రమాల అనంతరం ఆలయ ప్రాంగణంలోని కళ్యాణమండప వేదికపై లక్ష్మీనారాయణస్వామి తిరుకళ్యాణమహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించనున్నారు. 6న యదావిధి నిత్య పూజలతో పాటు సాయంత్రం బండ్లు తిరుగుడు వేడుక, అశ్వవాహనంపై స్వామి వారి ఊరేగింపు, మహాపూర్ణాహుతి ఉంటుంది. 7న తెల్లవారుజాము నుండి స్వామి వారి దోపు సేవ, అనంతరం ఆలయ ప్రాంగణంలో వసంతోత్సవం, ఈ వేడుక తర్వాత పాకాల వాగులో శ్రీచక్రతీర్థం నిర్వహించి అదే రోజు సాయంత్రం రథోత్సవం, శేషవాహన సేవ, శ్రీ పుష్పయాగం, ద్వాదశారాధనలు, దేవతోద్వాసనంతో స్వామి వారి బ్రహ్మోత్సవాలకు ముగింపు పలుకుతారు. ఆలయ అర్చకులతో పాటు ప్రత్యేకంగా ఏర్పాటు చేయనున్న అర్చకుల బృందం ఆధ్వర్యంలో అధ్యయన, బ్రహ్మోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని, భక్తులు అధిక సంఖ్యలో బ్రహ్మోత్సవాల్లో పాల్గొని విజయవంతం చేయాలని, ఆర్జిత సేవల్లో పాలు పంచుకొని సహకరించాలని ఆలయ కమిటి ప్రతినిధులు కోరారు.

# జెపిఎస్‌లకు ఉద్యోగ భద్రత కల్పించాలి



కేసముద్రం, ఏప్రిల్ 29, ప్రభాతవార్త

జూనియర్ పంచాయతి కార్యదర్శులు సర్వీసులను ప్రభుత్వం వెంటనే రెగ్యులర్ చేసి వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని నేషనల్ హ్యూమన్‌రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీసెస్ ఫర్ ఛేంజ్ ఆఫ్ ఇండియా వ్యవస్థాపక అధ్యక్షుడు మంగళంపల్లి హుస్సేన్ డిమాండ్ చేసారు. కేసముద్రం మండల కేంద్రంలో మండలంలోని జెపిఎస్‌లు చేపట్టిన నిరవధిక సమ్మె శిబిరాన్ని శనివారం ఆయన సందర్శించి వారికి తన సంఘీభావం తెలిపారు. జెపిఎస్‌ల నియామకం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి జెపిఎస్‌లకు న్యాయం చేయాలని, వారి డిమాండ్ల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేసారు. జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ విష్ణువర్ధన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉద్యోగ ప్రకటన ప్రకారం అర్హత పరీక్షలు రాసి ఉద్యోగాల్లో చేరిన జెపిఎస్‌ల పట్ల ప్రభుత్వం చిన్నచూపు చూడడం తగదన్నారు. ప్రొహిబిషన్ పిరియడ్ పేరుతో నాలుగు సంవత్సరాలుగా వారితో చాకిరి చేయించుకుంటూ నిర్లక్ష్య ధోరణిని ప్రదర్శించడం అన్యాయమన్నారు. రాష్ట్రంలోని పలు పంచాయతీలు జాతీయస్థాయి అవార్డులు పొందడానికి కారకులైన కార్యదర్శుల పట్ల వివక్ష తగదన్నారు. తమకు న్యాయం చేయాలని అడిగిన పాపానికి వారిని ఉద్యోగాల నుండి తొలిగించే చర్యలకు కూడా పాల్పడే ప్రయత్నం చేయడం సరైంది కాదన్నారు. సమ్మె శిబిరంలో పాల్గొన్న జెపిఎస్‌లకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేసారు. కార్యక్రమంలో ఆర్‌టిఐ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అనపర్తి శ్యాం, జిల్లా కమిటి సభ్యులు శ్రీకాంత్, శీలం లింగమూర్తి, కొనకటి మహేందర్‌రెడ్డి, పోతుల రవి

## గాజులగట్టులో ఘనంగా బీరన్న ఉత్సవాలు



గూడూరు, ఏప్రిల్ 29, ప్రభాతవార్త

మండలంలోని గాజులగట్టు గ్రామంలో అక్కడి యాదవ కుటుంబాల ఆధ్వర్యంలో బీరన్న పండుగ ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈనెల 28న ఉత్సవాలు ప్రారంభం కాగా అదేరోజు రాత్రి లింగాలను ఊరి చెరువులో ఉంచి శనివారం వాటిని బయటకు తీసే వేడుకను కన్నుల పండుగగా నిర్వహించారు. గంగమ్మతల్లి బోనాలతో, బీరన్న కళాకారుల డోలు నృత్యాలు, విన్యాసలతో గ్రామ వీధుల గుండా ఊరేగింపుగా చెరువు వద్దకు వెళ్లిన ఘట్టం గ్రామస్తులను ఆకట్టుకుంది. వారం రోజుల పాటు జరగనున్న ఈ ఉత్సవాల్లో భాగంగా శనివారం చెరువలో నుండి లింగాలు బయటకు తీసి బీరన్న గుడికి చేర్చగా ఈనెల 30న ప్రత్యేక పూజలు నిర్వహించి అదేరాత్రి బీరన్న కళ్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నారు. దాదాపు పద్నాలుగేళ్ల క్రితం గ్రామంలో నిర్వహించిన బీరన్న ఉత్సవాలు తిరిగి ఈసారి నిర్వహిస్తున్న క్రమంలో గ్రామం అంతా పండుగ వాతావరణంతో నిండిపోయింది. కాగా శనివారం నాటి కార్యక్రమాల్లో ఎమ్మెల్యే శంకర్‌నాయక్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు భరత్‌కుమార్‌రెడ్డిలు పాల్గొని ఊరేగింపును అనుసరించారు.

## మేడే కార్మికుల స్ఫూర్తి పండుగ



కేసముద్రం, ఏప్రిల్ 29, ప్రభాతవార్త

శ్రమ దోపిడిని నిరసిస్తూ యావత్ ప్రపంచ కార్మికుల్లో స్ఫూర్తిని నింపి పోరాటాల వైపు ముందడుగు వేయించింది మేడేనే అని, అది కార్మికులకు పండుగరోజని సిఐటియు అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు మల్క మురళి అన్నారు. 135వ మేడే ఉత్సవాలను కేసముద్రం మండలంలో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్న క్రమంలో ఆయన తమ సంఘం జెండా గద్దె వద్ద మాట్లాడారు. మేడే స్ఫూర్తితో అనేక పోరాటాలకు పాల్పడిన కార్మికులు పలు హక్కులను సాధించుకున్నారన్నారు. లేబర్ కోడ్స్ పేరుతో నేడు కేంద్ర ప్రభుత్వం ఆ హక్కులను హరించే ప్రయత్నం చేస్తున్నదన్నారు. కార్మికుల హక్కులను తిరిగి సాధించుకునేందుకు పోరాటాలకు సిద్ధం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం అనుబంధ సంఘాల నాయకులు మార్తినేని పాపారావు, తాడబోయిన శ్రీశైలం, వెంకన్న, పంజా ఆంజనేయులు, శ్రీను పాల్గొన్నారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణి చేసిన ఎమ్మెల్యే



గూడూరు, ఏప్రిల్ 29, ప్రభాతవార్త

మండలంలో పలువురికి సిఎం సహాయనిధి నుండి మంజూరైన ఆర్థికసహాయ చెక్కులను మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ శనివారం లబ్దిదారులకు పంపిణి చేసారు. ఈమేరకు మండల పరిషత్‌కార్యాలయ సమావేశహాల్‌లో జరిగిన కార్యక్రమంలో 14 మంది లబ్దిదారులకు రూ.4.10 లక్షల మొత్తానికి విడుదల చేసిన చెక్కులను ఆయన అందజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలో పోడు భూములకు హక్కు పత్రాలు, దళితబంధు, డబుల్‌బెడ్‌రూం ఇళ్ల మంజూరుకు సంబంధించి, అదే విధంగా ప్రభుత్వ నిధులతో చేపడుతున్న నిర్మాణ పనుల ప్రగతి గురించి అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని వాటిని సమన్వయంతో పూర్తి చేయాలని, మండలంలో ఎలాంటి సమస్య ఉత్పన్నం కాకుండా చూసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్ష, కార్యదర్శులు వెంకటకృష్ణారెడ్డి, సురేందర్, ఎంపిటిసిల ఫోరం, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు కిషన్, లక్ష్మణ్‌రావు, తహసిల్దార్ అశోక్‌కుమార్, ఎంపిడిఓ రోజారాణి, జలగం సంపత్‌రావులతో పాటు పలువురు ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అయ్యా.. మాగోడు ప్రభుత్వానికి చెప్పండి

### ఎమ్మెల్యేకు జెపిఎస్‌ల వినతిపత్రం



గూడూరు, ఏప్రిల్ 29, ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్త నిరవధిక సమ్మెలో భాగంగా గూడూరు మండలంలో ఈనెల 28 నుండి సమ్మె చేస్తున్న జూనియర్ పంచాయతి కార్యదర్శులు రెండవరోజు కూడా తమ కార్యక్రమాలను కొనసాగించారు. ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు మండల పరిషత్ కార్యాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌కు తమ గోడు వెళ్లబోస్తూ వినతిపత్రం అందజేసారు. నాలుగేళ్లుగా చాకిరీ చేస్తున్న తమను ఇప్పటికైనా పట్టించుకొని తమ సర్వీసులు రెగ్యులర్ చేసే విధంగా ప్రభుత్వ ధృష్టికి తీసుకుపోవాలంటూ ఎమ్మెల్యేను వేడుకున్నారు. రెండవ రోజు సమ్మెలో భాగంగా శనివారం ఉదయం నుండే భారీ వర్షం కురియడంతో తమ అడ్డాను కార్యాలయ భవన పోర్టికో కిందికి మార్చిన జెపిఎస్‌లు కార్యాలయ ప్రధాన ద్వారానికి ఎదురుగా బైఠాయించి ధర్నా నిర్వహించారు. నోటికి నల్ల రిబ్బన్లు చుట్టుకొని కొద్దిసేపు నిరసన తెలిపారు. ఈ శిబిరంలో జెపిఎస్‌ల సంఘ మండల అధ్యక్ష, కార్యదర్శులు శ్రీకాంత్, రమేష్‌లతో పాటు జెపిఎస్‌లు అఖిల్, హరీష్, దేవ, కోటేష్, మమత, రేఖ, గీతాంజలి, నాగమణి, సునిత, బాలు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాల్లో వార్షికోత్సవాలు



గూడూరు, ఏప్రిల్ 29, ప్రభాతవార్త

విద్యా సంవత్సరం ముగింపు సందర్భంగా అంగన్వాడీ కేంద్రాల్లో అక్కడి టీచర్ల ఆధ్వర్యంలో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఆయా కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్యలో భాగంగా చేరిన చిన్నారులు పాఠశాలకు వెళ్లే స్థాయికి రావడంతో వారికి అసెస్‌మెంట్ కార్డులు అందజేసే ప్రక్రియను నిర్వహించారు. గూడూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని గూడూరు, కొత్తగూడ, గంగారం మండలాల్లో నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాలో శనివారం విద్యా సంవత్సర ముగింపు వేడుకలు నిర్వహించగా పూర్వ ప్రాథమిక విద్యార్థుల తల్లిదండ్రులను పిలిపించి వారికి వారి పిల్లల మూల్యాంకన కార్డులు అందజేసారు. అంగన్వాడీ కేంద్రాల్లో వారికి బోధించిన అంశాల గురించి తల్లిదండ్రులకు వివరించి వచ్చే విద్యా సంవత్సరం నుండి చిన్నారులను ప్రాథమిక పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ఆట పాటలు, చార్టులతో పూర్వ ప్రాథమిక విద్యను అందించిన అంగన్వాడీ టీచర్లను పేరేంట్స్ అభినందించారు. కాగా అన్ని కేంద్రాల్లో సంబంధిత సూపర్‌వైజర్ల పర్యవేక్షణలో ఈ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించడం జరిగిందని సిడిపిఓ నిలోఫర్‌అజ్మీ తెలిపారు.

## స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ పనులను పకడ్బందిగా నిర్వహించాలి



**భూపాలపల్లి, ఎప్రిల్29, ప్రభాతవార్త**

జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ 2023 సంబందించి ధృవీకరణ పనులు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా అన్నారు. ప్రగతి భవన్‌లో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓ, ఎంపిఓలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిర్ధేశించిన నాలుగు అంశాలను మన జిల్లాలోని ప్రతి గ్రామంలో వంద శాతం అమలు చేస్తున్నామని, వీటిని పరిశీలించేందుకు కేంద్ర బృందాలు వచ్చే జూలై మాసంలో వచ్చే అవకాశం ఉందని అధికారులు క్షేత్ర స్థాయిలో తనిఖీలు నిర్వహించి చిన్న చిన్న లోపాలు లేకుండా చూడాలన్నారు. ఈ పథకం కింద సాలిడ్ వేస్ట్ మెనేజ్‌మెంట్, గ్రేవాటర్ మెనేజ్‌మెంట్, విజువల్ క్లీన్లీనేస్‌పై ప్రజలకు అవగాహన కల్పించటం వంటి అంశాలను పరిశీలించి మార్కులు అందించటం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు గ్రామాల్లో స్వీయ అంచనా ప్రకారం చేసిన పనులను అప్‌లోడ్ చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వ తనిఖీ బృందాల సమయంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు చేపట్టాలని, చేపట్టిన పనులపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్‌డిఏ పిడి పురుషోత్తం, జడ్పీ సీఈఓ విజయలక్ష్మి, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# గూడూరులో భారీ వర్షం

### తడిచి ముద్దైన ధాన్యం.. పొంగిపొర్లిన కాజ్‌వేలు

**గూడూరు, ఏప్రిల్ 29, ప్రభాతవార్త**

గూడూరు మండలంలో శనివారం ఉదయం భారీ వర్షం కురిసింది. శుక్రవారం రాత్రి నుండే ఆకాశం మేఘావృతమై ఉండగా శనివారం ఉదయం 8 గంటలకు మొదలైన వాన గంటన్నర పాటు దంచి కొట్టింది. దీంతో మండలంలోని అటవీ ప్రాంతంలోని రోడ్లపై ఉన్న కాజ్‌వేలు పొంగి ప్రవహించాయి. ఊట్ల, మట్టెవాడ ప్రాంతాల్లో కొద్ది సేపు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. భారీ వర్షంతో ఒక్కసారిగా కాలువల వరద ఉధృతి పెరగడంతో వాగుల్లో నీటి ప్రవాహ ఉధృతి కనిపించింది. ఇదిలా ఉండగా పట్టణంలోని మహబూబాబాద్ రోడ్డులో ఉన్న పిఎసిఎస్ కొనుగోలు కేంద్రంలో అమ్మకం కొరకు పెట్టిన ధాన్యం భారీ వర్షానికి తడిచి ముద్దైంది. రైతులు ముందు జాగ్రత్తగా ధాన్యం కుప్పలపై టార్పాలిన్లు కప్పి ఉంచినప్పటికీ కింది నుండి వరద నీరు రావడంతో ధాన్యం తడచిపోయింది. దీంతో సంబంధిత రైతులు లబోదిబోమన్నారు. ఈ కొనుగోలు కేంద్రాన్ని ఈనెల 28ననే ప్రారంభించగా అప్పటికే కంటాలు పెట్టేలోగా తమ ధాన్యం తేమశాతాన్ని తగ్గించుకోవాలన్ని ఉద్దేశ్యంతో ధాన్యాన్ని కొనుగోలు కేంద్రం ప్రాంగణంలో ఆరబోసారు. అనుకోకుండా భారీ వర్షం కురియడంతో రైతులకు చేదు అనుభవం ఎదురైంది. మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఐకెపి కొనుగోలు కేంద్రాల్లో కూడా ధాన్యం నిల్వ చేసి ఉంచుకున్న రైతులు ఇబ్బందులు పడాల్సి వచ్చింది. గత కొన్ని రోజులుగా చోటు చేసుకుంటున్న అకాల వర్షాలు, వడగళ్ల వానలకు వరి, మక్క పంటలు దెబ్బతిన్న రైతులు కంటనీరు పెడుతుంటే శనివారం కురిసిన భారీ వర్షం అమ్మకానికి సిద్ధంగా ఉంచుకున్న ధాన్యాన్ని తడిచి ముద్ద చేసి రైతులు గుండెలు బాదుకునేలా చేసింది. గూడూరులో శనివారం జరిగిన ఓ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే శంకర్‌నాయక్ పిఎసిఎస్ కొనుగోలు కేం ద్రాన్ని సందర్శించి అక్కడి పరిస్థితిని పరిశీలించారు. కంటనీరు పెట్టుకున్న రైతులను ఓదార్చారు. అన్నంపెట్టే రైతన్నను ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకుంటున్నప్పటికీ ప్రకృతి, పంచభూతాలు రైతుపై పగ పట్టినట్లు చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేసారు. కొనుగోలు కేంద్రాల్లో తడిచిన ధాన్యాన్ని అధికారులు పరిశీలించి రైతులను ఆదుకునే దిశగా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.





## రజకుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

### మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు





**జనగామ, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :**

రాష్ట్రంలో రజకుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, రజకుల కోసం ప్రత్యేక కార్యాచరణ ఏర్పాటు చేయాలని చేపడుతున్న డిమాండ్ త్వరలో తీరనుందని మంత్రి దయాకర్‌రావు తెలిపారు. ఆత్మగౌరవం, సామాజిక భద్రత, ఉపాధిరక్షణ అనే అంశాలతో తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర రక్షణ సదస్సులో భాగంగా రాష్ట్ర మూడవ మహాసభలను శనివారం జనగామ జిల్లాకేంద్రంలోని వైష్ణవి గార్డెన్స్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిసరఫరా శాఖల మంత్రి దయాక్‌రావు, ఎమ్మెల్సీలు పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, కడియం శ్రీహరి, బసవరాజుసారయ్య, అలుగుబెల్లి నర్సిరెడ్డి, ఎమ్మెల్యేలు ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, డాక్టర్ టి.రాజయ్య హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రజకులను గుర్తించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కేసీఆర్ సారథ్యంలో హైదరాబాద్‌లో అధునాతన భవనాన్ని నిర్మిస్తున్నారని, ఈ భవనంలో నిరుపేదలైన రజకులకు చదువుతోపాటు ఇతర కార్యక్రమాలను నిర్వహించుకునేందుకు వీలుగా ఉంటుందన్నారు. త్వరలో పాలకుర్తి నియోజకవర్గంలో ఎకరం స్థలంలో రజకులు ఆశ్చర్యపోయే విధంగా కోటిరూపాయలతో అత్యాధునికమైన హంగులతో ఫంక్షన్‌హాల్ నిర్మాణం చేపట్టేందుకు ప్రభుత్వం ముందుకు రావడం జరిగిందన్నారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా పురపాలక సంఘాలలో ధోబీగాట్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఇందులో భాగంగా జనగామ 12వ వార్డులో 16వందల గజాలతో దోబీగాట్లను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అలాగే ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి సైతం రజకుల సంక్షేమానికి తనవంతుగా కృషి చేయడంతోపాటు మంత్రి దయాకర్‌రావు తెలిపిన విధంగా జనగామ జిల్లాలో ఏర్పాటుచేసే ఫంక్షన్‌హాల్‌కు తనవంతు సహాయం అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో జడ్పీచైర్మన్ సంపత్‌రెడ్డి, మెడికల్ ఆస్పత్రి ఇన్‌చార్జి డా.సుగుణాకర్‌రాజు, రజకవృత్తిదారుల సంఘం నాయకులు, రజక వృత్తిదారులు పాల్గొన్నారు.

## ఎకరానికి 30వేలు నష్టపరిహారం ఇవ్వాలి

### పదివేలు ప్రకటన చేశాడు.. పదిరూపాయలు ఇవ్వలేదు

### రైతుకు భరోసా లేదు.. పంటభీమా అసలే లేదు

### రూ.5వేలు రైతుబంధు ఇస్తే రైతులు కోటీశ్వరులు అవుతారా..?

### వైఎస్ఆర్ టీపీ అధ్యక్షురాలు వైఎస్.షర్మిల

**బచ్చన్నపేట, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :**

వడగండ్ల వర్షానికి నష్టపోయిన పంటకు ఎకరాకు పదివేలు కాదని వెంటనే 30వేలు నష్టపరిహారం ఇవ్వాలని వైఎస్ఆర్‌టీపీ అధ్యక్షురాలు వైఎస్.షర్మిల డిమాండ్ చేశారు. శనివారం బచ్చన్నపేట మండలం ఆలీంపూర్, నాగిరెడ్డిపల్లి గ్రామాలలో పంటనష్టాన్ని పరిశీలించారు. చేతికొచ్చిన వరిపంట పూర్తిగా నేలపాలయ్యిందని షర్మిల ఎదుట రైతులు కన్నీళ్లుపెట్టుకున్నారు. ఈసందర్భంగా షర్మిళ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 50వేల ఎకరాల్లో పంటనష్టం అన్నారు. ఇదే నాగిరెడ్డిపల్లి గ్రామంలో 1800 ఎకరాల్లో వరి మొత్తం పోయింది దాదాపు ఈ నెల రోజుల్లోనే 600కోట్ల మేర నష్టం వాటిల్లిందని, చేతికొచ్చిన పంట మొత్తం నేలపాలు కావడంతో రైతులు సర్వం కోల్పోయారని, ఒక్క బచ్చన్నపేట మండలంలోని పదివేల ఎకరాలకు పైగా నష్టం జరిగినట్లు తెలుస్తుందన్నారు. రైతుకు భరోసా లేదు పంట బీమా అసలే లేదని, పంటనష్టపోతే పట్టించుకునే పరిస్థితి అసలే లేదన్నారు. కిసాన్ సర్కార్ అంటే ఇదేనా రైతు కాలికి ముళ్లు గుచ్చుకుంటే పంటితో తీస్తా అన్నాడు ఇదేనా రైతులకు ఇచ్చే భరోసా అని విమర్శించారు. వైఎస్ఆర్ హయాంలో వ్యవసాయం పండుగలా ఉండేది కానీ ఇప్పుడు వ్యవసాయాన్ని దండుగ చేశాడన్నారు. కేవలం రూ.5వేలు రైతుబంధు ఇస్తే రైతులు కోటిశ్వరుల అవుతారా అని ప్రశ్నించారు. గతనెల రైతుల మీద ప్రేమ ఉన్నట్లుగా గాలిమోటర్లో వచ్చాడు పదివేలు అంటూ చెప్పి నెలరోజులు దాటినా ఒక్కరూపాయి పరిహారం ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. తొమ్మిదేళ్లుగా 14వేల కోట్లపంట నష్టం కాగా ప్రతియేటా 1500కోట్ల నష్టం జరుగుతుందని తెలిపారు. ముష్టి రైతుబంధు ఇచ్చి కేసీఆర్ రైతును ఉద్ధరించినట్లు బిల్డప్ ఇస్తున్న కేసీఆర్ రైతుద్రోహి అన్నారు. ఒక్కో ఎకరాకు 30వేల వరకు పెట్టుబడి పెట్టినట్లు రైతులు లబోదిబో అంటున్న రైతు పరిహారంపై కేసీఆర్‌కు అసలు విజన్‌లేదని విమర్శించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు సమ్మయ్య, నియోజకవర్గ ఇన్‌చార్జి ఇందుర్తి వెంకట్‌రెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు మనగళ్ల మంజుల, జిల్లానాయకులు శ్రీహరి, ఊరడి శ్రీనివాస్, వంశీ, శ్రీధర్, వసంత, మండల అధ్యక్షుడు శ్రీకాంత్, జిల్లా, మండల, గ్రామనాయకులు పాల్గొన్నారు.





## ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయ్యేలా చేయాలి

**దుగ్గొండి, ఏప్రిల్ 29, ప్రభాతవార్త**

ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయ్యేలా చేయాలని డీఎంఅండ్ హెచ్‌వో డాక్టర్ వెంకటరమణ అన్నారు. మండల ప్రభుత్వ ఆసుపత్రిని శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా సిబ్బంది రిజిస్టర్‌ను పరిశీలించారు. న్యూట్రీషన్ గదిని పరిశీలించారు. గర్భవతులకు పోషక ఆహార కిట్ల వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో వంద శాతం కాన్పులు అయ్యేలా సిబ్బంది కృషి చేయాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు అయితే ఉచిత వైద్యం రవాణా సౌకర్యం పారితోశికం మందులు ప్రభుత్వం అందిస్తుందన్నారు. సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. అనంతరం సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కిరణ్‌రాజ్, జిల్లా ఆప్తాలమిక్ అధికారి ప్రతాపగిరి ప్రసాద్, హెచ్‌ఈవో సాంబయ్య, హెచ్‌వో మేరి, హెచ్‌వి వాణిలు పాల్గొన్నారు.

